PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 221 | విజయవాడ, శనివారం 16 మార్చి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 16 March 2024 | Rs

వలంటీర్ల విషయంలో

ఎన్నికల కమిషన్ ఆదేశాలు అమలు చేయాలి

- సిఇఒకు సిపిఎం లేఖ

లోపలి పేజీలో..

ఉద్యోగులకు డిఎ పెంపు

- చెల్లింపు మాత్రం ఆగస్టులో

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఒక్క రోజుముందు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు డిఎ పెంచింది. ఈ మేరకు ఆర్థికశాఖ 30వ నెంబర్ జిఓను శుక్రవారం రాత్రి విడుదల చేసింది. తాజా ఉత్తర్వుల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 30.03 శాతం నుండి 33.67 శాతం డిఎ పెరగనుంది. 2006 యుజిసి పేస్కేల్ ప్రకారం జీతాలు తీసుకుంటున్న వారికి 221 శాతం నుండి 230 శాతం, 2016 యుజిసి పే స్కేల్ ప్రకారం జీతాలు తీసుకుంటున్న వారికి 42 నుండి 46 శాతం డిఎ పెరిగింది. జులై 23 నుండి పెంపుదల అమలులోకి వచ్చినట్లు జిఓలో పేర్కొన్నారు. అయితే ఈ ఏడాది జులై జీతంతో కలిపి ఆగస్టునెలలో మొదటి చెల్లింపు చేస్తారు. మిగిలిన డిఎ బకాయిలను సెప్టెంబర్, డిసెంబర్, 2025 మార్చి నెలల్లో మూడు వాయిదాలుగా చెల్లించనున్నారు.

గోప్యత ఎందుకు?

ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం

- సోమవారం లోగా వివరణ ఇవ్వాలంటూ ఆదేశం
- బాండ్ల బాగోతం బయటపడింది: సిపిఎం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యత పాటిస్తున్నారని ఎస్‌బిఐపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి గతంలో జారీ చేసిన ఆదేశాలను ఎందుకు పూర్తిగా పాటించలేదని నిలదీసింది. దీనిపై తదుపరి విచారణ జరిగే సోమవారం నాటికల్లా కోర్టుకు ఎస్‌బిఐ వివరణ ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని ఎస్‌బిఐ దాచిపెట్టేందుకు యత్నిస్తోందంటూ వచ్చిన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ జెబి పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారించింది. ఎలక్టోరల్ బాండ్స్ వివరాలు వెల్లడించిన ఎస్‌బిఐ, ఆ బాండ్స్ నెంబర్లను అందజేయకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలక్టోరల్ బాండ్లకు చెందిన నెంబర్లను ఎన్నికల సంఘానికి అందజేయాలని ఆదేశించింది. నెంబర్లు వెల్లడించకపోవడంతో, ఏ కంపెనీ ఏ పార్టీకి ఎంత విరాళం ఇచ్చిందో తెలియలేదని ధర్మాసనం పేర్కొంది. విశిష్టమైన ఆల్ఫా న్యూమరిక్ నెంబరును వెల్లడిస్తే, ఆ నెంబర్‌తో ఆ విరాళాలు ఎక్కడికి వెళ్లాయో తెలుస్తాయన్నారు.

విచారణ ప్రారంభం కాగానే, ప్రధాన న్యాయమూర్తి జస్టిస డి వై చంద్రచూడ్, "ఒక విషయం. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున ఎవరు వాదనలు వినిపిస్తున్నారు? వారు బాండ్ నంబర్‌లను వెల్లడించలేదు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వాటిని వెల్లడించాలి" అని స్పష్టం చేశారు. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా జోక్యం చేసుకొని "నేను స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున వాదనలు వినిపించడం లేదు. మీరు ఎస్‌బిఐకి నోటీసు జారీ చేయవచ్చు. ఎందుకంటే ఇందుకు సంబంధించి ఏదైనా చెప్పవలసింది వారే అని భావిస్తున్నాను" అని చెప్పారు. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ ఎలక్టోరల్ బాండ్‌లకు సంబంధించి ఎస్‌బిఐ తమ వద్ద అందుబాటులో ఉన్న అన్ని వివరాలను అందించేలా చూడాలని కోరారు. "రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ప్రకారం ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను ఇసికి అందించాలి. కొనుగోలు చేసిన తేదీ, కొనుగోలుదారు పేరు సహా రిడీమ్ చేయబడాలి. కాకపోతే ఆ వివరాలను ఎస్‌బిఐ వెల్లడించలేదు. ఎలక్టోరల్ బాండ్ల ప్రత్యేక ఆల్ఫా న్యూమరిక్ నెంబర్లను వెల్లడించాలి" అని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం దరఖాస్తును ధర్మాసనం కొట్టివేసింది. ఇసిఐ సీల్డ్ కవర్‌లో గతంలో ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీకి ఆదేశించింది. అంతేకాదు.. ఇసిఐ సీల్డ్ కవర్‌లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో శనివారం సాయంత్రం 5 గంటల కల్లా ఉంచాలని స్పష్టం చేసింది.

బాండ్ల బాగోతం బయటపడింది

ఎన్నికల బాండ్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తదుపరి ఆదేశాన్ని సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో స్వాగతించింది. బాండ్లు ఇచ్చిన దాతలు, పుచ్చుకున్నవారి పేర్లు తెలిసేలా ఎన్నికల బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ కోడ్‌లను ఎస్‌బిఐ అందజేయాలంటూ సుప్రీం కోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసింది. రాజకీయ పార్టీలకు అందిన నిధుల వివరాలను ప్రజలకు మరింత పారదర్శకంగా తెలియజేయడానికి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దెబ్బతీసేందుకే ఈ ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయన్న వాస్తవం దీంతో మరింత స్పష్టమైందని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది.

తమ వద్ద అందుబాటులో వున్న డేటాను ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో గురువారం అప్‌లోడ్ చేసినప్పటి నుంచి, ఈ డేటాను విశ్లేషించే యత్నాలు మొదలయ్యాయి. ఈ ఎన్నికల బాండ్ల పూర్తి ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి కొంత సమయం పట్టొచ్చని పొలిట్‌బ్యూరో పేర్కొంది. అయితే, ఎన్నికల బాండ్ల ద్వారా కార్పొరేట్ సంస్థల నుండి నిధులను బలవంతంగా వసూలు చేసేందుకు ఇడి వంటి దర్యాప్తు సంస్థలను ఉపయోగించారని, అలాగే క్విడ్ ప్రొ కో వంటివి కూడా చోటుచేసుకున్నాయని ప్రాథమిక విశ్లేషణల్లో వెల్లడవుతోందని పొలిట్‌బ్యూరో తెలిపింది. ప్రజాస్వామ్యం భవితవ్యం పట్ల ఆసక్తి కలిగిన అన్ని రాజకీయ పార్టీలు, గ్రూపులు, వ్యక్తులు అందరూ కూడా ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు జరుగుతున్న ఇటువంటి దారుణమైన ప్రయత్నాలను నిరసిస్తూ, వీటిని ప్రతిఘటించాలని సిపిఐ(ఎం) కోరింది.

'ఒక దేశం, ఒకే ఎన్నిక' వద్దు

- సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో

న్యూఢిల్లీ : 'ఒక దేశం, ఒకే ఎన్నిక' అన్న భావనకు తాము పూర్తిగా వ్యతిరేకమని సిపిఐ(ఎం) పునరుద్ఘాటించింది. అప్రజాస్వామికమైన ఈ ప్రతిపాదనను ఐక్యంగా వ్యతిరేకించాల్సిందిగా అన్ని ప్రజాస్వామ్య సంస్థలకు, పౌరులకు విజ్ఞప్తి చేసింది.

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ఉన్నత స్థాయి కమిటీ చేసిన సిఫార్సు, దీనిని సాధించేందుకు అది ప్రతిపాదించిన చర్యలు తిరోగమనంతో కూడినవని వ్యాఖ్యానించింది. ఇవి దేశంలో కేంద్రీకృత నిరంకుశ రాజకీయ వ్యవస్థ స్థాపనకు దారి తీస్తాయని పేర్కొంది. పార్టీ పొలిట్‌బ్యూరో శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది.

రాజ్యాంగానికి, ఇతర చట్టాలకు 18 సవరణలు చేయాలని ఈ నివేదికలో ప్రతిపాదించారు. ఇవి మన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను కుళ్లబొడిచేవిగా, అలాగే ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రజల హక్కును హరించేవిగా ఉన్నాయి. అంతేకాదు, కేంద్ర- రాష్ట్ర సంబంధాల్లో కేంద్రానికి మరిన్ని అధికారాలిచ్చేవిగా కూడా ఉన్నాయి. ఉదాహరణకు, 18వ లోక్‌సభ ఎన్నికల తరువాత ఎన్నికలు జరిగిన రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని తగ్గించాలని ఈ నివేదికలో ప్రతిపాదించారు. ఈ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా 19వ లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒకేసారి ఎన్నికలు నిర్వహించుకోవచ్చని ప్రతిపాదించారు. అంటే దీనర్థం 2026లో ఎన్నికలు జరగాల్సిన పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ రాష్ట్ర అసెంబ్లీల పదవీ కాలం ఈ చర్య వల్ల సగానికన్నా పైగా కుదించబడుతుంది.

లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించిన వంద రోజుల్లోగా అన్ని పంచాయితీలకు, మిగతా7లో

సిఎఎకు

బాబు వత్తాసు!

- దేశం కోసం ఆమోదించాలని వ్యాఖ్య
- ముస్లిం దేశాల్లో మనం ఉండగలమా అని ప్రశ్న

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల వేళ నరేంద్రమోడీ ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చిన వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)కు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు వత్తాసు పలికారు. దేశంకోసం దానిని ఆమోదించాలన్నారు. ఒక దశలో ఆయన మనం ముస్లిం దేశాల్లో ఉండగలమా? అని ప్రశ్నించారు. ఉండవల్లిలోని బాబు నివాసంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ' సిఎఎ అమలుపై ముస్లిం మైనార్టీ వర్గాల్లో ఆందోళన నెలకొని ఉంది. దీనిపై వైసిపి, టిడిపి ఇంతవరకు స్పందించలేదు...' అంటూ ఒక విలేకరి బాబును ప్రశ్నించడంతో ఆయన ..' అది ఆ రాష్ట్రాలకే కదా.. ఇక్కడ కాదు కదా,,,' అని స్పందించారు. ఆ తరువాత తన జవాబును కొనసాగిస్తూ 'అందరం ఏ దేశానికి పోయినా, ఇప్పుడు మనం దుబాయ్‌కు పోతే పౌరసత్వం లేదా?ఆలోచించండి. ఎప్పుడో ఒక సారి వీటన్నింటిని సరిదిద్దుకోవాలి. నీవు అమెరికాకు వెళ్తే ఉంటావా? తెలుగోళ్లంతా అమెరికాకు వెళ్లారు. ఆ దేశంతో సహా అనేక దేశాలకు వెళ్లారు. ఏ దేశం వెళ్లినా అక్కడ పౌరసత్వం లేదా? పాస్‌పోర్టు లేదా? మరి ఎట్లా?' అని అన్నారు. 'ఇవ్వన్నీ రాజకీయం చేస్తే రాజకీయం. ఎవరికి అభద్రత ఉంటుంది? ఎవరైనా దొంగతనంగా వస్తే అటువంటి వారికి అభద్రత భావం ఉంటుంది. వాళ్లు రావొచ్చు. వాళ్లు రావచ్చు. యాంటీ సోషల్ ఎలిమెంట్స్ కూడా రావచ్చు ఇక్కడికి. కొన్ని కొన్ని స్పష్టంగా మనం గుర్తుపెట్టుకోవాలి. ఉద్యోగాలు... ఎస్ ..4 శాతం! మనం కాపాడుతాం. రెండవ ఆలోచన లేదు. ఎందుకు? ఈ రోజు ముస్లింల్లో కూడా పేదరికం ఉంది. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారు. వాళ్లకు చేయూత ఇవ్వడం మన బాధ్యత, అది ఇస్తాం.' అని చెప్పారు. 'కానీ.. సిటిజన్ షిప్.... ఎవరైనా వస్తాం... ఎక్కడైనా ఉంటాం అంటే, రేపు రాబోయే రోజుల్లో దేశానికి భద్రత ఎలా ఉంటుంది?' అని ప్రశ్నించారు. 'నేను పోయేసి పాస్‌పోర్టు లేకుండా సింగపూర్‌లో ఒక్క రోజు ఉంటానా...మీరు చెప్పండి నాకు... మీరు ఉంటారా ఎక్కడన్నా ప్రపంచంలో..పోనీ ముస్లిం దేశాల్లో మనం ఉంటామా?' అని ప్రశ్నించారు. 'హిందూ దేశాలని కాదు. క్రిస్టియన్ దేశాలని కాదు. ముస్లిం దేశాలని కాదు. ఎక్కడైనా సరే పౌరసత్వం అనేది పారదర్శకంగా ఉంటుంది. ఎవరైనా మైగ్రేంట్స్ వెళ్తాం. ఇమిగ్రేంట్స్‌గా ఉంటాం. కొన్ని రోజులు పాస్‌పోర్టుపై ఉంటాం. అవసరమైతే ఆ దేశ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకొని పౌరసత్వం పొందుతాం అంతేకదా! అమెరికాలో కూడా గ్రీన్‌కార్డు ఇస్తున్నారు. వాళ్లు కలుపుకుంటున్నారు. అక్కడే సెటిల్ అవుతున్నారు. ఇవి అన్నీ ప్రాసెస్‌లో ఉంటాయి. దాన్ని కావాలని కొంతమంది రాజకీయం చేయడం కూడా కరెక్ట్ కాదు.' అని చెప్పారు. ఎవరైనా దేశంకోసం ఆలోచించే ఏ వ్యక్తి అయినా సరే కొన్ని కొన్ని ఆమోదించాలి. రాజకీయాలకు అతీతంగా ముందుకు పోవాలి.మనకు మిగతా 2లో

టెస్లాకు ఎర్రతివాచీ

- విదేశీ ఇ-వాహన సంస్థలకు అనుకూలంగా విధానం
- దిగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ : అమెరికన్ కార్ల కంపెనీ టెస్లాకు మోడీ ప్రభుత్వం తలొగ్గింది. ఆ సంస్థ డిమాండ్ చేసినట్లుగా విద్యుత్ వాహనాల (ఇవి) పాలసీని రూపొందించింది. దేశంలో ఇవిల తయారీని ప్రోత్సహించేందుకు గానూ కేంద్రం ఇ-వెహికల్ పాలసీని తీసుకొచ్చిందని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. కొత్త పాలసీ ప్రకారం.. భారీ మొత్తంలో దిగుమతి సుంకాన్ని తగ్గించింది. దేశంలో ఏదైనా కంపెనీ కనీసం రూ.4,150 కోట్లు పెట్టుబడిగా పెడితే చాలు పలు రాయితీలు పొందవచ్చు. ఈ రెండు ప్రధానాంశాలు కూడా టెస్లాను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లు స్పష్టమవుతోంది. కొత్త ఇవి పాలసీ వల్ల భారతీయులకు నూతన తరహా సాంకేతికత అందుబాటులోకి రావడంతో పాటు మేకిన్ ఇండియాకు ఊతం లభించనుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని, ముడి చమురు దిగుమతులు తగ్గుతాయని పేర్కొంది.

కాగా.. దేశంలోకి ఎప్పటి నుంచో ప్రవేశించాలని ఎదురు చూస్తున్న టెస్లాకు ఈ పాలసీ వీలు కల్పిస్తోంది. రూ.4,150 కోట్ల పెట్టుబడితో మూడేళ్లలో తయారీ కేంద్రాన్ని నెలకొల్పాల్సి ఉంటుంది. దీంతో పాటు తయారీకి వినియోగించే విడి భాగాల్లో 25 శాతం స్థానికంగానే సమీకరించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు పాటించిన కంపెనీలు 35 వేల డాలర్ల (రూ.29వేలు) కంటే అధిక ధర కలిగిన కార్లను 15 శాతం సుంకంతో ఏటా 8,000 ఇవి కార్ల వరకు దిగుమతి చేసుకోవడానికి ఈ పాలసీ అనుమతిస్తుంది. ప్రస్తుతం కార్ల ధరను బట్టి 70-100 శాతం వరకు దిగుమతి సుంకాలు అమల్లో ఉన్నాయి. దీన్ని టెస్లా తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తోంది. సుంకాలు తగ్గించాలని డిమాండ్ చేస్తోంది. దానికి అనుగుణంగా తాజాగా కేంద్ర ప్రభుత్వం పాలసీని రూపొందించడం గమనార్హం. అమెరికాలో టెస్లా తన అతి చౌక ఇవి కారు ధర 38,990 డాలర్లుగా ఉంది. టెస్లా సిఇఒ ఎలన్ మస్క్ ప్రముఖ సోషల్ మీడియా ట్విట్టర్ అధినేతగా కూడా ఉన్నారు. ఎన్నికల వేళ టెస్లాకు అనుకూల ఇవి అనుకూల విధానాన్ని రూపొందించడం అనుమానాలకు తావిస్తోంది.

మద్దతివ్వండి

- ప్రజలకు సిఎం జగన్ లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన వాటికంటే ఎక్కువ వాగ్దానాలిచ్చి అమలు చేశామని, రానున్న ఎన్నికల్లో ప్రజలు తమను ఆశీర్వదించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. తమ పార్టీ 129 హామీలిచ్చి 128 హామీలను అమలు చేసిందని తెలిపారు. గత ఐదేళ్లలో 1.5 కోట్ల కుటుంబాలకు రూ.2.55 లక్షల కోట్లను నేరుగా ప్రజలకు అందించామన్నారు. తమ ప్రభుత్వం ద్వారా 2.6 కోట్ల మందికి నేరుగా లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్రంలో మొదటిసారి ఒసి కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడంతే అనే రీతిలో పని చేశామని తెలిపారు.

సమ్మె హామీలకు జిఓలు

- 42 రోజులకు వేతనాలు చెల్లింపు
- వర్కర్లపై కేసుల ఎత్తివేత

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో

న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు, మున్సిపల్ వర్కర్ల సమ్మె సమయంలో ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. అంగన్‌వాడీలకు సమ్మెకాలంలో వేతనాలు చెల్లించనున్నారు. మున్సిపల్ వర్కర్లపై నమోదు చేసిన కేసులనూ ఎత్తేయనున్నారు. అంగన్‌వాడీలు 42 రోజుల సమ్మె కాలాన్ని సానుభూతి కింద పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం జిఒ ఎమ్ఎస్ 12 జారీ చేసింది. దీంతో పాటు ఇతర సమస్యల పరిష్కారం నిమిత్తం సబ్‌కమిటీని ఏర్పాటు చేస్తూ జిఒ ఎమ్ఎస్ 10ని ప్రభుత్వం విడుదల చేసింది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి బేబీరాణి, ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీటితోపాటు మినీ సెంటర్లకు సంబంధించిన జిఒను కూడా విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా అంగన్‌వాడీ మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని, అంగన్‌వాడీ కార్యకర్తలకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.లక్ష నుంచి రూ.1.20 లక్షలకు, హెల్పర్‌కు రూ.40 వేల నుంచి రూ.60 వేలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్తర్వులను వెంటనే విడుదల చేయటంతోపాటు, అంగన్‌వాడీలపై పెట్టిన కేసులను కూడా రద్దు చేయాలని వారు కోరారు. ఈ మేరకు డైరెక్టరుకు వినతిపత్రం సమర్పించారు.

మున్సిపల్ కార్మికులపై కేసులు ఎత్తివేత

మున్సిపల్ కార్మికులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేతనాల పెంపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలో అన్ని మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులు గతేడాది డిసెంబరు 26 నుంచి ఈ ఏడాది జనవరి 11 వరకూ 16 రోజుల పాటు సమ్మె కొనసాగించారు. ఈ సమ్మెలో భాగంగా కార్మికులు పలు ప్రదేశాల్లో ధర్నాలు, బైఠాయింపులు, తదితర పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు ఏలూరు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, పల్నాడు, కడప జిల్లాల్లో వివిధ సెక్షన్ల కింద మొత్తం ఆరు కేసులు నమోదు చేశారు. అనంతరం ప్రభుత్వంతో జరిగిన చర్చలు నేపథ్యంలో సమ్మెను విరమింపజేశారు. ఆ సమయంలో కేసులు ఎత్తేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు జిఓ 357 జారీ చేసింది. దీనిపై ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) హర్షం వ్యక్తం చేసింది. ఫెడరేషన్ ప్రధాక కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు స్పందిస్తూ, కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వంపై తాము తీసుకొచ్చిన ఒత్తిడి, మున్సిపల్‌శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీతో జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయని తెలిపారు. ఇది కార్మికుల పోరాట విజయమని, సమ్మెకాలంలో పోలీసు నిర్బంధాన్ని, అధికారుల బెదిరింపులను ఎదుర్కొని వీరోచితంగా పోరాడిన కార్మికులకు ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తరపున అభినందనలు తెలిపారు. అలాగే కేసుల ఎత్తివేతకు కృషిచేసిన మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై శ్రీలక్ష్మి, డిఎంఎ శ్రీకేష్ బి లత్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సిఎఎపై విచారణకు సుప్రీం అంగీకారం

- 19న పిటిషన్లపై విచారణకు నిర్ణయం

భళా బెంగళూరు

- ఏకైక సెమీస్‌లో ముంబయిపై ఐదు పరుగుల తేడాతో గెలుపు
- 17న టైటిల్‌కై ఢిల్లీతో ఢీ

లోపలి పేజీలో..

వివేకా హంతకులకు గుణపాఠం చెప్పండి

- వైసిపి ప్రజాప్రతినిధులు బయటకు రావాలి
- వివేకా వర్ధంతి సభలో షర్మిల, సునీత

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వివేకా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న షర్మిల

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హంతకుల్ని కాపాడుతున్న వారికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల, ఆమె సోదరి సునీత అన్నారు. దీనికోసం వైసిపి ప్రజాప్రతినిధులు పార్టీ నుండి బయటకు రావాలని కోరారు. శుక్రవారం కడప నగర శివారులోని జయరాజ గార్డెన్స్‌లో వివేకా ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని స్మారక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వైఎస్ఆర్ తమ్ముడికి ఐదేళ్లుగా న్యాయం జరగని నేపథ్యంలో సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎవరుహత్య చేశారో అప్పుడు తెలియదని, అన్నీ ఇప్పుడు తెలుస్తున్నాయని, బంధువులే హత్య చేశారని అర్థమవుతోందని చెప్పారు. 'అన్నా అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడని' అన్నారు. చెల్లెలికి న్యాయం చేయాల్సింది పోయి చివరికి ఆమే హత్యచేసిందన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సునీత కుటుంబం హత్య చేసి ఉంటే ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదో చెప్పాలన్నారు. వైఎస్ వివేకా కుమార్తె సునీత మాట్లాడుతూ 'మీ చిన్నాన్నను చంపిన, చంపించిన వారిని గుర్తించాలి, అది ముఖ్యమంత్రిగా మీ బాధ్యత. అది నేనైనా, నా కుటుంబమైనా తేల్చాలి. నేను చంపినట్లు ఆధారం ఉంటే సిబిఐకి ఇవ్వాలి' అని జగన్‌ను ఉద్దేశించి అన్నారు. అధికారంలో కొనసాగుతూ తమపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ' సాక్షి చైర్మన్ భారతీ గారూ..మీకో విన్నపం. మీ దగ్గర ఆధారాలుంటే సిబిఐకి ఇవ్వండి.' అని అన్నారు. వైసిపి పునాదుల్లో వైఎస్ వివేకా, కోడికత్తి శ్రీను రక్తం దాగి ఉందని విమర్శించారు. వైసిపి ప్రజాప్రతినిధుల్లా బయటికి రావాలని లేనిపక్షంలో ఈపాపం వారికీ చుట్టుంకుంటుందని అన్నారు.

లోక్‌సభ, 5 రాష్ట్రాల శాసనసభలకు

నేడు ఎన్నికల నగారా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదల కానుంది. 18వ లోక్‌సభతో పాటు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగనుంది. నూతన ఎన్నికల కమిషనర్లుగా నియమితులైన సుఖ్ బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్వర్ కుమార్ శుక్రవారం ఉదయం నిర్వాచన్ సదన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఇసిలు భేటీ అయ్యారు.

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్, నిర్వహణ, దశల వారీగా ఎన్నికల తేదీలు, ఇతర అంశాలపై చర్చించారు. శనివారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు ఇసి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. దేశంలోని మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు, ఆంధ్రప్రదేశ్, జమ్ముకాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయనున్నారు. వీటితోపాటు మరణించడం వల్ల కానీ, ఇతర కారణాల వల్ల కానీ ఖాళీ అయిన అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తారు.

ఢిల్లీ మద్యం కేసులో కవిత అరెస్ట్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

కవితను అరెస్టు చేసి కారులో తీసుకెళ్తున్న ఇడి అధికారులు

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇప్పటికే పలుసార్లు ఆమెను విచారించిన ఇడి అసిస్టెంట్ డైరెక్టర్ జోగిందర్ నేతృత్వంలోని బృందం శుక్రవారం హైదరాబాద్ వచ్చింది. మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని కవిత నివాసానికి చేరుకున్న ఇడి బృందం ఆమెపాటు ఇతర కుటుంబ సభ్యుల సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుంది. సుమారు మూడు గంటల పాటు ఇంట్లో సోదాలు నిర్వహించి పలు పత్రాలను సీజ్ చేసింది. ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించిన అడ్వకేట్ భరత్‌ను కేంద్ర బలగాలు అడ్డుకున్నాయి. ఎమ్మెల్సీ కవిత వాంగ్మూలం నమోదు చేసిన తర్వాత సాయంత్రం 5.20 గంటలకు ఆమెను అరెస్ట్ చేసినట్లు ఇడి అధికారికంగా ప్రకటించింది. ఈ వార్త తెలుసుకుని ఆమె నివాసానికి వచ్చిన సోదరుడు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో, వాగ్వాదం చోటుచేసుకుంది. తమ విధులకు ఆటంకం కలిగించారంటూ పోలీసులు కెటిఆర్‌పై ఇడికి ఫిర్యాదు చేశారు. కవిత నివాసానికి చేరుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు... బిజెపి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కవితపై ఆరోపణలు నిర్ధారణ కావడంతో మనీ లాండరింగ్ యాక్ట్ 2022 సెక్షన్ 3, 4 ప్రకారం అరెస్ట్ చేసినట్లు ఆమె భర్త అనిల్‌కుమార్‌కు ఇడి అధికారులు తెలిపారు. ఏ కారణాలతో అరెస్ట్ చేయాల్సి వచ్చిందో తెలియజేసేలా 14 పేజీల రిపోర్టును కవితకు ఇడి అందజేసింది. కవిత అరెస్ట్ నేపథ్యంలో ఆమె ఇంటి వద్ద, శంషాబాద్ విమానాశ్రయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిరసనలకు బిఆర్ఎస్ పిలుపు

కవిత అరెస్టుకు నిరసనగా శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి కోసమే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు కుట్ర చేసి ఆమెను అరెస్ట్ చేయించాయని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గజ్జల వెంకట లక్ష్మి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గజ్జల వెంకట లక్ష్మిని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటి వరకూ చైర్‌పర్సన్‌గా ఉన్న వాసిరెడ్డి పద్మ ఇటీవల రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆమె పదవీకాలం ఇంకా ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీలుగా సీటు ఇవ్వకపోవడంతో కొంత అసహనానికి గురయ్యారనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రాజీనామా సమర్పించారు. దీంతో గజ్జల వెంకట లక్ష్మిని చైర్‌పర్సన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

టిడిపిలో చేరిన బైరెడ్డి శబరి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె శబరి టిడిపిలో చేరారు. పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో శుక్రవారం హైదరాబాద్‌లో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ కండువా కప్పి చంద్రబాబు ఆమెను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డితో పాటు కర్నూలు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

ముఖ్యమంత్రికి జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్న జనకుల శ్రీనివాసరావు, రఘురామ్ తదితరులు

డ్రెస్ కోడ్ మార్చడం పట్ల హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని ఎపిఎస్‌పి, ఎఆర్ పోలీసులకు డ్రెస్ కోడ్‌ను మార్చడం పట్ల ఎపి పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎపి పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఆర్ రఘురామ్ తదితరులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ సిబ్బందికి బ్యారెట్ క్యాప్ నుంచి పీ క్యాప్ ఇచ్చి డ్రెస్‌కోడ్ మార్చడం తమకు సంతోషాన్ని కలిగించిందని వారు పేర్కొన్నారు.

అవినీతి, హింసలేని ఎన్నికలే లక్ష్యం

- ఘర్షణ జరిగితే ఎస్‌పి, కలెక్టర్లే బాధ్యులు
- సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా
- పెయిడ్ న్యూస్‌పై దృష్టి సారిస్తా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అవినీతి, హింసలేని ఎన్నికలే లక్ష్యంగా ఈ సారి ఏర్పాట్లు చేస్తున్నామని, హింసాత్మక ఘటనలు జరిగితే దానికి ఎస్‌పి, కలెక్టర్‌నే బాధ్యులను చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ -సిఇఓ) ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎన్నికల సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎంతో పారదర్శకంగా నిర్వహించే విషయంలో మీడియా పాత్ర కీలకమన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసిన సమయం నుండి పెయిడ్ న్యూస్‌ను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దీనికోసం మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాడ్స్‌కు సంబంధించి 155 దరఖాస్తులు వచ్చాయని 145 పరిష్కరించామని చెప్పారు. పెయిడ్ న్యూస్ అని భావిస్తే దానికి నోటీసు ఇచ్చి అభ్యర్థి ఖాతాలో వేస్తామని, అలాగే ఒకే విధంగా ఒక వ్యక్తికి లబ్ధి కలిగించేలా వార్తలు రాసిన మీడియా సంస్థలపైనా చర్యలకు సిఫార్సు చేస్తామని చెప్పారు. ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. అనుమతి పొందిన ఆర్డరు నెంబరును యాడ్‌పై ప్రచురించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

అనుమానాస్పద లావాదేవీలపై నిఘా

ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలపై నిఘా ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు అదాయపు పన్నుశాఖ అధికారులకు సమాచారం అందించాలని సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం బ్యాంకర్లతో సిఇఓ సమావేశం నిర్వహించారు. గత ఏడాది అక్టోబరు ఒకటోతేదీ నుండి పదిలక్షలకు మించి 30 రోజుల్లో 50 లక్షలకు మించి లావాదేవీలు అయిన బ్యాంకు ఖాతాల వివరాలను అందజేయాలని కోరారు. అభ్యర్థుల లావాదేవీలు ఐటిశాఖతోపాటు ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని సూచించారు. ఐటి, జిఎస్‌టి, పోలీసు, ఎక్సైజ్, తదితర 22 ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. సీజ్ చేసిన సొమ్మును ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు.

అన్ని కేంద్రాలకు నెట్‌వర్కు

రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అన్ని పోలింగు కేంద్రాలకు నిరంతరం నెట్‌వర్కు సదుపాయం కల్పించాలని అదనపు ప్రధాన ఎన్నికల అధికారి ఎం.ఎన్.హరేంద్ర ప్రసాదు సర్వీసు ప్రొవైడర్లను కోరారు. రాష్ట్రంలో 46,165 పోలింగు స్టేషన్లు ఉన్నాయని, వాటిల్లో 50 శాతం కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. యూనివర్శల్ సర్వీసు ఆబ్లిగేషన్ నిధులను వినియోగించి 689 పోలింగు స్టేషన్లకు టవర్ల సౌకర్యం కల్పించే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. బల్కు ఎస్‌ఎంఎస్‌ల ద్వారా చేసే ప్రచారానికి ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు.

మధ్యాహ్నం 3 గంటలనుంచి కోడ్

రాష్ట్రంలో నేటి మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది. ఎన్నికల కమిషన్ సార్వత్రిక ఎన్నికల షెడ్యూలును మధ్యాహ్నం మూడు గంటలకు ప్రకటించనుందని, వెంటనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) అమల్లోకి రానుందని సిఇఓ ముఖేష్‌కుమార్ మీనా మెమో జారీ చేశారు. అప్పటి నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వాటిల్లో పేర్కొన్నారు. కోడ్ అమల్లోకి వచ్చిన 24 గంటల్లోపు ప్రభుత్వ ఆస్తులపై 48 గంటల్లో ప్రైవేటు ఆస్తులు, బస్సులు, రైల్వేస్థలాలు, బస్టాండుల్లో ఉన్న పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు తొలగించాలని సూచించారు. అన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రభుత్వ ఖజానా నుండి చెల్లింపులు జరిగే ప్రకటనలనూ నిలిపేయాలని కోరారు. అధికారిక వెబ్‌సైట్లలో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలనూ తొలగించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ కొనసాగుతున్న పనులు, అనుమతి పొంది ప్రారంభించని పనుల వివరాలనూ సిఇఓ, డిఇఓలకు సమర్పించాలని సూచించారు. మంత్రులెవరూ ప్రభుత్వ వాహనాలను వాడకూడదని, ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి అన్ని బదిలీలూ నిలిపేయాలని సూచించారు. ప్రభుత్వ భవనాల మీద ప్రధాని, సిఎం, ఇతర మంత్రుల ఫొటోలూ ఉండకూదని తెలిపారు. వీడియోకాన్ఫరెన్సులను పూర్తిగా నిషేధించారు. లబ్ధిదారులు పొందే కార్డులపైనా, శిలాఫలకాలపైనా ఎవరి బొమ్మలూ ఉండకూడదని పేర్కొన్నారు. కరెంటు, నీటి, ఆస్తిపన్నుల బిల్లులపై రాజకీయ పార్టీ నాయకుల ఫొటోలు గానీ, గుర్తులుగానీ ఉంచకూడదని ఆదేశించారు. ఎన్నికల సమయంలో మంత్రులు ఎవరూ ప్రభుత్వ అతిథి గృహాల్లో ఉండకూడదని తెలిపారు. అధికారుల్లో భార్యాభర్తలు ఎవరైనా ఒకరు ఎన్నికల పనిలో ఉంటే ప్రత్యేక కారణం ఉంటే తప్ప రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి లేకుండా అధికారిగా ఉన్న భర్త గానీ, భార్య గానీ హెడ్‌క్వార్టర్ వీడటానికి వీల్లేదని సూచించారు. ప్రభుత్వ వేతనం పొందుతున్న వ్యక్తి ఎవరైనా రాజకీయ పార్టీ తరపున ప్రచారం చేస్తే ఐపిసి 171, 123, 129, 134, 134ఎ, ఆర్‌పి యాక్టు 1951 ప్రకారం వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రూప్-1 అక్రమాల్లో జగనే ప్రధాన ముద్దాయి

- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) నిర్వహించిన గ్రూప్-1 పోస్టుల అక్రమాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ప్రధాన ముద్దాయి అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ప్రతిష్టాత్మకమైన కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపిపిఎస్‌సి గ్రూప్-1 అక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో చంద్రబాబు ఏర్పాటుచేశారు. మొదటిసారి చేసిన మూల్యాంకనం వివరాలు దాచిపెట్టి రెండోసారి చేయాలని ప్రభుత్వానికి కమిషన్ ఛైర్మన్ సవాంగ్ ప్రతిపాదించారని చెప్పారు. ఇది కమిషన్ నిబంధనలకు విరుద్ధమన్నారు. అక్రమాలతో విద్యార్థుల కలలను ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. కమిషన్ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్, మాజీ కార్యదర్శి పి సీతారామాంజనేయులుతోపాటు ముఖ్యమంత్రి కార్యదర్శి ధనంజయరెడ్డిపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్‌లు జరుగుతున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజలు భయంగా బతకాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పొత్తులు పెట్టుకున్న తరువాత పార్టీలో చిన్నచిన్న సమస్యలు వస్తాయని, వాటిని తాము పరిష్కరించుకుంటామని అన్నారు. తమ పార్టీలో కేసులకు గురై పోరాడిన వారిలో కొంతమందికి సీట్లు రాలేదన్నారు.

ముస్లిములకు ద్రోహం చేసింది జగనే..

ముస్లిములకు తీరని ద్రోహం చేసింది వైఎస్ జగన్ అని చంద్రబాబు విమర్శించారు. ముస్లిములకు జగన్ ఏమీ చేయలేక మళ్లీ మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఉన్న 4 శాతం రిజర్వేషన్లు కాపాడింది టిడిపినే అని తెలిపారు. పార్టీ నేతలతో శుక్రవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. బిజెపితో పొత్తు ప్రకటన అనంతరం వైసిపి తప్పుడు ప్రచారానికి దిగుతోందని, దీనిని పూర్తిస్థాయిలో తిప్పి కొట్టాలని నేతలకు సూచించారు. చిలకలూరిపేట సభను చారిత్రాత్మకంగా నిర్వహించబోతున్నామని తెలిపారు. పొత్తు అవశ్యకతను ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఎవరికి ఎన్ని సీట్లు అనేది ముఖ్యం కాదని, రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. పొత్తులో తమపై పవిత్రమైన బాధ్యత ఉందన్నారు. సీట్లు త్యాగం చేసిన వారికి ఎమ్మెల్సీలు, ఛైర్మన్లుగా అవకాశం కల్పిస్తామన్నారు.

ఇస్లామోఫోబియాను చట్టబద్ధం చేయడానికే..

- సిఎఎపై స్టాలిన్ ఆగ్రహం

చెన్నై : పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) కేవలం 'ఇస్లామోఫోబియాను చట్టబద్ధం చేయడానికి' మాత్రమే ఉపయోగపడుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షులు ఎంకె స్టాలిన్ విమర్శించారు. మార్చి 15ను ఇస్లామోఫోబియా వ్యతిరేక దినోత్సవంగా ఐరాస పాటిస్తున్న నేపథ్యంలో సోషల్ మీడియాలో స్టాలిన్ ఈ విధంగా పోస్టు చేశారు. '2014 నుంచి, కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముస్లిం సమాజంపై విద్వేషాన్ని ప్రోత్సహించడం, వివక్షను సమర్థించడం ద్వారా దేశ లౌకిక స్వరూపాన్ని చీల్చడం జరుగుతోంది. సిఎఎ వంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలను అమలు చేయడం కేవలం 'ఇస్లామోఫోబియాను చట్టబద్ధం చేయడానికి' మాత్రమే ఉపయోగపడుతుంది' అని స్టాలిన్ పోస్టు చేశారు. 'బిజెపి పాలనలోని మతపరమైన ఫాసిజాన్ని అణచివేసేందుకు, బిజెపి కబంధ హస్తాల నుంచి దేశం యొక్క భిన్నత్వ స్ఫూర్తిని రక్షించడానికి మనమంతా ఐక్యమవుదాం' అని స్టాలిన్ జత చేశారు.

జమ్ముకాశ్మీర్‌లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకూ తేదీలు ప్రకటించండి : ఇసికి ఒమర్ అబ్దుల్లా విజ్ఞప్తి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా పునరుద్ధరించాలని భారత ఎన్నికల సంఘానికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) ఉపాధ్యక్షులు ఒమర్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు. జమ్ముకాశ్మీర్‌లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. శనివారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తామని ఇసి ప్రకటించిన నేపథ్యంలో ఆయన స్పందించారు. 'గత పదేళ్ల నుంచి జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగలేదు. ఇక్కడ ఎన్నికలు జరపడానికి ఇది సువర్ణావకాశం. ప్రజాస్వామ్యాన్ని కాపాడే లక్ష్యంలో ఇసి తన వంతు పాత్రను పోషించాలి' అని తెలిపారు. 'ఇప్పుడు అందరూ 'ఒకే దేశం- ఒకే ఎన్నికలు' గురించి మాట్లాడుతున్నారు. దీనిని జమ్ముకాశ్మీర్ నుంచే ప్రారంభించండి. ఏకకాల ఎన్నికలకు ఇసి సుముఖంగా లేదంటే వారు దేశ ప్రజలను మోసం చేస్తున్నట్లే' అని అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం సిగ్గుచేటు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

కేంద్రంలోని మోడీ సర్కారు కొత్తగా ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయాల్సిందిపోయి ఉన్న వాటిని అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1128 రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ట్రాఫిక్, కన్‌స్ట్రక్షన్, ఆర్‌ఎండి విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఉక్కు కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు. స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలన్నారు. ఉక్కునగరంలోని త్రిష్ణా మైదానంలో కాంగ్రెస్ ఆధ్వర్యాన ఉక్కు పరిరక్షణ అంశంపై శనివారం జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఆ సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు కానున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ అంశాన్ని ఉంచడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

వలంటీర్ల విషయంలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు అమలు చేయాలి

- సిఇఒకు సిపిఎం లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్నికల విధులకు వలంటీర్లను ఉపయోగించరాదన్న ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ కోరింది. ఈ మేరకు శుక్రవారం చీఫ్ ఎలక్టోరల్ అధికారికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు లేఖ రాశారు. వలంటీర్లను ఎన్నికల విధులకు రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎన్నికల కమిషన్, న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలిచ్చాయని పేర్కొన్నారు. అయినా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని పేర్కొన్నారు. వలంటీర్లకు గిఫ్టు బాక్సులు, తాయిలాలిచ్చి వారిని ప్రలోభ పెడుతున్నారని వివరించారు. పార్టీని గెలిపించాలని మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగా వలంటీర్లను ఆదేశిస్తున్నారని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా వలంటీర్లతో సర్వే చేయిస్తున్నారని, అధికార పార్టీ అభ్యర్థుల సభల్లో, కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు మంత్రుల ప్రోద్బలంతో వలంటీర్లకు ఓటరు లిస్టులు ఇచ్చి, ప్రభావితం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనికి సంబంధించిన వార్తలు రోజూ పత్రికల్లో వస్తున్నాయని తెలిపారు. ఈ విషయాలను తీవ్రంగా పరిగణించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘానికి గుర్తింపు

- ఎన్నికలకు ముందు ప్రభుత్వ నిర్ణయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

కొత్తగా పుట్టుకొచ్చిన ఒక ఉపాధ్యాయ సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపును ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ సంఘమే వైఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘం. వైఎస్ఆర్ పేరు వచ్చేలా పెట్టుకున్న ఆ సంఘం పూర్తి పేరు యంగ్‌మైండెడ్ సైంటిఫిక్ రియలిస్టిక్ ఉపాధ్యాయ సంఘం. ఇది 2020లోనే రిజిస్ట్రేషన్ చేయించుకుంది. ఇప్పుడు ఇదే సంఘానికి గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఈ సంఘానికి రాష్ట్రంలో 44 వేల మందికిపైగా సభ్యులు ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఉపాధ్యాయ సమస్యలపై ఈ సంఘం ప్రతిభావంతంగా పనిచేస్తున్నట్లు కూడా ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ గుర్తింపు ఇచ్చినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తర్వుల్లో కూడా కొన్నిచోట్ల వైఎస్ఆర్ ఉపాధ్యాయ సంఘంగానే ప్రస్తావించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు కేవలం రెండు రోజుల ముందు ఈ సంఘానికి గుర్తింపు ప్రకటించడం గమనార్హం.

రేపు బొప్పూడిలో ప్రజాగళం

- ఖరారైన ప్రధాని మోడీ షెడ్యూల్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి, జనసేన, బిజెపి ఆధ్వర్యాన ఆదివారం చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో నిర్వహించే ప్రజాగళం సభను విజయవంతం చేయాలని బొప్పూడి సభ ఆహ్వాన కమిటీ పిలుపునిచ్చింది. ఈ సభకు సంబంధించి జనసమీకరణ, తదితర అంశాలపై చర్చించేందుకు టిడిపి, జనసేన, బిజెపితో కూడిన ఆహ్వాన కమిటీ శుక్రవారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో సమావేశమైంది. ప్రధానంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి భారీగా జనసమీకరణ చేయాలని సూచించారు. ఈ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ కలిసి పాల్గొనున్న విషయం తెలిసిందే. వీరికోసం మూడు హెలీప్యాడ్లను సిద్ధం చేస్తున్నారు. 10 లక్షల మంది వస్తారన్న అంచనాతో సభా ప్రాంగణంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇప్పటికే ప్రధాని మోడీకి సంబంధించిన టూర్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 17న మధ్యాహ్నం 1:50 నిమిషాలకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాని ప్రత్యేక విమానంలో బయలుదేరి, సాయంత్రం 4:10 నిమిషాలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలీకాప్టర్‌లో పల్నాడులో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. తదనంతరం రోడ్డు మార్గాన బొప్పూడి యువగళం సభా ప్రాంగణానికి చేరుకుని, సభలో ప్రసంగించి, రాత్రి ఏడు గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకుని, అక్కడి నుంచి తెలంగాణలోని బేగంపేట ఎయిర్‌పోర్టుకు వెళ్తారు.

పాఠశాల విద్యలోకి మోడల్ స్కూల్ సిబ్బంది

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మోడల్ స్కూళ్లల్లో పనిచేస్తున్న బోధన సిబ్బందిని పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. సిబ్బందికి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో 165 స్కూళ్లలో 3,260 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. శనివారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో ప్రభుత్వం హడావుడిగా ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

కేంద్ర సర్వీసులకు గుల్జార్

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న గుల్జార్ కేంద్ర సర్వీసులకు వెళ్లనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 22 మంది ఐఎఎస్‌లను కేంద్ర సర్వీసులకు తీసుకోగా అందులో గుల్జార్ ఒకరు. ఆయన చాలా కాలంగా ఆర్థికశాఖలో కీలక విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా వాణిజ్య పన్నుల శాఖను కూడా ఆయనే నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత కారణాలతో కేంద్ర సర్వీసులకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది.

సిఎఎకు బాబు వత్తాసు!

మొదటిపేజి తరువాయి

కూడా కొంత క్రమ శిక్షణ ఉండాలి' అని ఆయన అన్నారు. చంద్రబాబు ఇచ్చిన సమాధానం చర్చనీయాంశంగా మారింది. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ముస్లింలకు తప్ప ఇతర మతస్తులకు పౌరసత్వాన్ని మంజూరు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు తన సమాధానంలో సంఘ విద్రోహ శక్తులు (యాంటి సోషల్ ఎలిమెంట్స్) అని ప్రస్తావించారు. అంటే, ముస్లింలలోనే అటువంటి శక్తులు ఉంటాయని బాబు చెబుతున్నారా? ఆర్‌ఎస్‌ఎస్, బిజెపిలు చెబుతున్నది అదే కదా! ఇది తెలుగుదేశం పార్టీ అనుసరించిన గత విధానాలకు భిన్నం. అదే విధంగా 'ముస్లిం దేశాల్లో మనం ఉంటామా..' అని ప్రశ్నించడం కూడా ఇటువంటిదే! ఆ తరువాత ' హిందూ దేశాలు, క్రిస్టియన్ దేశాలు, ముస్లిం దేశాలు' అని ఆయన సర్దుకున్నప్పటికీ...టిడిపి నాయకుల నుండి గతంలో ఎప్పుడు ఇటువంటి భాషను వినని విషయం తెలిసిందే! అభద్రతలో ఉండే మైనార్టీలకు ధైర్యం చెబుతూ వారి తరపున మాట్లాడుతున్న వారిని రాజకీయం చేస్తున్నారని ముద్ర వేశారు. పైగా దేశభక్తితో ముడిపెట్టే విధంగా మాట్లాడటం, క్రమశిక్షణ గురించి ప్రస్తావించడం ఏ స్థాయిలో చంద్రబాబు మోడీకి, బిజెపికి దాసోహమంటున్నారో తెలియచేస్తోంది.



అనంతపురంలో బికె పార్థసారథి ఇంటి ముందు నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్ద పిలుపు కోసం వేచిచూస్తున్న పాడేరు నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు

బిజెపి కోసం తమ్ముళ్లకు మొండిచెయ్యి

- అధినేత తీరుపై టిడిపి శ్రేణుల నిరసనాగ్రహం
- పోటీ చేసి తీరుతామంటున్న జవహర్, ఎన్‌విఎస్‌ఎన్ వర్మ

ప్రజాశక్తి - యంత్రాంగం

టిడిపికి గట్టి పట్టున్న నియోజకవర్గాల్లో బిజెపి అభ్యర్థులను కేటాయించడం పట్ల తెలుగు తమ్ముళ్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనను నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు టిటిడి అధినేత చంద్రబాబు నట్టేట ముంచుతున్నారని, బిజెపిని తలకు ఎత్తుకోవడంతో తాము సీటు కోల్పోవాల్సి వస్తుందని పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క శాతం కూడా ఓటు బ్యాంకు లేని బిజెపికి సీటు ఎలా కేటాయిస్తారని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు.

రాజకీయ కుట్రలకు తమ కుటుంబం బలైపోతోందని టిడిపి మాజీ మంత్రి గుండ అప్పలసూర్య నారాయణ, లక్ష్మీదేవి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమకు టికెట్ కేటాయించకుండా బిజెపి అభ్యర్థికి కేటాయించడం పట్ల వారు తీవ్ర అసహనానికి గురయ్యారు. టికెట్టు కేటాయించకపోయినా పోటీ చేసి తీరుతామని వారు హెచ్చరించారు. గుండ దంపతులకు మద్దతుగా శ్రీకాకుళంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎంపి రామ్మోహన్ నాయుడు ఇంటి వద్ద బైఠాయించారు. ధర్మవరం అసెంబ్లీ టికెట్‌ను పరిటాల శ్రీరామ్‌కు కాకుండా పొత్తుల్లో భాగంగా బిజెపికి ఇవ్వడం పట్ల తెలుగు తమ్ముళ్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టం పనిచేసిన వారిని కాదని బిజెపి అభ్యర్థికి సీటు కేటాయించడం పట్ల అనంతపురంలోని సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారథి ఇంటి ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

పోటీ నుంచి తగ్గేదేలే

రాబోయే ఎన్నికల్లో పోటీ నుంచి తగ్గేదేలేదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎన్.వర్మ, మాజీ మంత్రి కెఎస్.జవహర్ స్పష్టం చేశారు. పొత్తులో భాగంగా పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కొవ్వూరు నుంచి ముప్పిడి వెంకటేశ్వరరావుకు టికెట్లు ఖరారయ్యాయి. దీంతో అధిష్టానం నిర్ణయంపై వర్మ, జవహర్ తీవ్ర అసంతృప్తికి వ్యక్తం చేశారు. అధిష్టానం పిలుపు మేరకు శనివారం చంద్రబాబును కలిసి కార్యకర్తల అభిప్రాయాన్ని వెల్లడిస్తానని వర్మ తెలిపారు.

తూర్పు కాపులకు అన్యాయం

విజయనగరం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం కిమిడి కళా వెంకటరావు, చీపురుపల్లిలో కిమిడి నాగార్జునకు టికెటు కేటాయించకపోవడం పట్ల రాజాం నియోజకవర్గ నాయకులు నిరసన తెలిపారు. రాజాంలోని సూర్యదుర్గ కల్యాణ మండపంలో రాజాం, సంతకవిటి, రేగిడి, వంగర మండలాలకు చెందిన టిడిపి నాయకులు సమావేశమయ్యారు. ఇప్పటివరకు విడుదల చేసిన జాబితాల్లో తూర్పు కాపులకు న్యాయం జరగలేదని, కళా వెంకటరావు పట్ల చంద్రబాబు వైఖరి సమంజసంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కోవూరు నియోజకర్గం నుంచి తన కుమారుడు దినేష్‌రెడ్డిని కాదని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి భార్య ప్రశాంతిరెడ్డికి టికెట్ కేటాయించడం తగదని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు పునరాలోచన చేయాలని, లేకుంటే కార్యకర్తలతో సమావేశమై తుది నిర్ణయం తీసుకుంటానని హెచ్చరించారు.

జనసేనకు అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజీనామా

జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరుచూరి భాస్కరరావు ఆ పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ అపాయింట్‌మెంట్ కోసం రోజుల తరబడి వేచి చూసినా ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సీటును జనసేన అభ్యర్థి పోతిన వెంకట మహేష్‌కు కేటాయించాలని కోరుతూ ఆయన అనుచరులు చిట్టినగర్ సెంటర్‌లో ఆందోళన చేశారు.

ఏలూరు బిజెపిలో తిరుగుబాటు

ఏలూరు ఎంపి టికెట్ గారపాటి సీతారామాంజనేయచౌదరి (తపన చౌదరి)కి ఇవ్వాల్సిందేనని పార్టీ అధిష్టానానికి బిజెపి నేతలు, కార్యకర్తలు అల్టిమేటం జారీ చేశారు. ఏలూరులోని క్రాంతి కల్యాణ మండపంలో కార్యకర్తలు, నాయకులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించి, తాను లోకల్ వ్యక్తినని, తనకే టికెట్ కేటాయించాలని అధిష్టానికి అల్టిమేటం జారీ చేశారు.

బుజ్జగించిన అధినేత

కిమిడి, కళా వెంట్రావు, కెఎస్ జవహర్, బోడె ప్రసాద్, కొమ్మాలపాటి శ్రీధర్, వలవల బాబ్జీ, వర్మలతో చంద్రబాబు శుక్రవారం విడివిడిగా చర్చించారు. పొత్తులో భాగంగా త్యాగాలు తప్పవని ప్రభుత్వం వచ్చిన తరువాత నామినేటేడ్ పదవులు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆదోని సీటును పొత్తులో భాగంగా బిజెపికి ఇస్తున్నట్లు ఆ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మీనాక్షి నాయుడుతో చెప్పారు. రంపచోడవరం టికెట్ దక్కకపోవడంతో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి శుక్రవారం ఉండవల్లిలోని చంద్రబాబు ఇంటివద్ద ఆందోళన చేపట్టారు. తన కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

బాపట్లలో ర్యాలీ చేస్తున్న ముస్లిములు

విజయవాడలో ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిహెచ్.బాబూరావు

మోడీని గద్దె దించాలి

- మత సామరస్యాన్ని కాపాడాలి
- సిఎఎకు వ్యతిరేకంగా నిరసనలు

ప్రజాశక్తి-యంత్రాంగం

పౌరసత్వ సవరణ (సిఎఎ) చట్టం పేరుతో దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ శుక్రవారం పలుచోట్ల నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ముస్లిముల ఉనికికే ప్రమాదం తీసుకొచ్చే పౌరసత్వ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నినదించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోడీని గద్దె దించాలని కోరారు. సిఎఎను రద్దు చేయాలని, మత సామరస్యాన్ని కాపాడాలని కోరుతూ ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని నూర్ ఇస్లాం మక్కా మసీద్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో సిఎఎను తీసుకురావడం ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమే తప్ప మరొకటికాదన్నారు. మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి, విద్వేషాలు రెచ్చగొట్టి బిజెపి తన పబ్బం గడుపుకోవాలని చూడటం దుర్మార్గమని తెలిపారు. సిఎఎని తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ సిపిఎం, లౌకిక పరిరక్షణ వేదికగా బాపట్ల జిల్లా రేపల్లెలో ప్రచారం నిర్వహించారు. ముస్లిం, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు జిల్లాలో వామపక్ష పార్టీలు, ఎపిసిఎల్‌సి, కాంగ్రెస్, ప్రజా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. దేశంలోని బిజెపి ప్రభుత్వం పౌరసత్వ సవరణ బిల్లును ముందుకు తీసుకొచ్చి లౌకికతత్వానికి తూట్లు పొడుస్తోందని తెలిపారు. 2019 డిసెంబరు 11న ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పౌరసత్వ సవరణ బిల్లును వ్యతిరేకించినప్పటికీ మూజువాణి విధానంతో బిజెపి ప్రభుత్వం ఆమోదింపచేసిందన్నారు. దేశ వ్యాప్తంగా ఈ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆందోళనలు తీవ్రతరం కావడంతో కేంద్ర ప్రభుత్వం అప్పట్లో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుందని తెలిపారు. ఇప్పుడు చట్టం రూపంలో తీసుకురావడం దారుణమన్నారు.

ఎన్‌టిటిపిఎస్ గేటు ముందు ఆందోళన చేస్తున్న నాయకులు, ప్రజలు

కాలుష్య నియంత్రణకు ఎన్‌టిటిపిఎస్ ముట్టడి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం (ఎన్‌టిఆర్ జిల్లా)

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఎన్‌టిటిపిఎస్ (నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్) వద్ద కాలుష్య ప్రభావిత ప్రాంత ప్రజలు, విద్యార్థులు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కాలుష్య నియంత్రణకు తీసుకున్న చర్యలేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కేంద్రం నుంచి వెలువడే బూడిద వలన అనేక రోగాలకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య నియంత్రణ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ ఆందోళన కొనసాగింది. ఎన్‌టిటిపిఎస్‌లోకి ఉద్యమకారులు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. గత 50 రోజులుగా పోరాట సమితి సభ్యులు శాంతియుతంగా పోరాటం చేస్తున్న సమయంలో కొత్తగా వచ్చిన విటిపిఎస్ చీఫ్ ఇంజనీర్, ఎపి జెన్‌కో డిఎస్‌పి ఆందోళనకారులను పిలిపించి కేసులు నమోదు చేస్తామంటూ బెదిరించారు. దీంతో విటిపిఎస్ యాజమాన్యానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టామని నాయకులు తెలిపారు. యాజమాన్యం దిగొచ్చేవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. దీంతో విటిపిఎస్ అధికారులు దిగొచ్చి పోరాట కమిటీ సభ్యులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణకు వేగవంతమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులపై కవ్వింపు చర్యలకు పాల్పడితే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ కాలుష్య ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలను యాజమాన్యం దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, జనసేన, ఎం సిపిఐ నాయకులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజలు, కాలుష్య నియంత్రణ పోరాట సమితి సభ్యులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తోన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని స్టేట్ గవర్నమెంటు కాంట్రాక్ట్ అండ్ అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2014 జూన్ ముందు నుంచి ఎన్‌హెచ్‌ఎం, ఇతర వైద్యారోగ్యశాఖలో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, 2వ ఎఎన్‌ఎంలు, పారామెడికల్ సిబ్బంది అందించిన సేవలను పరిగణనలోకి తీసుకుని వయో పరిమితిలిచ్చి రెగ్యులరైజ్ చేయాలన్నారు. అలాగే 2014 జూన్ తర్వాత వివిధ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేసేందుకు నిర్దిష్ట విధానాన్ని ప్రకటించాలన్నారు. రెగ్యులరైజేషన్‌లో భాగంగా అందరికీ చట్ట ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా గ్రాస్ శాలరీ చెల్లించాలని, రిటైర్మెంటు బెనిఫిట్స్, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. దీంతోపాటు రిటైర్మెంటు వయసు 62 ఏళ్లకు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కౌలు రైతుల సమస్యలను మేనిఫెస్టోల్లో పెట్టండి

- రాజకీయ పార్టీలకు

ఎపి కౌలు రైతు సంఘం విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఎన్నికలకు రాజకీయ పార్టీలు ప్రకటించే ఎన్నికల మేనిఫెస్టోల్లో కౌలు రైతుల సమస్యలను చేర్చాలని ఎపి కౌలు రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో రాష్ట్రంలోని కౌలు రైతుల సమస్యలపై రూపొందించిన డిమాండ్ పత్రాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆవిష్కరించింది. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు, రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి పంచికర్ల రంగారావు ఈ డిమాండ్ పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం హరిబాబు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలు రైతులు వున్నారని తెలిపారు. ప్రతి కుటుంబానికీ ముగ్గురు అనుకున్నా దాదాపు కోటి మంది సమస్యగా కౌలు రైతుల సమస్యలను రాజకీయ పార్టీలు చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 32 లక్షల మంది కౌలురైతులు వుంటే, కేవలం నాలుగు లక్షల మందికి మించి కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు రైతు భరోసాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కౌలు రైతులందరికీ ఒకసారి పూర్తి రుణమాఫీ చేయాలన్నారు. కౌలు రైతులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలివ్వాలని కోరారు. ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేసియా చెల్లించాలన్నారు. అలాగే ఎకరాకు రూ.10 వేలు పెట్టుబడి సాయంగా ఇవ్వాలని కోరారు. ఆలయం భూములు సాగుచేసుకుంటున్న రైతులకు నేరుగా సిసి కార్డులు ఇచ్చి పంట రుణాలు, రైతు భరోసా ఇవ్వాలన్నారు. అలాగే కౌలు రైతులకు సంబంధించి ధాన్యం డబ్బును చెల్లించాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ తమ పార్టీ మేనిఫెస్టోల్లో చేర్చాలని వైసిపి, టిడిపి, కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, ఆమ్‌ఆద్మీ, జై భారత్ నేషనల్ పార్టీ, తెలుగుసేన, నవతరం పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

అవార్డులు అందుకుంటున్న ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకాతిరుమలరావు

ఆర్‌టిసికి 5 జాతీయ అవార్డులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసికి జాతీయ స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానం, ఇంధన సామర్థ్యం, టిక్కెటేతర ఆదాయ ఆర్జన, సిబ్బంది సంక్షేమం, డిజిటల్ సేవలు వంటి అంశాల్లో ఐదు అవార్డులు వచ్చాయి. 2022-23కు గానూ ది నేషనల్ పబ్లిక్ బస్‌ట్రాన్స్‌పోర్ట్ ప్రకటించిన ఈ అవార్డులను శుక్రవారం ఢిల్లీలో రవాణాశాఖ కార్యదర్శి అనురాగ్‌జైన్ చేతుల మీదుగా ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కెఎస్ బ్రహ్మానందరెడ్డి, జివి రవివర్మ, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ వై శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎఎస్‌ఆర్‌టియు వైస్ ప్రెసిడెంట్‌గా ద్వారకా తిరుమలరావు

అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండర్‌టేకింగ్ (ఎఎస్‌ఆర్‌టియు) వైస్ ప్రెసిడెంట్‌గా ఎపిఎస్‌ఆర్‌టిసి ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరిగిన ఎఎస్‌ఆర్‌టియు వార్షిక జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఎఎస్‌ఆర్‌టియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి సూర్యకిరణ్, తెలంగాణ ఆర్‌టిసి ఎమ్‌డి సజ్జనార్, ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సిఎమ్‌డి శిల్పాశిండేలతోపాటు పలువురు ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు ద్వారకా తిరుమలరావుకు అభినందనలు తెలిపారు.

వైసిపిలోకి ముద్రగడ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నాయకులు ముద్రగడ పద్మనాభం వైసిపిలో చేరారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఆయనతోపాటు కుమారుడు గిరిబాబు కూడా వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి రీజనల్ కో-ఆర్డినేటర్ పివి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కురసాల కన్నబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 1978లో జనతా పార్టీతో ముద్రగడ పద్మనాభం రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించాక అందులో చేరారు. ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్‌పిగా గెలుపొందారు. 1999 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి తరఫున కాకినాడ లోక్‌సభ స్థానంలో గెలిచారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజలకు మేలు చేస్తున్న సిఎం జగన్ మళ్లీ సిఎంను చేసేందుకే తాను వైసిపిలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన మీడియాతో అన్నారు. అలాగే చిత్తూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులు రెడ్డి వైసిపిలో చేరారు.

చట్టపరమైన నిర్ణయాలు తీసుకోవాలని విజిలెన్స్ ఐజీ లేఖ ఎలా రాస్తారు? : హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ గెజిటెడ్ ఆఫీసర్లకు పలు అధికారాలు కల్పించాలని ఆ శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఐజి) కొల్లి రఘురామిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ ఎలా రాస్తారని హైకోర్టు ప్రశ్నించింది. చట్టబద్ధంగా దఖలు పడాల్సిన అధికారాల గురించి కార్యనిర్వాహక వ్యవస్థలోని అధికారి ఎలా ఉత్తరం రాస్తారని ప్రశ్నించింది. ఐజి వినతితో విస్తృతాధికారాల కల్పన ఎలా వీలుపడుతుందని కూడా ప్రశ్నించింది. 13 చట్టాలపై తమ శాఖ గెజిటెడ్ అధికారులకు విస్తృతాధికారాలు కావాలని ఐజి లేఖ రాయడాన్ని ప్రాథమికంగా తప్పుపట్టింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలు అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. విచారణను ఈ నెల 19కి వాయిదా వేస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలోని ఏ ఆఫీసులోనైనా ప్రవేశించి తనిఖీలు, జప్తులు, రికార్డుల సీజ్, సమాచార సేకరణ వంటివి చేసేందుకు తమకు మరిన్ని అధికారాలు కల్పించాలంటూ ప్రభుత్వానికి విజిలెన్స్ ఐజి కొల్లి రఘురామిరెడ్డి ఫిబ్రవరి 5న లేఖ రాశారు. దీనిని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హైకోర్టులో సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఆ లేఖ ఆధారంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలనశాఖ తీసుకున్న చర్యలు చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని, ఇది టిడిపి నేతలను లక్ష్యంగా చేసుకున్న చర్య అని లోకేష్ తరపున సీనియర్ న్యాయవాది ఉన్నం మరళీధరరావు వాదించారు. ఐజి లేఖపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి వుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదులు సుమన్, మహేశ్వరరెడ్డి ప్రతివాదన చేశారు. ఆ లేఖపై 13 శాఖాధిపతుల సమ్మతి పొందాలని సిఎస్ పేర్కొన్నారని తెలిపారు.

నా భర్తకు భద్రత కల్పించండి

- సికె బాబు భార్య లావణ్య

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్

చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సికె బాబుకు ప్రభుత్వ భద్రత తొలగింపుపై ఆయన సతీమణి సికె లావణ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా సిబ్బంది కోసం న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ.. నాలుగు పర్యాయాలు చిత్తూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన తన భర్తపై ఎనిమిదిసార్లు హత్యాయత్నం జరిగిందని తెలిపారు. 8+8 గన్‌మెన్స్ ఉన్న సమయంలోనే హత్యాప్రయత్నం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న 2+2 గన్‌మెన్స్‌ను కూడా తొలగించడం సరికాదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనం మధ్య తిరుగుతున్న సమయంలో భద్రత తొలగించడం దారుణమన్నారు.

కెజి బేసిన్ గ్యాస్, చమురులో సగం వాటా రాష్ట్రానికివ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా, గోదావరి బేసిన్‌లో లభ్యం అవుతున్న గ్యాస్, చమురు నిక్షేపాలలో సగం వాటా మన రాష్ట్రానికి ఇవ్వాలని కెజి బేసిన్ గ్యాస్, చమురు సాధన సమితి కన్వీనర్ డాక్టర్ కొల్లా రాజమోహన్ కోరారు. గుంటూరులోని గీతా రీజెన్సీ హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ఈ విషయాన్ని వాటి మ్యానిఫెస్టోలో పొందుపరిచి, సాధనకు కృషి చేయాలని కోరారు. ఏ ప్రాంతంలో లభ్యమయ్యే సహజ వనరులను ఉపయో గించుకునే హక్కు ఆ ప్రాంతానికి ఉంటుందన్నారు. సహజ వనరులు ఏ ప్రాంతంలో ఉంటే కనీసం సగం వాటా ఇవ్వడం సహజ న్యాయసూత్రమని పేర్కొన్నారు. సహజ వనరులు ఏ రాష్ట్రంలో ఉంటే ఆ రాష్ట్రానికి 50 శాతం ఇవ్వాలని 12వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందన్నారు. కానీ మన అవసరాలు తీర్చకుండానే 1500 కిలోమీటర్ల దూరంలోని గుజరాత్, మహా రాష్ట్రాలకు గ్యాస్, చమురు తరలిస్తున్నారని తెలిపారు. గత 20 సంవత్సరాలుగా గ్యాస్‌ను, ఈ ఏడాది జనవరి నుండి చమురు ఉత్పత్తి చేస్తున్నారన్నారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన మన రాష్ట్ర అభివృద్ధికి లక్షల కోట్ల విలువైన గ్యాస్, చమురు నిక్షేపాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్క పార్టీ, ప్రజలు ప్రశ్నించాలని కోరారు. సమావేశంలో సమితి నాయకులు మల్లికార్జున రావు, అవధానుల హరి, డాక్టర్ సేవాకుమార్, కొండా శివరామిరెడ్డి, జె రామారావు పాల్గొన్నారు.

పదేళ్లలో రూ.1.59 లక్షల కోట్లు

- ఇదీ రాష్ట్ర పెట్టుబడి వ్యయం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్రాభివృద్ధికి కీలకమైన పెట్టుబడి వ్యయం నామమాత్రంగానే కనిపిస్తోంది. పదేళ్ల కాలంలో కేవలం 1.59 లక్షల కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు వెల్లడైంది. అంటే ఏటా కేవలం 16 వేల కోట్ల వరకు మాత్రమే ఖర్చు చేసినట్టయింది. తాజాగా ఆర్థికశాఖ అధికారులు అనధికారికంగా తయారుచేసిన ఒక నివేదికలో ఈ అంశాలను పొందుపరిచారు. అధికారపార్టీ మంత్రులు, నేతలకు సమాచారం కోసం రూపొందించిన ఈ నివేదికలో తెలుగుదేశం, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీల పాలనలో చేసిన పెట్టుబడి వ్యయానికి సంబంధించిన గణాంకాలను పొందుపరిచారు. 2014 నుంచి 2023-24 వరకు పదేళ్లలో మొత్తం 1,59,725 కోట్ల రూపాయలను పెట్టుబడి వ్యయంగా చేసినట్లు దీనిలో పేర్కొన్నారు. ఇందులో తెలుగుదేశం హయాంలోని ఐదేళ్లలో ఏడాదికి సగటున 15,227 కోట్లతో మొత్తం 76,139 కోట్లు వ్యయం చేసినట్లు చూపించారు. అలాగే వైసిపి పాలన ప్రారంభమైన 2019 నుంచి 2024 డిసెంబర్ వరకు ఐదేళ్లలో ఏటా సగటున 17,757 కోట్లతో మొత్తం 83,586 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు.

వాస్తవానికి రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించేందుకు నీటిపారుదల శాఖ, వ్యవసాయం, రహదారులు, పరిశ్రమలు వంటి రంగాల్లో భారీగా నిధులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనికోసం ప్రతి సంవత్సరం బడ్జెట్‌లో వేల కోట్లు కేటాయింపులు చేస్తున్నప్పటికీ, ఖర్చు వరకు వచ్చేసరికి 25 నుంచి 30 శాతం కూడా జరగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇదే సమయంలో జరిగిన ఖర్చులో కూడా వాస్తవ పెట్టుబడి వ్యయం ఉండడం లేదని, కొన్ని రంగాల్లో చేసిన రెవెన్యూ వ్యయాన్ని కూడా పెట్టుబడి వ్యయంగా చూపిస్తున్న ఘటనలు ఉన్నాయంటూ నేరుగా కాగ్ నివేదికల్లోనే విమర్శలు చేయడం గమనార్హం.

తొమ్మిదేళ్ల కాలంలో చేసిన పెట్టుబడి వ్యయం (రూ. కోట్లలో)

సంవత్సరం	ఖర్చు చేసిన మొత్తం
2014-15	7,265
2015-16	15,042
2016-17	15,707
2017-18	16,280
2018-19	21,845
2019-20	17,601
2020-21	20,690
2021-22	18,511
2022-23	7,582
2023-24	19.202
మొత్తం	**1,59,725**

అంతుచిక్కని జిడిపి గణాంకాలు

- ప్రయివేటు వినిమయం తగ్గింది
- పడిపోయిన ఎఫ్‌డిఐలు
- అయినా 8.4% వృద్ధి ఎలా..?
- మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు సుబ్రమణియన్

న్యూఢిల్లీ : మోడీ సర్కార్ ఇటీవల విడుదల చేసిన జిడిపి గణంకాలపై మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు (సిఇఎ) అర్వింద్ సుబ్రమణియన్ విస్మయం వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ 8.4 శాతం వృద్ధి నమోదు చేసినట్లు ప్రభుత్వం వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ లెక్కలపై శుక్రవారం ఇండియా కాన్‌క్లేవ్‌లో సుబ్రమణియన్ మాట్లాడుతూ.. అనేక అనుమానాలను వ్యక్తం చేశారు. జిడిపి గణంకాలు అంతుచిక్కనివిగా ఉన్నాయన్నారు. ఈ గణాంకాలు తనకు అర్థం కాలేదన్నారు. ప్రధాని మోడీ హయంలో 2014 నుంచి 2018 వరకూ ప్రధాన ఆర్థిక సలహాదారుగా సుబ్రమణియన్ వ్యవహారించారు.

"ఆర్థిక వ్యవస్థ 2023 డిసెంబర్ త్రైమాసికంలో 8.4 శాతం పెరిగింది. మరోవైపు ప్రయివేటు వినియోగం 3 శాతం మాత్రమే పెరిగింది. కాగా.. తొలి, రెండవ త్రైమాసికాల్లో వృద్ధి రేటు 8.2 శాతం, 8.1 శాతంగా చోటు చేసుకుంది. కానీ.. మరోవైపు గత రెండు, మూడు త్రైమాసికాలుగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ) గణనీయంగా తగ్గాయి. భారత్ పెట్టుబడుకు అత్యంత ఆకర్షణీయ ప్రదేశమైతే, అధికంగా ఎఫ్‌డిఐలు ఎందుకు రావడం లేదు. కార్పొరేట్ పెట్టుబడులు కూడా 2016 స్థాయిల కంటే దిగువన ఉన్నాయి." అని అర్వింద్ సుబ్రమణియన్ అన్నారు. భారతదేశం పెద్ద మార్కెట్ అనే వాస్తవం నుండి బయటికి రావాలని పరోక్షంగా మోడీ సర్కార్‌కు సుబ్రమణియన్ చురకలు అంటించారు. భారత్ పెద్ద మార్కెట్ కాదని అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24 ఏప్రిల్-జనవరిలో కీలక రంగాల వద్ధిరేటు 7.7 శాతానికి తగ్గింది. గడిచిన 2022-23 ఇదే వ్యవధిలో 8.3 శాతంగా చోటు చేసుకుంది. ఏడాదికేడాదితో పోల్చినప్పుడు తగ్గుదల చోటు చేసుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డిఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డిఐలు దిగజారినట్టు తేలింది. ఈ నేపథ్యంలో జిడిపి అమాంతం వృద్ధి చెందడం ప్రభుత్వ తప్పుడు లెక్కలకు నిదర్శనమనే విమర్శలు పెరిగాయి.

తెలుగు రాష్ట్రాల్లోకి ముత్తూట్ మైక్రోఫిన్ ప్రవేశం

ముంబయి : ప్రముఖ మైక్రోఫైనాన్స్ సంస్థ ముత్తూట్ మైక్రోఫిన్ తెలుగు రాష్ట్రాల్లోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. తొలుత తెలంగాణలో నాలుగు శాఖలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించింది. భువనగిరి, జనగాం, హన్మకొండ, పరకాలలో వీటిని తొలి దశలో మార్చిలో అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. తదుపరి 2024 జూన్ నాటికి ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించనున్నట్లు వెల్లడించింది. తద్వారా రెండు రాష్ట్రాల్లోనూ ఆర్థిక సేవలను మరింత అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

పేటియంకు ఎన్‌పిసిఐ స్వల్ప ఊరట

న్యూఢిల్లీ : సంక్షోభంలో ఉన్న పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్‌కు స్వల్ప ఊరట లభించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్ (టిపిఎపి) లైసెన్స్‌ను మంజూరు చేసింది. దీంతో మల్టీ బ్యాంక్ మోడల్ కింద ఇకపై పేటియం బ్రాండ్ పైనా యుపిఐ సేవలందిస్తుంది. ముఖ్యంగా పేటియం యుపిఐ హ్యాండిల్‌పైనే సేవలు కొనసాగనున్నాయి. దీంతో ప్రస్తుతం ఉన్న వినియోగదారులు, వ్యాపారస్తులు తమ యుపిఐ లావాదేవీలు, ఆటో పే మ్యాండెట్లను ఎలాంటి అవాంతరం లేకుండా వినియోగించుకోవడానికి వీలు లభించనుంది.

మెట్రోయేతర ప్రాంతాల నుంచే 67 శాతం బుకింగ్స్

- రెడ్‌బస్ రిపోర్ట్

హైదరాబాద్ : దేశంలో నగరాల మధ్య (ఇంటర్‌సిటీ) బస్సుల రవాణ పరిశ్రమపై రెడ్‌బస్ కొత్తగా డేటా ఆధారిత 'ఇండియా బస్‌ట్రాక్' నివేదికను విడుదల చేసింది. 2023 నవంబరు - డిసెంబర్‌లో మెట్రోల నుంచి 33 శాతం బస్ బుకింగ్‌లు నమోదు కాగా.. ఇతర ప్రాంతాలు 67 శాతం వాటాను కలిగి ఉన్నాయని తెలిపింది. ఇది ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల ప్రాధాన్యతను ప్రదర్శిస్తుందని పేర్కొంది. దేశ వ్యాప్తంగా 4468 యాక్టివ్ ప్రయివేటు బస్సు ఆపరేటర్లు ఉన్నారని వెల్లడించింది. నవంబర్, డిసెంబర్‌లో 3.6 కోట్ల మంది ప్రయాణించారని తెలిపింది. కాగా.. శని, ఆదివారాల్లో కంటే గురువారాల్లోనే ఎక్కువ మంది ప్రయాణిస్తున్నారని తెలిపింది. "ఇది ఇండియా బస్‌ట్రాక్ పురోగతికి ఉత్ప్రేరకంగా మారనుందని మేము భావిస్తున్నాము. ఈ రంగం అంతటా సహకారం, సామర్థ్యాన్ని పెంపొందించాలని మేము అనుకుంటున్నాము" అని రెడ్‌బస్ సిఇఒ ప్రకాష్ సంగం పేర్కొన్నారు.

MUNICIPAL CORPORATION KADAPA

"ap'e-procurement Short Tender Notice. "ap'e-procurement Tender Notice.

5398/ATO/MCK dt: 16.02.2024

S. No.	Description	No. of Works	Ecv. Rs. in lakhs
01	Construction of New Office Building in Kadapa Municipal Corporation	01	2434.84
02	General Funds (Water Supply)	22	83.60
	TOTAL: -	23	2518.44

23	Bid Document Download Start Date	Bid Document Download End Date	Bid Submission Closing Date & Time
22	15.03.2024 @ 05.30 PM	18.03.2024 @ 05.25 PM	18.03.2024 @ 05.30 PM
01	16.03.2024 @ 10.30 PM	01.04.2024 @ 03.00 PM	01.04.2024 @ 03.30 PM

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P

Commissioner,
Kadapa Municipal Corporation,
YSR District

సంపాదకీయం

నిరంకుశత్వం దిశగా..

దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలన్న రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ సిఫార్సులు నిరంకుశత్వానికి దారితీస్తాయి. ఎనిమిది భాగాలుగా 18,626 పేజీలతో రూపొందించిన నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కమిటీ అందజేసింది. బిజెపి, బిజెడి తదితర 32 పార్టీలు జమిలికి మద్దతివ్వగా సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, డిఎంకె వంటి 15 పార్టీలు వ్యతిరేకించాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన వైసిపి, టిడిపి, బిఆర్‌ఎస్ వంటి కొన్ని పార్టీలు అసలు తమ అభిప్రాయమే వెల్లడించలేదు. కమిటీ తొలుత లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో పోలింగ్ నిర్వహించాలని, ఆ తరువాత 100 రోజులకు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని తెలిపింది. ఇందుకోసం రాజ్యాంగానికి, ఇతర చట్టాలకు 18 సవరణలు చేయాల్సి వుంటుంది. రాజ్యాంగ సవరణలకు పార్లమెంటు ఉభయ సభలలో 2/3వ వంతు మెజారిటీతో పాటు సగం రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదించాలి. కాబట్టి, ఇది చాలా సుదీర్ఘమైన ప్రక్రియ. పదవీకాలాన్ని మాత్రమే కాదు.. అన్నింటిని కూడా చూడాలి. కమిటీ సిఫార్సులు అమలు చేస్తే పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, అలాగే ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని ఎన్నుకునే ప్రజల హక్కుకు కూడా కత్తెర పడుతుంది. ఉదాహరణకు, 18వ లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్నికలు జరిగిన రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాలు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా 19వ లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి వీలుగా వాటి పదవీకాలాలు తగ్గించాలని ప్రతిపాదించారు. అంటే 2026లో ఎన్నికలు జరగాల్సిన పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ రాష్ట్ర అసెంబ్లీల పదవీ కాలం సగానికన్నా ఎక్కువే కుదించబడుతుంది. ఐదేళ్లపాటు పరిపాలన సాగించడానికి ప్రజలెన్నుకున్న ఆయా రాష్ట్రాల అసెంబ్లీలను ఇలా రద్దు చేయడం ప్రజల అధికారాన్ని గుంజుకోవడం, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కదా!

లోక్‌సభ, అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించిన వంద రోజుల్లోగా అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కమిటీ ప్రతిపాదించింది. ప్రస్తుతం, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించి, నిర్వహిస్తున్నాయి. ఎన్నికల నిర్వహణ మొదలుపెట్టి అన్నిటా రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను గుంజుకోవడమే కదా! లోక్‌సభ ఎన్నికలతోపాటు ఏర్పడిన అసెంబ్లీలు, స్థానిక సంస్థలు ఏదైనా కారణాలతో ముందే రద్దయితే వాటికి మిగిలిన లోక్‌సభ కాలపరిమితి వరకే మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలంది. అంటే దేశంలో ఎన్నికయ్యే అన్ని సంస్థలూ లోక్‌సభ కాలపరిమితి చుట్టూ పరిభ్రమిస్తాయన్నమాట. అన్ని ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితాలు, అన్ని రాష్ట్రాల్లోని స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల అధికారాలు కేంద్రీకృతమవుతాయి. అసలు పంచాయతీలు, స్థానిక సంస్థల ప్రాథమిక సూత్రమైన వికేంద్రీకరణ స్ఫూర్తికే ఇది పూర్తి విరుద్ధమైనది. గల్లీ నుండి ఢిల్లీ వరకూ ఏకీకృతమైన రీతిలో ఎన్నికలు జరిగితే మౌలికమైన స్థానిక స్వపరిపాలన మాటేమిటి? కీలకమైన 'స్థానికత' మాయమవుతుంది కదా! గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నెలకొల్పేది ఇలానా?

పార్లమెంటు మొదలు గ్రామ పంచాయతీ వరకు గల ఎన్నికయ్యే సంస్థలన్నిటి అధికారాలకు, కాల వ్యవధికి జమిలి ఎన్నికలు తీవ్ర విఘాతం కలిగిస్తాయి. గత 75 ఏళ్లలో ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయో, పార్లమెంట్, శాసనసభలు ఎలా ఏర్పడ్డాయో మనం చూశాం. స్థానిక సంస్థలకు, వాటికి నిధులు, విధులు, అధికారాల కల్పనకూ సాగిన ఉద్యమాలు, చేసిన పాలనా సంస్కరణలు చరిత్రలో చాలా ఉన్నాయి. వాటన్నిటికీ పాతర వేసే ఈ జమిలి ఎన్నికల ప్రతిపాదనతో దేశంలో కేంద్రీకృత నిరంకుశ రాజకీయ వ్యవస్థ నెలకొంటుంది. అది ఏక పార్టీ పాలనకూ ఆ తరువాత ఏక వ్యక్తి నియంతృత్వానికి దారి తీసే ప్రమాదం ఏర్పడుతుంది. గతంలో రాజ్యాంగ సమీక్ష పేరిట సాగించిన మాదిరిగానే ఇప్పుడు జమిలి ప్రహసనం ముందుకొచ్చింది. పేరు ఏదైనా సారాంశం ఒకటే! అప్రజాస్వామికమైన జమిలి ఎన్నికల ప్రతిపాదనను అన్ని ప్రజాస్వామ్య సంస్థలు, యావత్ దేశ పౌరులు ఐక్యంగా వ్యతిరేకించడం అవసరం. తద్వారా భారత రాజ్యాంగాన్ని, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్నీ కాపాడుకోగలం.

మంచి మాట



సమాజం మతం మత్తులో
పడకుండా వుండాలంటే...
మూఢనమ్మకాలు తొలగిపోవాలంటే..
విద్యా విధానంలో మార్పు రావాలి.
చిన్న పిల్లలకు మతం బోధించకూడదు.
పాఠ్య ప్రణాళికలో మార్పు రావాలి.
శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి.

- థామస్ అల్వా ఎడిసన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Thomas A. Edison

వ్యాఖ్య

ఎన్నికల విన్యాసాలు!

బాండ్ల వివరాలను అందచేయడానికి జూన్ 30 వరకు నాలుగు మాసాల పాటు గడువు కావాలంటూ ఎస్‌బిఐ కోర్టును కోరిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి. ఎస్‌బిఐ చేసిన విజ్ఞప్తిని సుప్రీం కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో ఎట్టకేలకు బిజెపికి నిధులను విరాళాలుగా ఇచ్చిన వారెవరో, వారెంత మేరకు అందచేశారో ప్రజలు తెలుసుకో గలుగుతారు. ఈ డేటాను విశ్లేషించినట్టైతే ఇందులో క్విడ్ ప్రో కో లాంటిదేమైనా జరిగిందా? అలాగే విరాళాలు అందచేసిన కంపెనీలు ఏవైనా కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలను, దాడులను ఎదుర్కొన్నాయా? అనేది నిర్ధారించడానికి వీలవుతుంది. దీనివల్ల, దేశాన్ని పాలిస్తున్న హిందూత్వ-కార్పొరేట్ అవినీతి బంధాన్ని ఎన్నికల సందర్భంగా మరింత మెరుగ్గా సమీక్షించడానికి దోహదపడుతుంది.

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గత వారంలో మూడు పరిణామాలు చోటు చేసుకున్నాయి. అందులో ఒకటి సానుకూలమైనది కాగా, రెండు ప్రతికూలమైనవి.

ఇందులో మొదటి పరిణామం-ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 12వ తేదీకల్లా ఎన్నికల కమిషన్‌కు అందచేయాలంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీం కోర్టు ఆదేశించడం. అలాగే మార్చి 15కల్లా ఈ బాండ్ల వివరాలన్నింటినీ ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో వుంచాలంటూ ఇ.సి ని కోరడం. బాండ్ల వివరాలను అందచేయడానికి జూన్ 30 వరకు నాలుగు మాసాల పాటు గడువు కావాలంటూ ఎస్‌బిఐ కోర్టును కోరిన నేపథ్యంలో ఈ ఆదేశాలు వెలువడ్డాయి.

ఎస్‌బిఐ చేసిన విజ్ఞప్తిని సుప్రీం కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. దీంతో ఎట్టకేలకు బిజెపికి నిధులను విరాళాలుగా ఇచ్చిన వారెవరో, వారెంత మేరకు అందచేశారో ప్రజలు తెలుసుకోగలుగుతారు. ఈ డేటాను విశ్లేషించినట్టైతే ఇందులో క్విడ్ ప్రో కో లాంటిదేమైనా జరిగిందా? అలాగే విరాళాలు అందచేసిన కంపెనీలు ఏవైనా కేంద్ర దర్యాప్తు సంస్థల చర్యలను, దాడులను ఎదుర్కొన్నాయా? అనేది నిర్ధారించడానికి వీలవుతుంది. దీనివల్ల, దేశాన్ని పాలిస్తున్న హిందూత్వ- కార్పొరేట్ అవినీతి బంధాన్ని ఎన్నికల సందర్భంగా మరింత మెరుగ్గా సమీక్షించడానికి దోహదపడుతుంది.

ఇక రెండో పరిణామం-పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) నిబంధనలను నోటిఫై చేస్తూ మోడీ ప్రభుత్వం తీసుకున్న తిరోగమన చర్య. 2019 డిసెంబరులో ఈ చట్టాన్ని ఆమోదించగా, నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు, అది కూడా లోక్‌సభ ఎన్నికలకు కొద్ది రోజులు ముందుగా నిబంధనలను ప్రకటించారు. కొన్ని మతాలకు చెందినవారు మాత్రమే పౌరసత్వాన్ని ఫాస్ట్‌ట్రాక్‌లో అందిపుచ్చుకోగలిగేలా ఈ సిఎఎ నిబంధనలను రూపొందించారు. ముస్లింలను మినహాయించారు. సిఎఎకి సంబంధించి రాజ్యాంగ, చట్టపరమైన ప్రధాన అభ్యంతరాల గురించి ఇక్కడ ప్రస్తావించనవసరం లేదు. కానీ, ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువస్తున్న నిబంధనలను తీవ్రంగా వ్యతిరేకించాల్సి వుంది. ఈ నిబంధనల వల్ల తలెత్తుతున్న ప్రధాన సమస్య ఏమిటంటే, దీనికి కటాఫ్ తేదీని 2014 డిసెంబరు 31గా నిర్ధారించారు. అయితే ఇది అస్సాం ఒప్పంద నిబంధనలను ఉల్లంఘిస్తోంది. అస్సాం ఒప్పందానికి కటాఫ్ సంవత్సరాన్ని 1971గా నిర్ధారించారు. సిఎఎను ఆమోదించినపుడు అస్సాంలో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తడానికి ఇదే ప్రధాన కారణం.

అదీకాక, పౌరసత్వం కోసం పెట్టుకునే దరఖాస్తు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పాత్ర లేకుండా చేసేలా నిబంధనలను రూపొందించారు. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఈ దరఖాస్తుల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన సాధికార కమిటీలన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో నిండిపోయాయి. రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు రెండింటిలోనూ రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానితులు ఒక్కరు మాత్రమే వున్నారు. తమ రాష్ట్రంలో నివసిస్తున్న వారు పౌరసత్వం కోసం అర్హులా కాదా అనేది గుర్తించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి పాత్ర లేకుండా చేసేందుకే ఇదంతా చేశారనేది స్పష్టమైపోతోంది. ఒక విచిత్రమైన లాజిక్ ప్రకారం పోస్టల్, రైల్వే శాఖలకు చెందిన అధికారులు ఈ పని చేయడానికి సరిపోతారని భావించారు.

ఇక్కడ సిఎఎ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ దాఖలైన దాదాపు 200 పిటిషన్లను విచారణకు చేపట్టకుండా, వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా సుప్రీం కోర్టు విస్మరించింది. ఎన్నికల బాండ్ల విషయంలో, 370వ అధికరణను రద్దు చేసిన కేసుల్లో తీర్పునివ్వడంలో సుప్రీం కోర్టు చేసిన జాప్యం, వైఫల్యాల వల్ల మోడీ ప్రభుత్వం అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధమైన చర్యలు తీసుకోవడానికి వీలు కలిగింది.

ఇక మూడవ పరిణామం-భారత ఎన్నికల కమిషన్ (ఇసిఐ)కి సంబంధించినది. రాబోయే లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై ప్రత్యక్ష ప్రభావం చూపే అంశమిది. గత వారంలో ఎన్నికల కమిషనర్లలో ఒకరు అరుణ్ గోయెల్ అకస్మాత్తుగా రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో, ఇక ఎన్నికల కమిషన్‌లో మిగిలిన ఏకైక వ్యక్తి ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి) రాజీవ్ కుమార్. ఎన్నికల కమిషన్‌లోని మూడవ సభ్యుడు కొన్ని మాసాల క్రితమే రిటైరయ్యారు.

అరుణ్ గోయెల్ నియామకం కూడా 2022 నవంబరులో చాలా హడావిడిగా జరిగింది. ఆనాడు ఈ చర్యను సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ప్రశ్నించింది. ఎన్నికల కమిషనర్ల నియామకపు ప్రక్రియను తటస్థ స్వతంత్ర కమిటీ చేపట్టాలంటూ దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా రాజ్యాంగ ధర్మాసనం ఈ చర్యను ప్రశ్నించింది.

అరుణ్ గోయెల్ రాజీనామాకు వాస్తవ కారణమేంటన్నది స్పష్టంగా తెలియరాలేదు. కానీ, దీనివల్ల కమిషన్‌లో రెండు ఖాళీలు ఏర్పడ్డాయి. భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ), ప్రధాన మంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత...ఈ ముగ్గురితో కూడిన కమిటీ సిఫార్సుల ప్రాతిపదికన సి.ఇ.సిలు, ఇ.సిల నియామకం జరగాలని గతేడాది మార్చిలో సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. ప్రభుత్వం జోక్యం చేసుకోవడం, అలాగే అన్ని రూపాల్లో లొంగదీసుకోవడాలకు దూరంగా వుండడం ద్వారా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలను నిర్వహించే కర్తవ్యాన్ని ఇ.సి.ఐ నిర్వర్తించడానికి వీలుగా ఇది అవసరమని కోర్టు అభిప్రాయపడింది.



అయితే, సుప్రీం కోర్టు రూలింగ్ తర్వాత, సి.ఇ.సి, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకాలు, పని పరిస్థితులకు సంబంధించి మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఒక బిల్లును తీసుకువచ్చింది. ఈ చర్యతో సెలక్షన్ కమిటీ నుండి సిజెఐ తొలగించబడ్డారు. దానికి బదులుగా, ప్రధాని నామినేట్ చేసే కేంద్ర మంత్రి కమిటీలో వుంటారు. ఆ రకంగా, ముగ్గురు సభ్యులుగల కమిటీలో ప్రభుత్వానికే మెజారిటీ వుండడంతో సుప్రీం కోర్టు సిఫార్సు ప్రయోజనాన్ని ఇది దెబ్బతీస్తోంది.

ఇద్దరు ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసేందుకు మార్చి 14న త్రిసభ్య కమిటీ సమావేశమైంది. ఊహించినట్లుగానే, ప్రభుత్వం సూచించిన ఇద్దరే సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేష్ కుమార్ ఎంపికయ్యారు. సిఇసితో వీరిద్దరు కలిసి త్వరలో ప్రకటించబోయే లోక్‌సభ ఎన్నికలను నిర్వహించనున్నారు. రాజ్యాంగ సంస్థల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలే ఒక పద్ధతి ప్రకారం తుడిచిపెట్టబడుతున్న నేపథ్యంలో స్వతంత్ర సంస్థగా వుండాల్సిన ఎన్నికల కమిషన్ విధ్వంసం అరిష్టమే. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుందననడంలో ఎలాంటి సందేహం లేదు.

(మార్చి 14 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కవిత్వం

వెలుగు చుక్కలు

ఇప్పుడు
నేనేమన్నా నిన్ను...
నువ్వు వచ్చినప్పుడు
మాత్రం ఎరుక చెప్పా
నీ కోసం రెండు నిప్పు
కణికలను దాస్తా
వైరాగ్యం నైరాశ్యం
వదిలించుకున్నాక రా
పిట్టల్లా ఒక గూడు
కట్టడం నేర్పిస్తా
పొలం పని అప్పజెప్తా
ప్రభాత సూరీడు మూడు ప్రశ్నలడుగుతాడు
రోజూ కొత్తవి
వాటిని దాటాకే బతుకును తెరవాలి
నీళ్ళను తాకాలి గాలిని ముద్దాడాలి
అమ్మను పలకరించాలి
ఆమె చేతులను చూస్తూ అర్థించాలి
ఓ కార్మికా! సూర్యునిపై నడిచే సహనమా
మాకు ఓర్పును నేర్పు
నీలా ఉండగలిగే క్షమతను బోధించు
దు:ఖసాగరంలో చీకట్లో కీకారణ్యంలో
ధైర్యంగా నడవగలిగే పాటను నేర్పు
కష్టాలను పొత్తిళ్ళను చేసుకుంటూ
కన్నీళ్ళను ముత్యాలహారం చేస్తూ
ప్రపంచపు ఒక మూలలో నక్కి
వెలుగు తీర్థాన్ని పోస్తాం
ఏడుపు గీతం ఆలపించం ఇక
'చేతు'లనే పనిముట్లతో
'మాట'లనే జ్ఞానదండంతో
మారుస్తాం కాస్తయినా
మేం పోయేవరకన్నా
పోయేటోళ్ళను నిలబెడతాం!

- వగ్గు రఘువీర్
సెల్ : 9603245215

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

ఇంటర్వ్యూ

మా డిమాండ్లే.. మా రాజకీయం...

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.ఎం), దాని భాగస్వామ్య సంఘాలు...ఎనిమిది పర్యాయాలు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన హన్నన్ మొల్లాను... సంవత్సరానికి పైగా నడిచిన రైతు ఉద్యమంలో కీలక వ్యక్తిగా గుర్తించాయి. భారతదేశంలోనే అతి పెద్ద రైతు సంఘం 'ఆలిండియా కిసాన్ సభ' కార్యనిర్వాహకవర్గ సభ్యునిగా...రైతాంగ నిరసనలు నిరవధికంగా కొనసాగేందుకు కృషి చేసిన నాయకులలో ఆయన ఒకరు. మూడు వివాదాస్పద రైతు చట్టాల్ని రద్దు చేయడంలో ఎస్.కె.ఎం విజయం సాధించింది. కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేసే మార్గాల్ని చర్చించేందుకు ప్రభుత్వంతో కమిటీని కూడా వేయించింది. అయితే ప్రభుత్వం... ఒప్పందానికి విఘాతం కలిగించి ఎస్.కె.ఎం ను చర్చలకు పిలవలేదు.

తాము 'రాజకీయ రహితం' అని చెప్పకుంటూ ఎస్.కె.ఎం నుండి విడిపోయిన వర్గం ఫిబ్రవరిలో ఢిల్లీలో ప్రదర్శనకు పిలుపిచ్చింది. ఇది ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌కు స్వయంగా పిలుపునివ్వడం గందరగోళానికి దారితీసిందని హన్నన్ మొల్లా అంటున్నారు. ఈ పిలుపుకు ఎస్.కె.ఎం మద్దతు ఇవ్వకపోవడంతో విమర్శలను ఎదుర్కొంది. ఎస్.కె.ఎం మార్చి 14వ తేదీన ఢిల్లీలో మహా పంచాయత్‌కు పిలుపునిచ్చింది. ఎస్‌కెఎం ఆ వైఖరిని ఎందుకు తీసుకుందనే విషయాన్ని హన్నన్ మొల్లా 'ఫ్రంట్‌లైన్' ప్రతినిధి టి.కె.రాజాలక్ష్మికి ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు. సంభాషణ ముఖ్యాంశాలు...



ప్ర: ప్రస్తుత రైతు ఆందోళన దశను మీరెలా చూస్తారు? కొన్ని రైతు సంఘాలు 'ఢిల్లీ ఛలో'కు పిలుపునివ్వడంతో, దీనికి ఎస్‌కెఎం మద్దతు ఉందా లేదా అనే గందరగోళం ఏర్పడింది.

జ: స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి ప్రభుత్వం తిరస్కరించినపుడు, దేశవ్యాప్తంగా ఉన్న 500 రైతు సంఘాలు 2020 అక్టోబర్‌లో గురుద్వారా రాకబ్‌గంజ్‌లో సమావేశమయ్యాయి. ఇది సమస్య ఆధారిత ఉద్యమం, వ్యక్తిగత జెండాలకు తావుండకూడదని అక్కడ నిర్ణయించాయి. మేం కూడా కొన్ని అంశాలపై అంగీకారాన్ని తెలియజేశాం. మూడు వ్యవసాయ చట్టాల రద్దు తక్షణ సమస్య. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులపై ఆధారపడి కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ పొందడమనేది మరో ముఖ్యమైన డిమాండ్. పెట్టుబడి ఖర్చులు బాగా పెరిగిపోతున్నాయి. వీటి అదుపుకు హామీ ఇవ్వాల్సింది ప్రభుత్వమే. వ్యవసాయం ఇతర పరిశ్రమల లాంటిది కాదు. ఇతర ఉత్పత్తులకు గరిష్టంగా రిటైల్ ధర ఉంటుంది. అంతకు మించి ఎవరూ చెల్లింపులు చెయ్యకూడదు. మేం కేవలం కనీస మద్దతు ధర, సేకరణ హామీ మాత్రమే అడుగుతున్నాం.

2020 నవంబర్ 26న చలో ఢిల్లీకి పిలుపునిచ్చాం. మమ్మల్ని లోపలికి వెళ్ళనివ్వబోమని ప్రభుత్వం చెప్పింది. జాతీయ రహదారులపై గుంటలు తవ్వించారు. రైతులపై బాష్పవాయువుల్ని ప్రయోగించారు. రైతుల నిరసన శిబిరాల్లో నీటి సరఫరాను, కరెంట్ సరఫరాను నిలిపివేశారు. రైతులు ప్రవేశించకుండా బ్యారికేడ్లు ఏర్పాటు చేసినప్పుడు, మేం పోలీసులతో ఘర్షణకు తలపడడం లేదని చెప్పాం. శాంతిని కాపాడాల్సి ఉంటుందనే విషయం మాకు తెలుసు. మా నాయకత్వం పూర్తిగా అదుపులో ఉంది. ప్రభుత్వం, మమ్మల్ని పాకిస్తానీయులనీ ఖలిస్థానీయులనీ మావోయిస్టులని పేర్లు పెట్టింది. వారు మమ్మల్ని బలహీనపరచాలని కూడా చూశారు. ప్రభుత్వంతో జరిగిన సమావేశాలు చివరి వరకూ అసంపూర్తిగానే నడిచాయి. ఈ క్రమంలో మాకు అనూహ్యంగా మద్దతు లభించింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, మేధావులు మాకు తోడయ్యారు. మిగిలిందంతా చరిత్ర. సంయుక్త కిసాన్ మోర్చా సంవత్సరం పాటు నిర్వహించిన నిరసనలు శాంతియుతంగా, క్రమశిక్షణతో జరిగాయి. హర్యానా పోలీసులు, పంజాబ్ నుండి వచ్చిన రైతులపై సాగించిన అణచివేతను మేం ఖండించాం. ఈ సంవత్సరం మేం ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని పిలుపునిచ్చాం, కానీ కొన్ని రైతు గ్రూపులు ముందుకెళ్ళి ఫిబ్రవరి 13న చలో ఢిల్లీకి పిలుపునిచ్చాయి.

ప్ర: 2020 నవంబర్‌లో ఢిల్లీ ముట్టడి జరిగిన నాటి నుండి కొంత మేరకు మాత్రమే పురోగతి సాధించారనీ... తాజా ప్రదర్శనను ప్రారంభించిన ఒక వర్గానికి చెందిన రైతులకు మద్దతు లభించిందనే భావన ఉంది. మిగిలిన కమిటీ కూడా ఈ ఆందోళనకు మద్దతు ఇచ్చి ఉండాల్సిందనే అభిప్రాయం కూడా ఉంది.

జ: ఎప్పుడూ కూడా కనీస మద్దతు ధర కోసం ఒక చట్టబద్ధమైన చట్రం ఏర్పాటు చేయాలనేది మా మొదటి డిమాండ్. ఇది 20 ఏళ్ళుగా మేం చేస్తున్న డిమాండ్. బిజెపి అనేక సందర్భాల్లో, తన ఎన్నికల ప్రణాళికల్లో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేస్తానని చెప్పింది. అనేక బహిరంగ సభల్లో స్వయంగా నరేంద్ర మోడీ, తమ ప్రభుత్వం ఏర్పడితే పెట్టుబడికి అయిన ఖర్చుకు అదనంగా ఖర్చులో సగం కలిపే (సి2+50) ఫార్ములాను అమలు చేస్తామని చెప్పారు.

చట్టాల్ని ఉపసంహరించుకుంటామన్న ఆలోచనను ప్రభుత్వం వెలిబుచ్చినప్పుడు మేము తిరిగి ధర్నాకు వెళ్ళాం. పదకొండు రోజుల తర్వాత ప్రభుత్వం మమ్మల్ని ఒక సమావేశానికి పిలిచింది. అక్కడ ఇతర డిమాండ్లను చర్చించారు. మొదటిది, సి2+50 శాతం ఫార్ములా అమలు, రుణ మాఫీ, పంట వ్యర్థాల దగ్ధం కేసుల ఉపసంహరణ, విద్యుత్తు సవరణ చట్ట ఉపసంహరణ, మరణించిన రైతుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లింపు, రైతులకు వ్యతిరేకంగా దాఖలైన 40,000 కేసుల ఉపసంహరణ. ఇవి ప్రధానమైన ఆరు డిమాండ్లు.

వ్యవసాయ శాఖామంత్రితో రాతపూర్వకంగా చేసుకున్న ఒప్పందంలో ఆరు డిమాండ్లు భాగంగా ఉన్నాయి. మూడు సంవత్సరాలు గడిచిపోయాయి కానీ ప్రభుత్వం మాతో చేసుకున్న ఒప్పందం అమలులో అంగుళం కూడా ముందుకు వెళ్ళలేదు. గత మార్చిలో రామ్ లీలా మైదానంలో నిర్వహించిన ఒక పెద్ద ప్రదర్శనలో ఈ ఒప్పందం గురించి ప్రభుత్వానికి గుర్తు చేశాం. గవర్నర్ల కార్యాలయాల ముందు 72 గంటల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాం. 2023 జనవరి 26న దేశ వ్యాప్తంగా ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం. 2024 ఫిబ్రవరి 16న మా చివరి కార్యాచరణ గ్రామీణ బంద్‌ను, ఫిబ్రవరి 26న ట్రాక్టర్ల ప్రదర్శనను నిర్వహించాం. కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 16 పిలుపుకు మద్దతు పలికాయి. మా నిరసన విధానం ఎప్పుడూ క్రమశిక్షణతో, ప్రజాస్వామికంగా, శాంతియుతంగానే జరుగుతుంది. ఎస్‌కెఎం ఒక సజీవమైన ఉద్యమం. అందువల్లనే మేం ప్రజల నుంచి విశాలమైన మద్దతును పొందుతున్నాం.

ప్ర: ప్రభుత్వం అనుసరిస్తున్న 'విభజించు, పాలించు' విధానంవల్ల రైతు ఉద్యమం చీలిపోయిందని మీరు భావిస్తున్నారా?

జ: సంవత్సరం పాటు నడిచిన మా నిరసన కార్యక్రమాల తరువాత ఎస్‌కెఎం నుండి ఇద్దరు నాయకులు వెళ్లిపోయారు. వారిలో ఒకరికి ఆర్‌ఎస్‌ఎస్‌తో చాలా సన్నిహితమైన సంబంధాలున్నాయి. మాకేమీ అభ్యంతరం లేదు. ఆశ్చర్యకరమైన విషయమేమంటే...ఈ ఇద్దరు నాయకుల ప్రాతినిధ్యంలో ఏర్పడిన కొన్ని విభాగాల గ్రూపులతో సంప్రదింపులు జరపడానికి ప్రభుత్వం సిద్ధపడి, ఎస్‌కెఎం ప్రాతినిధ్యంలో ఉన్న పెద్ద అఖిల భారత కమిటీని అడ్డుకుంది. అఖిల భారత రైతు, కిసాన్ సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 40 మంది మాలో ఉన్నారు. మొత్తంగా 2020-21లో మేం 11 దఫాలుగా ప్రభుత్వంతో చర్చలు జరిపాం. అప్పుడు 3 సంవత్సరాల పాటు మమ్మల్ని చర్చలకు పిలవలేదు. కానీ విడిపోయిన గ్రూపులతో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం ముగ్గురు మంత్రుల్ని చండీగఢ్ పంపింది. ప్రభుత్వ పన్నాగంలో చిక్కుకోవద్దని మేము ఆ సంఘాల వారిని హెచ్చరించాం. అందుకే, ప్రభుత్వ నిబంధనల్ని అంగీకరించిన తర్వాత వెంటనే ఇవ్వజూపిన (ఆఫర్) దానిని తిరస్కరించారు. ప్రాథమిక సమస్యలను పరిష్కరించనేలేదు. మీడియా కూడా మా శాంతియుతమైన నిరసన విధానాల్ని పట్టించుకోలేదు.

ప్ర: ప్రస్తుత దశకు నాయకత్వం వహిస్తున్న వారు కూడా తమను తాము ఎస్‌కెఎం గానే పిలుచుకుంటున్నారు... కానీ 'రాజకీయ రహితం' అనే పదాన్ని అదనంగా జోడిస్తున్నారు.

జ: 'రాజకీయ రహితం'గా పిలువబడేది ఏదీ లేదు. ఇది ప్రజల్ని మోసం చేస్తుంది. ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే ఒక రాజకీయ అస్తిత్వంతో మేం రాజకీయ రహితంగా ఎలా పోరాడగలం? మా డిమాండ్లే, మా రాజకీయం. 'పార్టీ' రాజకీయం కాదు. ఎస్‌కెఎం ఓ రాజకీయ సంస్థ కాదు. ఔను, మేం అప్పటికే అఖిల భారత గ్రామీణ బంద్‌ను నిర్వహించాలని సమిష్టిగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకున్నాం కాబట్టి మేము 'చలో ఢిల్లీ' పిలుపుకు దూరంగా ఉన్నాం. ఇది వాస్తవం. కానీ ఎలాంటి వారైనా నిరసన వ్యక్తం చేసే హక్కును కలిగి ఉండడాన్ని మేం సమర్థిస్తాం. ఒకవేళ ప్రభుత్వం రైతులపై దాడులు చేస్తే మేము కచ్చితంగా ఖండిస్తామనేది కూడా స్పష్టంగా కనిపించింది. రాబోయే ఐదేళ్లకు ఐదు పంటల్ని కనీస మద్దతు ధరకు కొనేందుకు ప్రభుత్వం కూడా అవకాశం ఇవ్వజూపింది. ముందుగా, చీలిక గ్రూపు అంగీకరించింది, తరువాత వెనక్కి తగ్గింది. మేము ప్రభుత్వం ఇవ్వజూపిన దానిని విమర్శిస్తూ ప్రజల్లోకి వెళ్ళి, దానిని వెన్నుపోటు అన్నాం. దీన్నొక తప్పిదంగా సంఘాలు గుర్తించాయని అనుకుంటున్నాను.

మొదటి దశ ఆందోళన సమయంలో ప్రస్తుత నిరసనల దశకు నాయకత్వం వహిస్తున్న ఒక సంఘం ఐక్య సంఘటన నుండి విడిపోయి వేరు కుంపటి ఏర్పాటు చేసుకుంది. 2021 జనవరి 26న ట్రాక్టర్ల ప్రదర్శన జరిగినప్పుడు అదే సంఘం ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక విభాగం విడిపోయి, ఎర్రకోట వైపు వెళ్ళింది. ఇది ప్రణాళికలో భాగం కాదు. ప్రభుత్వం మా పట్ల కఠినంగా వ్యవహరించడానికి ఈ చర్య అవకాశం కల్పించింది. ఐక్య ఉద్యమం గట్టిగా నిలబడి, సరిహద్దు ప్రాంతంలో మరో 11 నెలల పాటు నిరసనల్ని కొనసాగించడమనేది వేరే విషయం.

కాబట్టి అలాంటి చర్యలకు పూనుకున్నవారు, ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన వారిలో ముఖ్యులుగా ఉండడం గమనించ దగిన విషయం. అయితే ప్రభుత్వ అణచివేతను మేం నిర్ద్వంద్వంగా ఖండిస్తాం. రైతుసంఘాలు ప్రభుత్వం దాడికి పూనుకునేందుకు ఎలాంటి అవకాశం కూడా ఇవ్వకూడదు.

రైతు ఆధారిత వ్యవసాయాన్ని నాశనం చేసి, కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ విధానం. మూడు వ్యవసాయ చట్టాల్ని ఉపసంహరించు కున్నారు కానీ ఆ చట్టాల సారం మాత్రం బడ్జెట్‌లో యథావిధిగానే ఉంది. వ్యవసాయానికి బడ్జెట్‌లో దాదాపు 83 శాతం వ్యక్తిగత ఆధారిత పథకాల కోసం కేటాయించారు. రైతుల్లో నలభై శాతం కౌలు రైతులే ఉన్నారు కాబట్టి వారు ఈ వ్యక్తిగత లాభాలను పొందరు. వ్యవసాయం మీద అయ్యే ఖర్చులో 82 శాతం రైతులే భరిస్తున్నారు. ప్రభుత్వం మాత్రం తాము వ్యవసాయాన్ని రక్షిస్తున్నామని చెప్తున్నది.

వ్యవసాయంలో కార్పొరేట్ పెట్టుబడి 3 శాతం మాత్రమే. అలాంటి కొద్ది మొత్తం పెట్టుబడితో కార్పొరేట్ రంగం సాగును, ఉత్పత్తిని, రవాణాను, ప్రాసెసింగ్‌ను, ఎగుమతులు, దిగుమతుల్ని, మార్కెటింగ్, సరఫరాను అదుపు చేయాలనుకుంటున్నది. వ్యవసాయ విధానం రైతు కేంద్రంగా వుండాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విషయంలోనూ రైతు ఎక్కడో అల్లంత దూరంలో ఉన్నాడు. 2014-2022 మధ్య లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఎన్‌సిఆర్‌బి ఇచ్చిన నివేదిక ఈ విషయాన్ని తెలియజేస్తున్నది. 23 పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తే ధరలు పెరుగుతాయనేది కుతర్కం. పామాయిల్‌ను దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం రూ.1.75 లక్షల కోట్లు ఖర్చు చేస్తుంది. మన రైతులు కూడా దానినే ఉత్పత్తి చేయగలరు. అదే విధంగా చెరుకుకు సంతలో లాభదాయకమైన ధర పెంపులో కొద్దిపాటి పెంపుదల పరిష్కారం కాదు. దేశ వ్యాప్తంగా రైతులంతా బాధపడుతున్నారు. వాస్తవ సంక్షోభాన్ని పరిష్కరించే సమగ్ర విధానంగానీ, ఉద్దేశంగానీ ప్రభుత్వానికి లేదు.

('ఫ్రంట్ లైన్' సౌజన్యంతో)

డిజిపి, సిఎస్ మార్పుపై ఊహాగానాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన వెంటనే రాష్ట్రంలో పలువురు ఉన్నతాధికారులకు స్థానచలనం కలిగే అవకాశముందని తెలిసింది. ముఖ్యంగా కీలకమైన పదవుల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌ను బదిలీ చేయనున్నట్లు తెలిసింది. కొద్దికాలంగా రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలపై ప్రతిపక్ష టిడిపి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే హైకోర్టులోనూ పిటిషన్లు దాఖలు చేసింది. వీటికి తోడు ఫిర్యాదుల లిస్టులోనే.. వీరికంటే సీనియర్ అధికారులు ఉండడంతో పాటు ప్రతిపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో వారిద్దరినీ మార్చే అవకాశమున్నట్లు తెలిసింది.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, కనకియ వాల్ స్ట్రీట్, అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబై-400093, సంప్రదించాల్సిన నం.: 022-68194000/022-66211000.

స్వాధీనత నోటీసు (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారుడు అయిన మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("యంఎహెచ్ఒఎఫ్ఐయన్") యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలను మరియు సహ-రుణగ్రహీతలను పిలుస్తు నోటీసులో పేర్కొన్న మొత్తం సదరు నోటీసు తేదీ నుండి 60రోజుల్లోగా మొత్తాన్ని చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసు జారీచేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని చెల్లంచుటలో విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 9తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13 (4) క్రింద అతను/ఆమెకి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారుడు ఇందులో దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని జరిపే ఏవేని లావాదేవీలు మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు లోబడి ఉంటాయని తెలియజేస్తున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీతల పేరు/ లోన్ ఎకౌంట్ నంబరు/శాఖ	వడ్డీ విషయంలో సృష్టించబడిన సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	డిమాండ్ నోటీసు పంపిన తేది మరియు మొత్తం బకాయి	అసలు స్వాధీనతా తేది
1	మల్లెల వాసవి మరియు మల్లెల శేషయ్య/ MLAP0031005191/ విజయవాడ	ఆర్.ఎస్.నం. 110/1ఎ, మూల్యాంకనం నం. 215, డో.నం. 2-15, పినపాక పంచాయతీ జి కొండూరు మండలం, పి.ఓ. పినపాక, కృష్ణ, ఆంధ్రప్రదేశ్, పిన్-521228.	23-05-2023 & Rs.4,74,982/-	14-03-2024

తేది: 16-మార్చి-2024
ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

Mahindra HOME FINANCE
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రీజనల్ కార్యాలయం: H.No 54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, N.H-5వ రోడ్డు, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MRHFL) నుండి ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం వినియోగించుకున్నారు. రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం పొంది ఉన్నప్పటికీ, గడువు తేదీలు ప్రకారం వడ్డీ మరియు అసలు వాయిదాలు తిరిగి చెల్లించుటలో అనేక తప్పిదములు చేసినారని మేము సూచిస్తున్నాము. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వారిచే జారీచేయబడిన ఎస్సెట్ వర్గీకరణకు సంబంధించిన సూచనల ననుసరించి MRHFL పుస్తకములందు ఈ దిగువ తెలిపిన సంబంధిత తేదీన సదరు ఖాతా నిరర్థక ఆస్తి (NPA) గా పరిగణించటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ -2002 యొక్క 13(2) విభాగం రూలు 3 క్రింద సంక్రమించిన అధికారాలతో MRHFL అధీకృత అధికారి వారు SARFAESI చట్టం-2002 13(2) విభాగం క్రింద ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులును నోటీసులో తెలిపిన బకాయి మొత్తములు తోపాటు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సందర్భానుసారమైన ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములు లోగా చెల్లించవలసినదిగా క్రింది సూచించిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేయటమైనది.

సదరు నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు పంపడమైనది మరియు అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన మూలముగా తెలియచేయటమైనది.

రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా : వడ్లాని రమేష్, D.నెం.73-6-8, శివ శంకర నగర్, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. భీమన రమాదేవి, D.నెం.73-6-8, శివశంకర నగర్, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. గంజికుంట కొండన, D.నెం.73-6-8, శివశంకర నగర్, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. రామాంజనేయులు, D.నెం.73-6-8, శివశంకర నగర్, పటమట, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010.

NPA తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తము	లోన్ మొత్తము
08-01-2024	27-02-2024	రూ. 32,93,036/-	రూ. 32,00,000/-

ఆస్తి యొక్క షెడ్యూల్ : NTR జిల్లా, నున్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, నున్న గ్రామం, విజయవాడ రూరల్ మండలం "A" షెడ్యూల్: (Doc No. 5612/2023, SRO విజయవాడ) R.S.నెం.619/1D ని కలిగి ఉన్న 290 చదరపు గజాల స్థలం విస్తీర్ణంలో ఉన్న సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** TR మోహన్ రావు గారి ఆస్తి (58.0 అడుగులు), **దక్షిణం:** యామలపల్లి సోమశేఖర్ గారి ఆస్తి (45.0 అడుగులు), **పడమర:** హరిజన కాలనీ రోడ్ (58.0 అడుగులు), **ఉత్తరం:** దేవులపల్లి నారాయణరావు గారి ఆస్తి (45.0 అడుగులు)

పైన చెప్పిన పరిస్థితుల దృష్ట్యా, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదావారి హామీదారులకు(ఎక్కడ వర్తిస్తే అక్కడ) ఈ నోటీసు మూలముగా తెలియ చేయునది ఏమనగా పైన తెలిపిన బకాయి మొత్తములు భవిష్యత్తు వడ్డీ తోపాటు మరియు వర్తించు చార్జీలు ఈ ప్రకటన ప్రచురించిన 60 దినములు లోగా చెల్లించవలసినదిగాను మరియు అట్లుచేయనిచో 60 దినముల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 యొక్క 13 (4) విభాగం పరిధిలో మరియు వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత పరచుకునే చర్యలు చేపట్టబడతాయని సూచించటమైనది.

సెక్యూర్డ్ క్రెడిటర్ వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా, సదరు చట్టం 13 (13) విభాగం పరిధిలో రుణగ్రహీత ఈ నోటీసులో తెలిపిన అతని యొక్క సెక్యూర్డ్ ఆస్తులు అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా బదిలీ చేయుటకు వీలులేదని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : విజయవాడ
తేదీ : 16.03.2024
సం /- అధీకృత అధికారి
M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: రాధికా, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్డు, నవ్‌రంగపుర, అహ్మదాబాద్-380009.
శాఖా కార్యాలయం: #76-8-10/1, ఫ్లాట్ నెం. 4, భవాని టవర్స్, స్వాతి థియేటర్ రోడ్డు, యునియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానిపురం, విజయవాడ-520012.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(13) తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.

మీరు, కింద పేర్కొన్న రుణగ్రహీత/ తనఖాదారుకి, కంపెనీ మీకు వ్యతిరేకంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు రిజిస్టర్డ్ పోస్ట్ యాక్ ద్వారా మీకు చట్టంలోని 13(2) కింద నోటీసు పంపబడిందని మీకు తెలియజేస్తున్నాము. రుణగ్రహీతల బకాయిలు అందచేయబడలేదు. అందువవల్ల మీరు నోటీసు తీసుకుని, ఈ పబ్లికేషన్ తేదీ నుండి 60 రోజులలోపు వడ్డీతోపాటు పేర్కొన్న ఖాతాకు వ్యతిరేకంగా పేర్కొన్న బకాయి రుణ మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరుతున్నారు. లేని పక్షంలో చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (4) కింద కంపెనీ మీ పై చర్య తీసుకుంటుంది. పేర్కొన్న సెక్యూరిటీని వడ్డీలు మరియు ఖర్చులతో దాని బకాయిలను గ్రహించడం ద్వారా కంపెనీకి అందుబాటులో ఉన్న మరే ఇతర నివారణకు పక్షపాతం లేకుండా ఈ నోటీసు మీకు అందించబడిందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

క్ర.సం	రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల పేర్లు	లోన్ ఎకౌంట్ నెం	ఎన్‌పిఎ తేది మరియు డిమాండ్ నోటీసు తేదీ	బాకాయి మొత్తం రూ॥ ప్రకారం
1	1. 1. అమృత కంప్యూటర్ ఎంబ్రాయిడరీ మరియు టైలరింగ్ వర్క్, డో.నం.9-10-537/1, 10వ లైన్, శ్యామలా నగర్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. ఇక్కడ కూడా : కొత్త గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, పెద్దపలకలూరు గ్రామం, డో.నం.397, ఎసి. 11.75 సెఁ., ఎఫ్.ఎన్. 23 మరియు 24, మౌర్య ఎంపైర్ ఎన్‌డిఎన్2-198, గుంటూరు-522005. 2. రవి శ్రీలక్ష్మి, డో.నం.9-10-537/1, 10వ లైన్, శ్యామలా నగర్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్. 3. రవి శాంతారావు, డో.నం.9-10-537/1, 10వ లైన్, శ్యామలానగర్, గుంటూరు-522006, ఆంధ్రప్రదేశ్.	25562862	ఎన్‌పిఎ తేది : 02.02.2024 డిమాండ్ నోటీసు తేది : 13.02.2024	రూ॥28,58,217.50/- 09-02-2024 నాటికి భవిష్యత్ మరియు ఒప్పంద వడ్డీ వాస్తవికత వరకు కలిసి యాదృచ్ఛిక ఖర్చులు, ఖర్చు మరియు ఛార్జీలు మొదలైనవి.

సెక్యూర్డ్ అసెట్ వివరణ: సెక్యూరిటీ-1 షెడ్యూల్ : గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలోని గుంటూరు సిటీ, పెద్దపలకలూరు రోడ్డు, పెద్దపలకలూరు గ్రామం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.397, ఎసి. 11-75 సెంట్లు., ఎసి. 1-08 సెంట్లు. **"మౌర్య ఎంపైర్"** అపార్టుమెంట్ నిర్మాణం మరియు సైట్ యొక్క ఆ ఫ్లాట్ నం.23, 24 విస్తీర్ణం 807-4 చ.గ.లు. హద్దులు : (డో.నం.2-198 వద్ద) సరిహద్దుల పరిధిలో సైట్ విస్తీర్ణం 807-4 చ.గ.లు. లేదా 675-06 చ.మీ.లు. మరియు సౌలభ్య హక్కులతో పాటు మరియు ఉపకరణాలు మొదలైనవి., **ఉత్తరం :** ఉప్పు అంకమ్మ మరియు ఇతరులకు చెందిన ఆస్తి 80 అ.లు., **దక్షిణం :** 30 అ.లు. వెడల్పు మున్సిపల్ రోడ్డు 80 అ.లు., **తూర్పు :** పసుమర్తి శాంత కుమారికి చెందిన సైట్ 89-8 అ.లు., **పడమర :** డా.కొండబోలు బసవ పున్నయ్య ఆశ్రమం కు చెందిన ఆస్తి 92 అ.లు.
ఈ సరిహద్దుల సైట్ పరిధి 807-4 చ.గ.లు. లేదా 675-06 చ.మీ.లు. మరియు సౌలభ్య హక్కులతో పాటు ఉపకరణాలు మొదలైనవి.
సెక్యూరిటీలు-2 షెడ్యూల్ : సైట్ అవిభక్త మరియు పేర్కొనబడని వాటా కొలత 40-37 చ.గ.లు. లేదా 33.75 చ.మీ.లు. 'ఎ' షెడ్యూల్ సైట్ మొత్తం విస్తీర్ణం 807-4 చ.గ.లు. తో పాటు పైన పేర్కొన్న సైట్ వాటా కొరకు నిర్మాణం మొత్తంలో కేటాయించబడిన **"మౌర్య ఎంపైర్"** యొక్క ఒకటవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ బేరింగ్ నం.203 తో ప్లింత్ ఏరియా 1050 చ.అ.లు. (కామన్ మరియు కార్ పార్కింగ్ ఏరియాతో సహా) ఉన్న హద్దులు : పేర్కొన్న **"మౌర్య ఎంపైర్"** అనగా.. ఒకటవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నం.203 సరిహద్దులు మరియు అన్నీ సౌలభ్యాలతో పాటు మున్సిపల్ మూల్యాంకనం నం.1113821002066, కరెంటు కనెక్షన్, స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో సహా : **ఉత్తరం :** గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, **దక్షిణం :** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నం.204 మధ్య లిఫ్ట్ మరియు ఓపెన్ టు స్కై, **తూర్పు :** గ్రౌండ్ లో ఓపెన్ ఏరియా, **పడమర :** కామన్ కారిడార్.
పేర్కొన్న "మౌర్య ఎంపైర్" అనగా.. ఒకటవ అంతస్తులో ఉన్న ఒక ఫ్లాట్ నం.203 ఈ సరిహద్దులు మరియు అన్నీ సౌలభ్యాలతో పాటు అన్నీ సాధారణ హక్కులు, మున్సిపల్ మూల్యాంకనం నం.1113821002066, కరెంటు కనెక్షన్, తో పాటు స్టిల్ట్ ఫ్లోర్ లో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపు.

తేది: 16.03.2024 ప్రదేశం: గుంటూరు
సం/-అధీకృత అధికారి హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

Mahindra HOME FINANCE
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రీజనల్ కార్యాలయం: H.No 54-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, N.H-5వ రోడ్డు, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (MRHFL) నుండి ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం వినియోగించుకున్నారు. రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు ఆర్థిక సహాయం పొంది ఉన్నప్పటికీ, గడువు తేదీలు ప్రకారం వడ్డీ మరియు అసలు వాయిదాలు తిరిగి చెల్లించుటలో అనేక తప్పిదములు చేసినారని మేము సూచిస్తున్నాము. నేషనల్ హౌసింగ్ బ్యాంక్ వారిచే జారీచేయబడిన ఎస్సెట్ వర్గీకరణకు సంబంధించిన సూచనల ననుసరించి MRHFL పుస్తకములందు ఈ దిగువ తెలిపిన సంబంధిత తేదీన సదరు ఖాతా నిరర్థక ఆస్తి (NPA) గా పరిగణించటమైనది. సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు-2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ -2002 యొక్క 13(2) విభాగం రూలు 3 క్రింద సంక్రమించిన అధికారాలతో MRHFL అధీకృత అధికారి వారు SARFAESI చట్టం-2002 13(2) విభాగం క్రింద ఈ దిగువ తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులును నోటీసులో తెలిపిన బకాయి మొత్తములు తోపాటు కాంట్రాక్టు రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు సందర్భానుసారమైన ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములు లోగా చెల్లించవలసినదిగా క్రింది సూచించిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేయటమైనది.

సదరు నోటీసులు వారి చివరగా తెలిసిన చిరునామాలకు పంపడమైనది మరియు అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన మూలముగా తెలియచేయటమైనది.

వ.నెం.1, రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా : శ్రీకాంత్ గొట్టెం, డి.నెం.5-92, మాలపల్లి గ్రామం, ల్యాండ్ మార్క్ పద్మా జనరల్ స్టోర్స్ దగ్గర గుంటూరు, అమరావతి, ఆంధ్రప్రదేశ్-522020. శ్రీమతి జ్యోతి గొట్టెం, D.నెం.5-92, మాలపల్లి గ్రామం, ల్యాండ్ మార్క్- పద్మా జనరల్ స్టోర్స్ దగ్గర, గుంటూరు, అమరావతి, ఆంధ్రప్రదేశ్-522020.

NPA తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తము	లోన్ మొత్తము
09-09-2023	09-03-2024	రూ. 4,85,407.76/-	రూ. 5,18,531,.10/-

ఆస్తి యొక్క షెడ్యూల్ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి గ్రామ పంచాయతీ ఏరియా అమరావతి, D.No.251/B, మరియు విస్తీర్ణం 1180 చ.అ. లేదా 83-41 చదరపు గజాలు లేదా 69-74 చదరపు మీటర్ల స్థలంలో RCC ఇల్లు (డోర్ నెం.5-92) సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** విక్రేత మరియు గొట్టం పెదబాబు వదిలిపెట్టిన ఉమ్మడి దారి, **దక్షిణం:** గొట్టం పెదబాబు గారి ఆస్తి, **పడమర:** వనమా బాబు గారి ఆస్తి, **ఉత్తరం:** పంచాయతీ బజార్

వ.నెం.2, రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారు పేరు & చిరునామా : గారపాటి బాల కృష్ణ తుళ్ల తండ్రి పెద్ద మట్టయ్య, ఇంటి నెం.2-33, 113 తాళ్లూరు, ఫిరంగిపురం మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529, గారపాటి పెద్ద మట్టయ్య తుళ్ల తండ్రి సుందరరావు, ఇంటి నెం.2-33, 113 తాళ్లూరు, ఫిరంగిపురం మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529. గారపాటి మరియు రాణి భర్త గారపాటి పెద్ద మట్టయ్య తుళ్ల, ఇంటి నెం.2-33, 113 తాళ్లూరు, ఫిరంగిపురం మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522529.

NPA తేదీ	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి మొత్తము	లోన్ మొత్తము
08-01-2024	09-03-2024	రూ. 3,97,202.58/-	రూ. 5,00,000/-

ఆస్తి యొక్క షెడ్యూల్ : గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రీ జిల్లా, ఫిరంగిపురం సబ్ డిస్ట్రిక్ట్, ఫిరంగిపురం మండలం, 113 తాళ్లూరు గ్రామ పంచాయతీ ఏరియా, 113 తాళ్లూరు గ్రామం, D.నెం: 249/2A, సమీప డోర్ నెం: 2-33, విస్తీర్ణం 96.8 చదరపు గజాలు లేదా 80.94 చ.మీ. లేదా 871.2 చదరపు అడుగులతో RCC 705.25 ఉన్న ఇల్లు సంపూర్ణ ఆస్తి సరిహద్దులు **తూర్పు:** పంచాయతీ బజార్, **దక్షిణం:** పంచాయతీ బజార్, **పడమర:** చింతాబత్తుని రాజేంద్ర గారి స్థలం, **ఉత్తరం:** దాత స్థలం (గారపాటి పెద్ద ముత్తయ్య)

పైన చెప్పిన పరిస్థితుల దృష్ట్యా, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదావారి హామీదారులకు(ఎక్కడ వర్తిస్తే అక్కడ) ఈ నోటీసు మూలముగా తెలియ చేయునది ఏమనగా పైన తెలిపిన బకాయి మొత్తములు భవిష్యత్తు వడ్డీ తోపాటు మరియు వర్తించు చార్జీలు ఈ ప్రకటన ప్రచురించిన 60 దినములు లోగా చెల్లించవలసినదిగాను మరియు అట్లుచేయనిచో 60 దినముల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు-2002 యొక్క 13 (4) విభాగం పరిధిలో మరియు వర్తించే రూల్స్ క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారులు యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత పరచుకునే చర్యలు చేపట్టబడతాయని సూచించటమైనది.

సెక్యూర్డ్ క్రెడిటర్ వారి ముందస్తు లిఖిత అనుమతి లేకుండా, సదరు చట్టం 13 (13) విభాగం పరిధిలో రుణగ్రహీత ఈ నోటీసులో తెలిపిన అతని యొక్క సెక్యూర్డ్ ఆస్తులు అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా బదిలీ చేయుటకు వీలులేదని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : విజయవాడ
తేదీ : 16.03.2024
సం /- అధీకృత అధికారి
M/S. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విమానయానానికి భవిష్యత్

● ఏరోఫాల్కన్ అకాడమీ ప్రారంభంలో లక్ష్మీకాంతరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విమానయాన రంగానికి భవిష్యత్ ఉందని, ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని విజయవాడ ఎయిర్‌పోర్టు డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన జాన్ బెన్‌హర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఏరోఫాల్కన్ ఏవియేషన్ ట్రైనింగ్ అకాడమీని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడలో తొలిసారి ఏవియేషన్ అకాడమీ ప్రారంభం అభినందనీయమని పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారికి వందశాతం ఉపాధి దొరుకుతుందని తెలిపారు. డిమాండ్ ఉన్న రంగమైనప్పటికీ సరైన శిక్షణ లేకపోవడంతో విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తోందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేశామని అకాడమీ డైరెక్టర్ దిలీప్ తెలిపారు. ఏవియేషన్‌కు సంబంధించిన అన్ని రకాలశిక్షణను అందిస్తున్నామని దిలీప్ పేర్కొన్నారు.

ఎన్నికల బాండ్ల కొనుగోళ్లు
ఫార్మా, హెల్త్‌కేర్ @ రూ.900 కోట్లు

న్యూఢిల్లీ : దేశంలోని కనీసం 30 ఫార్మా, హెల్త్‌కేర్ కంపెనీలు రూ.900 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు విరాళంగా అందజేశాయి. వివిధ రాజకీయ పార్టీలకు అందిన రూ.12,155 కోట్ల విరాళాలలో ఈ కంపెనీల వాటా 7.5%. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన ప్రముఖ ఫార్మా, హెల్త్‌కేర్ సంస్థలలో యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ (హైదరాబాద్-రూ.162 కోట్లు), డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీ (రూ.80 కోట్లు), అహ్మదాబాద్‌కు చెందిన టొరెంట్ ఫార్మాస్యూటికల్స్ (రూ.77.5 కోట్లు), హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా (రూ.69.25 కోట్లు), హైదరాబాద్‌కే చెందిన హెటెరో ఫార్మా దాని అనుబంధ సంస్థలు ఉన్నాయి. బయోకాన్ లిమిటెడ్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా కూడా ఆరు కోట్ల రూపాయల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశారు. ఫార్మా పరిశ్రమకు చెందిన సిప్లా కంపెనీ సైతం రూ.39.2 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది.

యశోదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ఆరు దఫాలలో 80 బాండ్లను కొనుగోలు చేసింది. ఒక్క 2022 అక్టోబర్‌లో రూ.80 కోట్ల విలువైన బాండ్లు కొన్నది. హెటెరో ఫార్మా మూడు విడతలుగా బాండ్లు కొనుగోలు చేసింది. దానికి ముందే ఆ కంపెనీపై ఐటి దాడులు జరిగాయి. లెక్క చూపని రూ.550 కోట్ల నగదును అధికారులు కనుగొన్నారు. ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన ఫార్మా కంపెనీల జాబితాలో హైదరాబాద్‌కు చెందిన వ్యాక్సిన్ తయారీ సంస్థలు భారత్ బయోటెక్ (రూ.10 కోట్లు), బయలాజికల్ ఈ (రూ.5 కోట్లు) కూడా ఉన్నాయి. కోవిడ్ వ్యాక్సిన్ల తయారీ కోసం ఈ రెండు కంపెనీలు ప్రభుత్వ అనుమతి పొందిన విషయం తెలిసిందే. ఇక్కడ గమనించాల్సిన విశేషమేమంటే పలు ఫార్మా కంపెనీలు ఒకే రోజు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేశాయి. ఉదాహరణకు 2022 నవంబర్ 10న సిప్లా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, ఇప్కా లేబొరేటరీ కలిపి మొత్తంగా రూ.50 కోట్ల విలువైన బాండ్లను కొన్నాయి. ఆ మరునాడే గ్లెన్‌మార్క్, మాన్‌కైండ్ కంపెనీలు రూ.30 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేశాయి. మూడు రోజుల తర్వాత అంటే నవంబర్ 14న అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్, ఆల్‌కెమ్ లేబొరేటరీస్, పిరమల్ కంపెనీలు రూ.20 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేయడం జరిగింది. 2022 మార్చిలో పన్ను ఎగవేత ఆరోపణలకు సంబంధించిన గ్లెన్‌మార్క్ ఫార్మా, సిప్లా, జైడస్, అరబిందో ఫార్మాపై డిజిజిఐ విచారణ ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పాలకులను ప్రసన్నం చేసుకునేందుకు ఆయా కంపెనీలు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసి విరాళాలు సమర్పించుకున్నాయి.

అనుమతుల కోసం నజరానాలు

● రూ.825 కోట్ల విరాళాలు ● బాండ్ల కొనుగోలులో మైనింగ్, స్టీల్ కంపెనీలు

న్యూఢిల్లీ : ఏ ప్రాజెక్టు నిర్వహించాలన్నా ప్రభుత్వం నుండి అనుమతులు ఊరికే రావు. అంతో ఇంతో సమర్పించుకోవాల్సిందే. దేశంలో పేరెన్నికగన్న మైనింగ్, స్టీల్ కంపెనీలు తమ ప్రాజెక్టులకు అవసరమైన పర్యావరణ అనుమతులు పొందేందుకు ఎన్నికల బాండ్ల పథకాన్ని ఉపయోగించుకున్నాయి. ఈబీలను కొనుగోలు చేసి పాలకులకు నజరానాలు అందజేశాయి. అయినా ఇప్పటికీ కొన్ని కంపెనీలు అనుమతుల కోసం ఎదురు చూస్తూనే ఉన్నాయి.

నిర్మాణ పనుల్లో వేదాంత సంస్థ (ఫైల్)

కేంద్ర ఎన్నికల సంఘం తన అధికారిక వెబ్‌సైట్‌లో బహిర్గతం చేసిన వివరాల ప్రకారం దేశంలోని బడా మైనింగ్, స్టీల్ కంపెనీలు కోట్లాది రూపాయల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశాయి. వేదాంత లిమిటెడ్, రుంగ్తా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, జిందాల్ స్టీల్ అండ్ పవర్ (జేఎస్‌పీఎల్), ఎస్సెల్ మైనింగ్ అండ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఈఎంఐఎల్), డెంపో సంస్థలు కలిపి రూ.825 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేశాయి. ఈ కంపెనీలలో రుంగ్తా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.100 కోట్లు, వేదాంత లిమిటెడ్ రూ.376 కోట్లు, ఈఎంఐఎల్ రూ.224.5 కోట్లు, జేఎస్‌పీఎల్ రూ.123 కోట్లు, డెంపో రూ.1.5 కోట్లు బాండ్ల కొనుగోలు కోసం వెచ్చించాయి.

ఎన్నికలకు ముందే బాండ్లు కొన్న 'వేదాంత'

వేదాంత లిమిటెడ్ మొత్తం రూ.376 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేయగా వాటిలో రూ.98 కోట్ల విలువైన బాండ్లను ఒక్క 2022 జనవరిలోనే కొనుగోలు చేసింది. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, మణిపూర్, గోవా శాసనసభలకు ఎన్నికలు జరగడానికి ముందు వీటిని కొనుగోలు చేయడం గమనార్హం. వేదాంత గ్రూపులోని సెసా గోవా కంపెనీ దేశంలోని అతి పెద్ద ఇనుప ఖనిజపు మైనింగ్ కంపెనీలలో ఒకటి. ఒడిషాలో ఈ కంపెనీకి మైనింగ్ వ్యాపారాలు ఉన్నాయి. వేదాంత గ్రూపుకు ఇనుప ఖనిజం, చమురు-గ్యాస్, రాగి, అల్యూమినియం, ఉక్కు రంగాలలో వ్యాపారాలు ఉన్నాయి.

అనుమతుల కోసం ఎదురు చూపులు

జెఎస్‌పిఎల్ ప్రధానంగా ఛత్తీస్‌గఢ్, ఒడిషా, జార్ఖండ్ రాష్ట్రాలలోని మైనింగ్, విద్యుత్, ఉక్కు రంగాలలో వ్యాపారాలు చేస్తోంది. ఈ కంపెనీ విరాళాలన్నీ 2022 అక్టోబర్, 2023 నవంబర్ మధ్య కాలంలో ఇచ్చినవే. ఇక ఆదిత్య బిర్లా గ్రూపునకు చెందిన ఈఎంఐఎల్ మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో బందర్ డైమండ్ ప్రాజెక్టును చేపట్టింది. 2019-2022 మధ్యకాలంలో ఈ కంపెనీ రూ.224.5 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది. వీటిలో 2019లో రూ.50 కోట్లు, 2020లో రూ.20 కోట్లు, 2021లో రూ.104.5 కోట్లు, 2022లో రూ.50 కోట్ల బాండ్లను కొనుగోలు చేసింది. దేశంలోని అతి పెద్ద బొగ్గు మైనింగ్ కంపెనీలలో ఈఎంఐఎల్ ఒకటి. 2019లో ఈ కంపెనీ బందర్ డైమండ్ ప్రాజెక్ట్ కోసం మైనింగ్ లీజు పొందింది. అయితే స్థానికుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఈ ప్రాజెక్ట్ ప్రారంభం కాలేదు. పర్యావరణ అనుమతుల కోసం కంపెనీ అందజేసిన దరఖాస్తును 2020లో పర్యావరణ మంత్రిత్వ శాఖ తిప్పిపంపింది. ఈ ప్రాజెక్టు పన్నా టైగర్ రిజర్వ్ సమీపంలో ఉండడంతో ముందుగా అటవీ, వన్య ప్రాణులకు సంబంధించిన అనుమతులు పొందాలని సూచించింది. అటవీ అనుమతులకు సంబంధించిన ఈఎంఐఎల్ ప్రతిపాదనలపై మంత్రిత్వ శాఖ అనేక ప్రశ్నలు లేవనెత్తింది.

నోయిడాకు చెందిన జీహెచ్‌సీఎల్ కంపెనీ 2019లో రూ.50 లక్షల విలువ కలిగిన బాండ్లను కొనుగోలు చేసింది. గుజరాత్‌లోని సోడా యాష్ ప్లాంటు, కాప్టివ్ పవర్ ప్లాంటు ఆధునీకరణ నిమిత్తం ఈ కంపెనీ పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసింది. అయితే తాను అడిగిన వివరణలను సమర్పించలేదన్న కారణంతో 2019 నవంబరులో ఈ ప్రాతిపాదనను మంత్రిత్వ శాఖ ఉపసంహరించుకుంది.

నిబంధనల్లో మార్పుల కోసం...

నోయిడాకు చెందిన బల్డోతా గ్రూపునకు చెందిన కంపెనీ ఎంఎస్‌పీఎల్ లిమిటెడ్‌ది కూడా ఇలాంటి కథే. ఇనుప ఖనిజం మైనింగ్ వ్యాపారం నిర్వహిస్తున్న ఈ కంపెనీ 2019 ఏప్రిల్‌లో కోటి రూపాయలు, 2023 ఏప్రిల్‌లో మూడు కోట్ల రూపాయల విలువ కలిగిన ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసింది. తన ఇనుప ఖనిజం మైనింగ్ ప్లాంట్లకు సంబంధించిన నియమ నిబంధనల్లో ఈ కంపెనీ కొన్ని మార్పులు కోరుకున్నది. కంపెనీ కోరిన మార్పులకు పర్యావరణ మంత్రిత్వ శాఖ 2022 ఫిబ్రవరిలో అంగీకారం తెలిపింది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
equitas Equitas Small Finance Bank
(గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడింది)
నమోదిత కార్యాలయం: నం.769, స్పెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-II, అన్నా సలై, చెన్నై-600002.

డిమాండ్ నోటీసు - సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

ఈక్విటాస్ హౌసింగ్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇహెచ్ఎఫ్ఎల్)/ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇఎఫ్ఎల్)/ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఇఎస్ఎఫ్బి) నుండి దిగువ రుణగ్రహీత/లు రుణం పొందినారని ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది. సదరు రుణగ్రహీతలు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు మరియు ఆర్‌బిఐ ద్వారా జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వారి లోన్ ఎకౌంట్‌ను నాన్-పెర్ఫామింగ్ ఎసెట్ గా వర్గీకరించబడింది. రుణగ్రహీత(లు) ద్వారా సదరు తేది నాటికి చెల్లించాల్సిన సెక్యూర్డ్ స్థిరాస్థు/లు, లోన్ మరియు అసాధారణ మొత్తం వివరాలు దిగువన ఇవ్వబడినాయి. రుణగ్రహీత(లు) అదే విధంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు, SARFAESI చట్టం, 2002 యొక్క నిబంధనల క్రింద దిగువ రుణగ్రహీత(లు)కు వ్యతిరేకంగా చర్యలను ప్రారంభించాడు. ఒకవేళ క్రింది రుణగ్రహీత(లు) ఈ నోటీసు ఇచ్చిన 60 (అరవై) రోజులలోపు వారి పేర్లకు ఎదురుగా సూచించిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైతే, SARFAESI చట్టంలోని సెక్షన్ 13 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ మీద ఒకటి లేదా అంతకంటే అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువసంతకందారుడు, ఆస్తి/లు స్వాధీనం చేసుకోవడంతో పాటు అధికారం తీసుకొని/ఏదావిధిగా అమ్మబడును. క్రింద వివరించిన ఆస్తి/లతో ఎలాంటి లావాదేవీలు వ్యవహరించరాదని సాధారణంగా ప్రజలకు సూచిస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(ల) పేరు (శాఖ పేరు)	13(2) నోటీసు తేది క్లయిమ్ మొత్తం	సెక్యూర్డ్ అస్సెట్ వివరణ (స్థిరాస్తి)
1	శాఖ: విజయవాడ Loan. No- SEVJAWD0378948 రుణగ్రహీత: శ్రీ బనాల విజయ సారథి, హామీదారు- శ్రీమతి. బనాల చందన	22-02-2024 & 1014432	గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి పరిధి క్రింద గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, చిర్రావూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొత్తం భాగాలు మరియు పార్శిళ్లు రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ పాత డో.నం. 1-76, కొత్త డో.నం. 25-1-76, ప్రస్తుత మూల్యాంకనం నం. 1143032231, డో.నం.జి5/1ఎ లో కొలత 145-2 చ.గ.లు. లేదా 121.40 చ.మీ.లు. క్రింది విధంగా ఉన్న **సరిహద్దులు : ఉత్తరం :** మొండితోక ఆంటోని ఆస్తి సరిహద్దు, **దక్షిణం:** సర్కార్ రోడ్డు, **తూర్పు :** క్రాకట్ట, గ్రామ పంచాయతీ కాలువ, **పడమర :** బనాల అశోక్ కుమార్ ఆస్తి. **కొలతలు:** గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మంగళగిరి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి వద్ద ఉన్న కొలత 145.2 చ.గ.లు. లేదా 121.40 చ.మీ.లు.

తేది: 16.03.2024
ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
అజిత్‌సింగ్ నగర్ బ్రాంచ్ (13757)
అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015, ఎన్‌టిఆర్ జిల్లా. ఫోన్: 8333047107

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): M/s బ్రాయిలర్ చికెన్ ఫామ్, ప్రొప్రయిటర్: శ్రీ బొప్పన నాగ భార్గవి** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ. 34,59,420.15/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై తొమ్మిది వేల నాలుగు వందల ఇరవై రూపాయలు మరియు పదిహేను పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **27.12.2023 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **14-03-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 14.03.2024 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.34,66,594.15** + వడ్డీ మరియు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
విజయవాడ, కృష్ణాజిల్లా, పటమట సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, పెనమలూరు మండలం, కానూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 120/1, 2, 3, 121/2 తరువాత సబ్ డివిజన్ ఆర్ ఎస్ నెం.121/2A, 270/1,2, 271/1, లే-అవుట్ నెం. 41/84, ఫ్లాట్ నెం. 32 నందు మొత్తం 227.8 చ॥గ॥ ఖాళీ ఇంటి స్థలం. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: వీరపనేని అనంత శ్రీనివాస మూర్తి, పడమర: ప్లాట్ నెం. 15, ఉత్తరం: ప్లాట్ నెం.31. ఈ హద్దులలో 227.8 చ॥గ॥ లేదా 190.47 చ॥మీ॥ ఖాళీ స్థలం అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు.

తేది: 14.03.2024
ప్రదేశం: అజిత్‌సింగ్‌నగర్
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
విజయవాడ శాఖ, డో.నం.27-37-20, సంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలాచారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.

అనుబంధం IV [రూల్ 8(1)]
స్వాధీనత నోటీసు
(స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువసంతకందారు అయిన ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (54 యొక్క 2002) క్రింది మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ తేది **06.10.2023**న డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. పిలువబడిన రుణగ్రహీతలు **శ్రీ.మట్టా ఇమాన్యుయేల్, తండ్రి. మట్టా జాన్ పీటర్ మరియు శ్రీమతి. మట్టా సునీత, భర్త. మట్టా ఇమాన్యుయేల్,** సదరు నోటీసులో చెల్లించడానికి ఉన్న మొత్తం **రూ. 34,58,115.05/- (ముప్పై నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల ఒక వందా పదిహేను రూపాయల ఐదు పైసలు మాత్రమే)** సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సాధారణ ప్రజలకు మరియు రుణగ్రహీతలకు తెలియజేయనది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి దిగువ వివరించిన ఆస్తిని **12.03.2024**న స్వాధీనపరుచుకోవడమైనది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే లావాదేవీలు ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ కు రూ. **34,58,115.05/-** (ముప్పై నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల ఒక వందా పదిహేను రూపాయల ఐదు పైసలు మాత్రమే)**11.03.2024** నాటికి మరియు దానిపై వడ్డీ చెల్లించి జరపాలని తెలియజేయడమైనది.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను ఆహ్వానించడమైనది.

ఆస్తి వివరణ:
(ఎ) తనఖా ఆస్తి : (ఆస్తి యజమాని శ్రీ.మట్టా ఇమాన్యుయేల్, 08.08.2016న ఐడిబిఐ బ్యాంక్‌కు అనుకూలంగా రిజిస్టర్ చేయబడిన వైడ్ డాక్.నం.4127/2016 లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం) తూర్పు : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : మెట్లకేస్, ఓపెన్ టు స్కై మరియు కారిడార్.
కలిసి అన్నీ భవనములు మరియు నిర్మాణాలు మరియు భూమికి జోడించబడిన దేనికైనా వర్తమానం మరియు భవిషత్తు రెండూ శాశ్వతంగా కట్టుబడి ఉంటాయి.

తేది : 16.03.2024
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank
(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate A Government of India Undertaking
మైలవరం బ్రాంచ్ (6302)
మైలవరం, కృష్ణా జిల్లా-521230.
ఫోన్:08659-222225, 8331018962

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత: శ్రీమతి షేక్ సహానా బేగం, తనఖాదారు/హామీదారు: శ్రీ షేక్ సుభాని** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయిసొమ్ము **రూ.4,89,117.31 (అక్షరాల నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల నూట పదిహేడు రూపాయలు మరియు ముప్పై ఒక్క పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది.**29.11.2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **14-03-2024 వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. **14.03.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 5,06,894.31** + వడ్డీ, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:
ఎన్.టి.ఆర్. జిల్లా, మైలవరం మండలం, మైలవరం గ్రామం, మైలవరం సబ్-రిజిస్ట్రీ, ఆర్.ఎస్. నెం. 146/1 నందు 88 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇంటి స్థలంతో అందులోని డోర్ నెం. 3-5 గల ఆర్.సి.సి. బిల్డింగ్. హద్దులు: తూర్పు: షేక్ ఖసీం సాహెబ్, తండ్రి: మస్తాన్ సాహెబ్ యొక్క ఇంటి గోడ, దక్షిణం: గొంది సుబ్బారావు యొక్క స్థలం, పడమర: షేక్ గాలిబ్ సాహెబ్ యొక్క స్థలం, ఉత్తరం: 8 అ॥ వెడల్పు రోడ్డు మరియు షేక్ సిలార్ సాహెబ్ యొక్క స్థలం.

తేది: 14.03.2024, ప్రదేశం: మైలవరం
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Sai Baba Street, Narayan Bhavanam, Dabagardens, Visakhapatnam -530020

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)
R.P.No. 518 of 2023 in OA No. 858 of 2020
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Gudivada, Krishna District
Versus
Sri Polavarapu Janardhan & Others

To
(CDR-1) Sri Polavarapu Janardhan, S/o. Sri Jagadishwar Rao, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga Officers Colony, Vijayawada - 5200008.
(CDR-2) Mrs. Polavarapu Sridevi, W/o. Mr. Polavarapu Janardhan, D.No. 54-20/8-10C, Plot No. 48, Road No. 3, Kanakadurga Officers Colony, Vijayawada - 5200008.
(CDR-3) Mr. Potluri Venkata Appa Rao, S/o. Sri Suryanarayana Rao, D.No. 10/154-H5, 4th Lane, Rajendra Nagar, Gudivada - 521301, Krishna District.

1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM in OA / 858 / 2020** an amount of **Rs. 76,31,784/-** (Rupees Seventy Six Lakhs Thirty One Thousand Seven Hundred Eighty Four only) under loan account bearing No. 014613100016345 along with pendentellite and future interest **@ 10.20% per annum** with quarterly rests from 01.03.2020 till realization and costs has become due against you (Jointly and severally / fully / limited)
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned **on 19/03/2024 at 10.30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay :
a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date : 13/02/2024
(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer

12 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రేణిగుంట రైల్వే స్టేషన్ వద్ద జరిపిన సోదాల్లో తమిళనాడు కడలూరు జిల్లాకు చెందిన శివ ప్రకాశం అనే వ్యక్తి వద్ద 12 కేజీల గంజాయిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని విచారించగా సదరు గంజాయిని ఒరిస్సా రాష్ట్రంకు చెందిన జితేందర్ అనే వ్యక్తి సరఫరా చేస్తున్నాడని, గంజాయి రవాణాతో సంబంధం కలిగిన తమిళనాడు కన్యాకుమారి ప్రాంతాలకు చెందిన రాజేష్ పై కేసు నమోదు చేశామన్నారు. పట్టుబడిన శివ ప్రకాశంను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించామని తిరుపతి ఎస్పి కృష్ణకాంత్ తెలిపారు.

కిక్ బాక్సింగ్ జాతీయ పోటీల్లో దినేష్‌కు కాంస్య పతకం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

కిక్ బాక్సింగ్ జాతీయస్థాయి పోటీల్లో జెఎన్‌టియుజివి తరపున పాల్గొన్న విశాఖ రఘు కళాశాలకు చెందిన కె.దినేష్‌కు కాంస్య పతకం లభించింది. ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు మీరట్‌లో ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా దినేష్‌ను యూనివర్శిటీ విసి కె. వెంకట సుబ్బయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ బయసుమ సత్కరించారు.

ఇ-నామ్‌కు సున్నం..!

- పది లక్షల టన్నులకు 12 మంది కొనుగోలుదారులు
- ముఖ్యమంత్రి సొంత జిల్లా మార్కెట్‌యార్డులో వేలం
- 'అనంత'లో ఇ-నామ్ పద్ధతిలో చీని పంట కొనుగోలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

రైతులకు మేలు చేస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంటల కొనుగోలుకు తీసుకొచ్చిన ఇ-నామ్(జాతీయ వ్యవసాయ మార్కెట్) పద్ధతికి వ్యాపారులు, అధికారులు కలసి సున్నం పెట్టారు. ఆన్‌లైన్‌లో ఎక్కడి నుంచి అయినా పంట కొనడం ద్వారా రైతులకు అద నపు ఆదాయం సమకూరుతుందని ఈ పద్ధతిని 2016లో కేంద్రంలోని బిజెపి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ విధానం వ్యాపారుల పాలిట వరంగా మారిందని చెప్పవచ్చు. గతంలో వేలంలో ఒకరిద్దరు వ్యాపారులైనా పోటీ పడేందుకు అవ కాశం ఉండేది. ఇప్పుడు ఇనామ్ పద్ధతిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు, బయటి వ్యక్తులెవరూ కొనుగోలుకు రాకుండా ఇక్కడున్న వ్యాపారులే మేనేజ్ చేస్తూ రైతులను నిలువునా ముంచేస్తున్నారు. స్థానిక వ్యాపారులు నిర్ణయించేదే ధర అవుతోంది.

పది లక్షల టన్నులకు 12 మంది వ్యాపారులు

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 42,490 హెక్టార్లలో చీనీపంట ఉంది. రాష్ట్రంలోనే అత్యధికంగా దిగుబడి అనంతపురం జిల్లాలోనే వస్తుంది. ఇక్కడ ఏడాదికి సగటున పది లక్షల టన్నుల దిగుబడి చీని పంట వస్తుంది. ఇంత పెద్దఎత్తున పంట వచ్చే ఈ జిల్లాలో ఉన్న చీనీ మార్కెట్ అనంతపురం వ్యవసాయ మార్కెట్ ఒక్కటే. ఇక్కడ చూస్తే కేవలం 12 మంది వ్యాపారులు మాత్రమే మార్కెట్ శాఖ వద్ద రిజిస్టర్ అయ్యి ఉన్నారు. వీరు నిర్ణయించినదే ధరగా అమలు జరుగుతోంది. ఉత్తరాది వ్యాపారులు వచ్చినా నేరుగా కొనుగోలు చేయడానికి వీల్లేని పరిస్థితులున్నాయి. ఈ వ్యాపారుల వద్ద నుంచే కొనుగోలు చేసుకుని వెళ్తుండటం ఆనవాయితీగా మారింది. ఉన్న అతికొద్ది మంది వ్యాపారులు సిండికేట్ అవడంతో వారు నిర్ణయించినదే ధరగా మారుతోంది. కొత్త వ్యాపారులను రప్పించి కొనుగోళ్లు పెంచే విధంగా చూడాల్సిన మార్కెటింగ్ శాఖ మౌనంగా ఉంటూ అది తమ బాధ్యత కాదన్నట్టుగా ఉండటం గమనార్హం.

పనిచేయని సైన్ బోర్డు

ఇనాం పద్ధతిలో వ్యాపారం మొదలయ్యాక దేశంలో ఏ మార్కెట్‌లో చీనీ ధర ఎంతకు పోతోందన్నది ఎప్పటికప్పుడు సైన్‌బోర్డులో డిస్‌ప్లే అవుతూ ఉండాలి. కానీ అనంత మార్కెట్‌లో అలా జరగడం లేదు. గత సీజన్ నుంచి అది పనిచేయకుండా ఉంది. అధికారులు ఈ విషయాన్ని కూడా గుర్తించకపోవడం గమనార్హం. ఈ అంశంపై కార్యదర్శి జయలక్ష్మిని వివరణ కోరగా పనిచేస్తోందని చెప్పారు. పని చేయడం లేదని చెప్పగా ఆమె కింది స్థాయి ఉద్యోగినిని అడిగారు. కింది స్థాయి ఉద్యోగి పనిచేయడం లేదని చెప్పగా తన దృష్టికి తీసుకు రావాలి కదా అని సదరు ఉద్యోగికి చెప్పడం గమనార్హం.

నాలుగు శాతం కమీషన్ అయితే పది శాతం వసూళ్లు..!

వ్యవసాయ మార్కెట్‌లో నాలుగు శాతం మాత్రమే కమీషన్ తీసుకోవాలని నిబంధనలున్నాయి. ఈ నిబంధనలను అధికారుల కళ్లేదుటే యధేచ్ఛగా వ్యాపారులు ఉల్లంఘించి పది శాతం వసూలు చేస్తున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం నాడు రైతులు మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఫయాజ్ బాషా, కార్యదర్శి జయలక్ష్మి దృష్టికి తీసుకెళ్లారు. ఎవరూ ఇప్పటి వరకు ఫిర్యాదు ఇవ్వలేదు కాబట్టి చర్యలు తీసుకోలేదని. ఎవరైనా ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలపడం కొసమెరుపు. ఓవైపు రైతులు తమకు నష్టం జరుగుతోదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నా మార్కెట్‌యార్డు అధికారులు పట్టించుకోకుండా నిబంధనల సాకు చూపడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇక్కడేమో ఇనాం.. పులివెందులలో వేలం..!

అనంతపురం మార్కెట్‌లో ఇనాం పద్ధతి కాకుండా వేలం ద్వారా చీనీ పంట కొనుగోళ్లు చేపట్టాలని రైతులు అడుగుతుంటే... అది ప్రభుత్వ నిర్ణయమని మార్కెటింగ్ శాఖ అధ్యక్షులు ఫయాజ్ బాషా, కార్యదర్శి జయలక్ష్మి చెబుతున్నారు. అయితే ఇందుకు భిన్నంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందుల్లో వేలం పద్ధతిలోనే కొనుగోళ్లు సాగుతున్నాయి. ఇదే విధానాన్ని ఇక్కడా అమలు జరపని రైతులు అడుగుతుంటే మాత్రం నిబంధనలు అంటూ అధికారులు సమాధానం ఇస్తున్నారు. వేలంలో అయితే రైతుకు పంట ఏ ధరకు అమ్ముడుపోతోందన్న విషయం అయినా తెలిసే అవకాశముందని రైతులు చెబుతున్నారు. ఇనాం పద్ధతిలో ఎంతకు అమ్ముడుపోయిందన్న వివరాలు కూడా తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎంపి అవినాష్‌రెడ్డికి నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వైసిపి ఎంపి అవినాష్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అవినాష్‌రెడ్డి ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలంటూ వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి దాఖలు చేసిన పిటిషన్‌ను సిజె ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. అవినాష్‌రెడ్డితోపాటు సిబిఐ, వివేకా కుమార్తె సునీతకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 28కి వాయిదా వేసింది.

ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు & మౌళికసదుపాయాల అభివృద్ధి సంస్థ

మొదటి అంతస్తు, రీజినల్ డ్రగ్స్ స్టోర్స్ బిల్డింగ్, ఎస్ఎంసి కాంపౌండ్, ఎన్‌హెచ్16 సర్వీస్ రోడ్, గునడాలా, విజయవాడ-8, ఫోన్ నం. 08662533455; ఇ-మెయిల్ ఐడి: eeapmsidc.krishnadt@gmail.com

టెండరు ప్రకటన నం. 15/ఇఇ/ఎపిఎంఎస్ఐడిసి డివిజన్/కృష్ణా-డిటి/విజెఎ/డిబి/2023-24, తేది: 14.03.2024

దిగువ రకాల వంటి, ప్రభుత్వ జెనెరల్ ఆసుపత్రి, విజయవాడ లో పనులు యొక్క పన్నెండు (12) నంబర్ల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి, అవి: 1) పాత జిజిహెచ్, విజయవాడ వద్ద ఎన్ఆర్‌సి బిల్డింగ్‌కు అవసరమైన మరమ్మత్తులు (2వ పిలుపు), 2) డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, విజయవాడ వద్ద ఆర్ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయుట మరియు 3) జిజిహెచ్, విజయవాడలో వార్షిక నిర్వహణ& మరమ్మత్తు పనులు (10 పనులు). ఇతర వివరాలను 18.03.2024, ఉ 10:30గం.ల తరువాత నుండి వెబ్‌సైట్: https://tender.apeprocurement.gov.in వద్ద చూడవచ్చును.

సం/- కె. నాగార్జున రావు, బి.టెక్., ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.

DIPR No:2787PP/CL/ADVT/1/1/2021-22

కేంద్ర ప్రభుత్వం, సౌత్‌ఈస్ట్ రీజియన్ వారి సమక్షంలో

కంపెనీల చట్టం, 2013, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30(6) (ఎ) విషయంలో

మరియు

ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, దీని రిజిష్టర్డు ఆఫీసు: **ఇ.నెం.3-28-18/109, ఫ్లాట్ నెం.ఎస్-5, విజేత టవర్స్, 1వ లేన్, రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006** కలిగియున్న విషయంలో

...........పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం"** నుండి **"తెలంగాణ రాష్ట్రానికి"** కంపెనీ దీని రిజిష్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో 26 డిసెంబర్, 2022న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 క్రింద కేంద్ర ప్రభుత్వం వారికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకుగల కారణాలు చూపుతూ అఫిడెవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిష్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డిజిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా బట్వాడా చేయవచ్చును.

ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
రిజిష్టర్డు ఆఫీసు: **ఇ.నెం.3-28-18/109, ఫ్లాట్ నెం.ఎస్-5, విజేత టవర్స్, 1వ లేన్,**
రాజేంద్రనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
ఇన్ఫోషేర్ సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్
సం/-
వి గోపాల క్రిష్ణ
డైరెక్టర్
డిఐఎన్: **02060466**

తేది: 14 మార్చ్, 2024
ప్రదేశం: గుంటూరు

ఏప్రిల్16 నుంచి కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

22న కల్యాణోత్సవం : టిటిడి జెఇఒ వీరబ్రహ్మం

ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న జెఇఒ వీరబ్రహ్మం

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

శ్రీకోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 16 నుంచి నిర్వహించనున్నట్లు టిటిడి జెఇఒ వీరబ్రహ్మం తెలిపారు. శుక్రవారం బ్రహ్మోత్సవ ఏర్పాట్లపై ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్16న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 22న శ్రీ కోదండరాముడి కల్యాణం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికే ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, కల్యాణానికి హాజరయ్యే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. నెల రోజుల ముందే టిటిడి ఈ పనులను ప్రారంభించిందని తెలి పారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీపై సమీక్షించామన్నారు. యాత్రికులందరికీ ముత్యాల తలంబ్రాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయనతో పాటు టిటిడి చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణరెడ్డి, డిప్యూటీ ఇఒలు, నటేష్‌బాబు, ప్రశాంతి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ ఉన్నారు.

చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థిని మృతి

వైద్యుల నిర్లక్ష్యమే అంటూ ఆసుపత్రి ముందు ఆందోళన

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

అనంతపురంలోని శ్రీనివాస న్యూరో ఆసుపత్రిలో ఎ.నారాయణపురం గ్రామానికి చెందిన అంకిత (19) చికిత్స పొందుతూ శుక్రవారం పరిస్థితి విషమించి మృతిచెందారు. అయితే వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువులు ఆసుపత్రి ముందు ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... ఎ.నారాయణపురానికి చెందిన అంకిత మెదడులో గడ్డ ఉందని రెండు రోజుల క్రితం ఆసుపత్రిలో చేరారు. తమ బిడ్డకు రక్తం తక్కువగా ఉందని, రక్తం ఎక్కించే క్రమంలో మృతి చెందిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఆరునెలలుగా చికిత్స కోసం ఆసుపత్రి చుట్టూ తిగురుతూ దాదాపు రూ.8లక్షలకు పైగా ఖర్చు చేశామని మృతురాలి తల్లిదండ్రులు వాపోయారు. అంత ఖర్చు చేసినా అఖరికి తమ కూతురు చనిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే తమ బిడ్డ చనిపోయిందని ఆరోపించారు.

నకిలీ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటిఐలో ఉద్యోగం

- ఫిర్యాదుతో అధికారుల దర్యాప్తు
- ఉద్యోగం నుంచి తొలగింపు

ప్రజాశక్తి-బొబ్బిలి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా బొబ్బిలిలోని ప్రభుత్వ ఐటిఐలో నకిలీ సర్టిఫికేట్‌లతో ఉద్యోగం పొందిన విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లా అధికారుల దర్యాప్తులో నకిలీ సర్టిఫికేట్‌లుగా నిర్ధారణ కావడంతో ఉద్యోగం నుంచి అతనిని టెర్మినేట్ చేశారు. శ్రీకాకుళం జిల్లా సొంపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన మెట్ట సిద్దార్థ్ నకిలీ సర్టిఫికేట్‌లతో ప్రభుత్వ ఐటిఐలో 2021లో ఎటిఒగా ఉద్యోగం సాధించారు. అదే గ్రామానికి చెందిన ఒక యువకుడు నకిలీ సర్టిఫికేట్‌లతో సిద్దార్థ్ ఉద్యోగం పొందినట్లు ఐటిఐ ఉన్నతాధికారులకు, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేశారు. విజయనగరం ఐటిఐ ప్రిన్సిపాల్, విజిలెన్స్ అధికారులు వేర్వేరుగా చేపట్టిన దర్యాప్తులో నకిలీ సర్టిఫికేట్‌లను గుర్తించి ఉద్యోగం నుంచి అతన్ని టెర్మినేట్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్స్ చేశారు. దీంతో ఆయనను టెర్మినెట్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ సర్టిఫికేట్

మెట్ట సిద్దార్థ్ ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ సర్టిఫికేట్ పొందినట్లు అధికారులు గుర్తించారు. శ్రీకాకుళం జిల్లా హరిపురం సిద్ధార్థ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసినట్లు 2010 జూన్‌లో సర్టిఫికేట్ పొందగా, అదే ఏడాది జూలైలో పలాస ప్రభుత్వ ఐటిఐలో ఎలక్ట్రీషియన్ ట్రేడ్ పూర్తి చేసినట్లు సర్టిఫికేట్ పొందారు. ఒకే ఏడాదిలో ఇంటర్, ఐటిఐ పూర్తి చేసినట్లు సర్టిఫికెట్లు ఉండడంతో పాటు ఆంధ్రా యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికేట్ గుర్తించారు.

పోలీసులకు ఫిర్యాదు

నకిలీ సర్టిఫికేట్‌లపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ జివి రమణరావు చెప్పారు. నకిలీ సర్టిఫికేట్‌లపై దర్యాప్తు చేయగా నిర్ధారణ కావడంతో సిద్దార్థ్‌ను ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేసినట్లు ఉన్నతాధికారులు నుంచి ఉత్తర్వులు వచ్చాయని చెప్పారు. ఉన్నతాధికారులు సూచనలతో పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశామని చెప్పారు.

ఇజ్రాయిల్ మళ్లీ కర్కశత్వం

సహాయం కోసం ఎదురుచూస్తున్న వారిపై బాంబుల మోత ● 21 మంది మృతి

గాజా : గాజాపై ఇజ్రాయిల్ సైన్యం దాడులు ఆగడం లేదు. ఆకలి బాధతో ఆహారం కోసం ఎదురుచూస్తున్న వారిపై కొన్ని గంటల వ్యవధిలోనే దారుణంగా దాడులకు పాల్పడింది. గాజాలోని కువైట్ రౌండ్‌ఎబౌట్ అనే ప్రాంతం వద్ద ఆహార పంపిణీ కేంద్రం వద్ద గురువారం ఉదయం ఇజ్రాయిల్ సైన్యం దాడి చేయడంతో పదుల సంఖ్యలో పాలస్తీనీయులు మరణించిన సంఘటన జరిగిన కొన్ని గంటల్లో అదే ప్రాంతంలో మళ్లీ దాడికి పాల్పడింది. గురువారం అర్ధరాత్రి ఈ దాడి జరిగింది. ఆహార సాయం కోసం ఎదురుచూస్తున్న వందలాది మందిపై కాల్పులు జరపడంతో 21 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు.

ఇటీవలి వారాల్లో సాయం కోసం వేచి వున్న సామాన్యులపై దారుణమైన దాడులకు ఇజ్రాయిల్ తెగబడ్డం సాధరణంగా మారింది. దీంతో గాజాలో సాయం అందుకోవడానికి వెళ్లడం కూడా చాలా ప్రమాదకరమైనదిగా మారింది. తాజాగా దాడులు జరిగిన కువైట్ రౌండ్ అబౌట్ ప్రాంతం మృత్యు కుహరంగా మారిందని మీడియా వర్గాలు వ్యాఖ్యానించాయి. ఆహారం కోసం వెళ్ళిన వారిని ఇలా చంపేస్తుంటే ఇంకా గాజాలోకి సహాయ ట్రక్కులు రావడంలో ప్రయోజనం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇజ్రాయిల్ బలగాల ఈ దూకుడు చర్యలతో సహాయ కార్యకర్తల విధులకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఇప్పటివరకు కేవలం ఇలా ఆహార పంపిణీ కేంద్రాలపై జరిగిన దాడుల్లో 400మంది వరకు పాలస్తీనియన్లు మరణించారు.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 4646 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Kati, Hyderabad, rep.by its Sr.Manager(Law)& Authorized Officer, **...Plaintiff**

And

Sri.B.Raja Sreedhar **...Defendant**

To Sri.B.Raja Sreedhar, S/o.Chinnaiah, Aged about 43 Years, Occ: Business, R/o. GMR VCare Hospital, GMR Nagar, Razam, Srikakulam, Andhra Pradesh-532127.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 5,79,951-09ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 27-03-2024. In case of your failure to attend before the Court on 27-03-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,
FLat. No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

7న కృత్రిమ అవయవాల పంపిణీ శిబిరం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

రాజస్థాన్‌లోని ఉదయపూర్‌కు చెందిన 'నారాయణ సేవా సంస్థాన్' ఆధ్వర్యంలో వచ్చే నెల 7న పోర్టు కళావాణి ఆడిటోరియంలో కృత్రిమ అవయవాల కొలతల శిబిరం నిర్వహిస్తున్నట్టు సంస్థాన్ ట్రస్టీ డైరెక్టర్ దేవేంద్ర చౌబీసా తెలిపారు. శుక్రవారం దసపల్లా హోటల్లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ శిబిరంలో దాదాపు 1000 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్లు పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. సంస్థాన్ ప్రజా సంబంధాల అధికారి భగవాన్ ప్రసాద్ గౌర మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా ఈ కృత్రిమ అవయవాలను తయారు చేసి పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. వికలాంగులు తమ ఆధార్ కార్డు, రెండు ఫుల్ సైజు ఫొటోలు, సదరం సర్టిఫికెట్‌ను తీసుకురావాల్సి ఉందన్నారు. రిజిస్ట్రేషన్ నిమిత్తం 7230012630 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బంగారు రాజు, సన్ మూర్తి, ఎంవి.రాజశేఖర్, జగదీష్ పాల్గొన్నారు.

భారత విమానాశ్రయ సంస్థ
(షెడ్యూలు'ఎ' మిని రత్న-క్యాటగరి-1 పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్)
రాజీవ్ గాంధీ భవన్, సర్ఫదార్‌గంజ్ ఎయిర్‌పోర్ట్, న్యూఢిల్లీ-110003.

గేట్ 2024 ద్వారా ఎగ్జిక్యూటివ్స్ నియామకం
(ప్రకటన నం. 02/2024/సిహెచ్‌క్యూ)

ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఎఐ), భారత ప్రభుత్వ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్, మిని రత్న క్యాటెగరి-1 స్టేటస్‌తో ఎఎఐ ఆమోదించి, దేశంలో నేల మరియు గాలి, రెండింటి పై నెలకొల్పుట, ప్రమణాలు పెంచుట, నిర్వహణ మరియు సివిల్ ఎవియేషన్ మౌళిక సదుపాయలను మేనేజ్‌చేయుట బాధ్యతతో ఎంట్రస్ట్‌డ్‌గా పార్లమెంట్ చట్టం ద్వారా నిర్మితమైనది. నేరుగా నియామకం ద్వారా దిగువ పేర్కొన్న ఖాళీలను నింపుట కొరకు రూ.40,000- 1,40,000(ఇ-1) పేస్కేల్ లో ఆర్కిటెక్చర్, ఇంజినీరింగ్-సివిల్, ఇంజినీరింగ్-ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్& ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్ విభాగాలలో జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్టు కొరకు వాలిడ్ గేట్ 2024 స్కోర్ ఉత్తీర్ణులైన సామర్ధ్యం మరియు అర్హతగల అభ్యర్ధుల నుండి మేము దరఖాస్తులును ఆహ్వానిస్తున్నారు.

క్ర. సం.	పోస్టు పేరు	విద్యార్హతలు	గేట్ పేపర్ కోడ్	ఖాళీల మరియు రిజర్వేషన్‌ల సంఖ్య						పిడబ్ల్యుబిడి కొరకు రిజర్వుఅయిన పోస్టు (కలిపి)			
				TOTAL	UR	EWS	OBC (NCL)	SC	ST	A	B	C	D & E
1	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఆర్కిటెక్చర్)	ఆర్కిటెక్చర్‌లో బ్యాచలర్ డిగ్రీ మరియు ఆర్కిటెక్చర్ యొక్క కౌన్సిల్‌తో రిజిస్టరై ఉండవలెను	AR	03	03	00	00	00	00	00	01	00	01
2	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇంజినీరింగ్-సివిల్)	సివిల్ లో ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచెలర్ డిగ్రీ	CE	90	40	06	22	15	07	00	06	02	08
3	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇంజినీరింగ్-ఎలక్ట్రికల్)	ఎలక్ట్రికల్ లో ఇంజినీరింగ్/ టెక్నాలజీలో బ్యాచెలర్ డిగ్రీ	EE	106	52	11	20	16	07	00	08	03	10
4	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఎలక్ట్రానిక్స్)	ఎలక్ట్రానిక్స్‌లో స్పెషలైజేషన్‌తో ఇంజినీరింగ్/టెక్నాలజీ ఇన్ ఎలక్ట్రానిక్స్/ టెలికమ్యూనికేషన్స్/ ఎలక్ట్రికల్‌లో బ్యాచెలర్ డిగ్రీ	EC	278	137	27	61	41	12	00	00	10	00
5	జూనియర్ ఎగ్జిక్యూటివ్ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)	ఇంజినీరింగ్/కంప్యూటర్ సైన్స్‌లో టెక్నికల్/కంప్యూటర్ ఇంజినీరింగ్/ ఐటిఐ/ఎలక్ట్రానిక్స్‌లో బ్యాచెలర్ డిగ్రీ లేదా కంప్యూటర్ అప్లికేషన్ లో మాస్టర్స్ (ఎంసిఏ)	CS	13	08	01	03	01	00	06	00	00	00

అర్హత నియమావళి మరియు దరఖాస్తు ఫారం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కొరకు, దయచేసి దర్శించండి: మా వెబ్‌సైట్ :www.aai.aero- careers - Recruitment మరియు ఇది 02.04.2024 నుండి 01.05.2024 వరకు తెరిచి ఉంటుంది.

ఈ ప్రకటన యొక్క హిందీ మాధ్యం దిగువ పేర్కొన్న వెబ్ లింక్/వెబ్ పేజీ పై అందుబాటులో ఉంటుంది:
https://www.aai.aero/sites/default/files/examdashboard_advertisement/Rectt%20Advt%20%20through%20GATE%202024%20-%20Hindi_0.pdf

AAI/CC/N-08/2023-24
CBC 03111/12/0018/2324
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ఆర్)

గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)

నమోదిత కార్యాలయం : 602, 6వ అంతస్తు, జీరో ఒన్ ఐటి పార్క్, ఎస్ఆర్.నం.79/1, ఘోర్పాడి, ముంధ్వా రోడ్డు, పూణె-411036. శాఖా కార్యాలయం యూనిట్ : 2వ అంతస్తు, ప్లాట్ నం.16, డో.నం.40-6/2-16, సిద్దార్థ పబ్లిక్ స్కూల్ ఎదురు, మొగల్‌రాజపురం, విజయవాడ-520010, ఆంధ్రప్రదేశ్.

ఇ-వేలం - అమ్మకం నోటీసు
సర్ఫేసీ యాక్ట్ క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తి విక్రయం

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ది "యాక్ట్") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ వేలం విక్రయ నోటీసు. దిగువ వివరించిన స్థిరాస్తులు గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడిన పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ 17 నవంబర్, 2023 నుండి గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది) (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది మరియు వాస్తవంలో జి ఇ మనీ హౌసింగ్ ఫైనాన్స్ పబ్లిక్ అన్‌లిమిటెడ్ కంపెనీ తో విలీనం చేయబడింది) (ఇకపై యాక్ట్ ప్రకారం "సెక్యూర్ క్రెడిటార్" గా సూచించబడుతుంది) కి తనఖా పెట్టబడ్డాయని రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ యొక్క రూల్ 8 మరియు 9 తో చదువుతూ యాక్ట్ యొక్క 13(12) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ అధీకృత అధికారి ద్వారా స్వాధీనం చేసుకోవడమైనది. సెక్యూర్డ్ అసెట్స్‌ను 16/04/2024న "ఎక్కడ ఉందో అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏమైనా ఉంది" ప్రాతిపదికన ఇ వేలం ద్వారా విక్రయించబడుతుంది. అమ్మకం యొక్క వివరణాత్మక షరతులు మరియు నియమాల కొరకు ఇ-వేలం ప్లాట్‌ఫారం అందించిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com వద్ద సంప్రదించగలరని సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. దయచేసి జిహెచ్‌ఎఫ్‌ఎల్/సెక్యూర్డ్ క్రెడిటార్స్ అందించిన లింక్ వెబ్‌సైట్ అనగా.. www.grihumhousing.com లో చూడగలరు.

క్ర. సం.	ప్రతిపాదన నం. ఖాతాదారు పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనత స్వభావం (సి)	ఆస్తి వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎండి (ఆర్‌పి 10 శాతం) (ఎఫ్)	ఇఎండి సమర్పణ తేది (జి)	బిడ్ పెంపుదల (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/ఏవైనా కోర్టు కేసులు (కె)
1	Loan No. HM/0219/H/16/100339 తురక చిన్న, తురక ప్రసన్న	నోటీసు తేది : 13/09/2023, రూ.13,23,664.82/- (పదముూడు లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల అరవై నాలుగు రూపాయల ఎనభై రెండు పైసలు మాత్రమే) 13/09/2023 నాటికి చెల్లింపుతో పాటు రియలైజేషన్ వరకు @ 17.31 శాతం వడ్డీ.	భౌతికం	ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు, గోరంట్ల, డో.నం.6-38/2, తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ డో.నం.469/3సి కొలత 975 చ.అ.లు. వై.ఎస్.ఆర్. విగ్రహం, గోరంట్ల, ఆంధ్రప్రదేశ్-522034.	రూ.27,30,000/- (ఇరవై ఏడు లక్షల ముప్పై వేల రూపాయలు మాత్రమే)	రూ.2,73,000/- (రెండు లక్షల డెబ్బై మూడు వేల రూపాయలు మాత్రమే)	15/04/2024, సా.5 గం. కి ముందు	10,000/-	09/04/2024 (11AM – 4PM)	16/04/2024 (11 AM- 2PM)	NIL

ఉద్దేశించిన బిడ్డర్లు/కొనుగోలుదారులు సెక్యూర్డ్ క్రెడిటార్ శాఖ మరియు వేలం ప్రాపర్టీలను సందర్శించి, తన స్వంత విచారణ చేసి, అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా థర్డ్ పార్టీ ఆసక్తులను నిర్ధారించుకోవాలని మరియు బిడ్‌లను సమర్పించే ముందు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/తానే సంతృప్తి చెందాలని సూచించారు. ఆస్తి పన్నులు, విద్యుత్/నీటి బకాయిలు మరియు ఏవైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఏదైనా ఉంటే విజయవంతమైన బిడ్డర్ నిర్ధారించి చెల్లించాల్సిన ఆస్తికి జతచేయబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌తో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ముందుగానే పొందవలసి ఉంటుంది, ఇది వేలం సర్వీస్ (ప్రొవైడర్) సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చిరునామా : ప్లాట్ నం.68, 3వ అంతస్తు, గోర్గావ్, హర్యాణా-122003 నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి. హెల్ప్ లైన్ నం.:7291981124,25,26 సపోర్ట్ ఇ మెయిల్ ఐడి : Support@bankeauctions.com సంప్రదించాల్సిన వ్యక్తి : వినోద్ చౌహాన్, ఇ మెయిల్ ఐడి : delhi@c1india.com సంప్రదించాల్సిన నం.: 9813887931 కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్‌దారు "పూనావల్ల హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్", బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా బయానా (ఇఎండి) మొత్తాన్ని సమర్పించాలి. ఖాతా సంఖ్య-000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్- ICIC0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్- కోల్‌కతా-700001 ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంకులో 15/04/2024న లేదా అంతకు ముందు డ్రా చేయబడింది మరియు https://www.bankeauctions.com వద్ద తమ పేరు నమోదు చేయించుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సర్వీస్ సర్వీస్ ప్రొవైడర్ నుండి ఇ వేలం శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్న తర్వాత, కొనుగోలుదారు/బిడ్‌దారు కింది పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ మెయిల్ పంపి స్వీయ-ధృవీకరించిన హార్డ్ కాపీని పొందవలసి ఉంటుంది చిరునామా- 2వ అంతస్తు, "సత్యవాణి హైట్స్", 12/1 అరండల్‌పేట, డో.నం.31-12-1020, గుంటూరు-522002, ఆంధ్రప్రదేశ్, మొబైల్ నెం. +91 9567626050 ఇ-మెయిల్ rahul.r1 @grihumhousing.com

తదుపరి వివరాలు షరతులు మరియు నిబంధనల కొరకు దయచేసి https://www.bankeauctions.com & www.grihumhousing.com ఇ వేలంలో భాగం అయ్యేందుకు సందర్శించండి.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/సహ రుణగ్రహీత/తనఖాదారు(లు)/హామీదారు(లు)కు 30 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.

తేది: 16.03.2024, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి, గృహం హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

విరాళాలా? అవినీతి విష వలయాలా?

- ఐటి, ఇడి దాడులు..తరువాత బాండ్ల కొనుగోళ్లు.. బిజెపికి విరాళాలు
- 18 కంపెనీల నుంచే 2,010 కోట్లు!
- 200 కోట్లు లాభమొచ్చిన ఫ్యూచర్ గేమింగ్ విరాళం 1300 కోట్లు!

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల కొనుగోళ్ల వివరాలను పరిశీలిస్తే... అవినీతి విషవలయాలను తలపిస్తున్నాయి. వీటన్నింటిలోనూ ఉమ్మడి అంశం ఒకటుంది. అధికంగా విరాళాలు ఇచ్చిన జాబితాలో వున్న పలు కంపెనీలు గత ఐదేళ్లలో ఏదో ఒక సమయంలో అటు ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులనో లేదా ఇటు ఆదాయపన్ను సోదాలనో ఎదుర్కొన్నాయన్నది ఆసక్తి రేపే అంశం. కొన్ని కేసుల్లో అయితే, ఇటువంటి దాడులు జరిగిన రోజుల వ్యవధిలోనే ఈ సంస్థలు పెద్ద సంఖ్యలో బాండ్లను కొనుగోలు చేశాయి.

ఎన్నికల బాండ్ల ద్వారా రాజకీయ పార్టీలకు పెద్ద మొత్తంలో విరాళాలు అందజేసింది ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ పిఆర్. మూడేళ్లలో రూ.200కోట్ల మేరకు నికర లాభాలను ఆర్జించిన కంపెనీ ఎన్నికల బాండ్ల ద్వారా ఏకంగా రూ.1368 కోట్ల మేరకు విరాళాలను అందజేయడం విశేషం. 2023 మే లో చెన్నైలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్ నివాసంలో ఇడి సోదాలు నిర్వహించింది. పిఎంఎల్ఎ నిబంధనల కింద కోయంబత్తూరులోని కంపెనీ సముదాయంలోనూ దాడులు చేసింది. అంతకు ఏడాది ముందు అంటే 2022 ఏప్రిల్ 2న ఈ కంపెనీ, దాని అనుబంధ సంస్థలపై నమోదైన లాటరీ కుంభకోణం కేసులో రూ.410 కోట్ల విలువైన చరాస్తులను ఇడి జప్తు చేసింది. ఆ తర్వాత ఐదు రోజులకే అంటే ఏప్రిల్ 7న కంపెనీ వంద కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది. ఒకే రోజు జరిగిన అతిపెద్ద లావాదేవీ అదే. మొత్తంగా రూ.1368 కోట్లు అందచేస్తే, అందులో 50శాతం నిధులు ఇడి సోదాలకు ముందు, మరో 50శాతం సోదాల తర్వాత అందచేసింది.

ఇదే బాటలో వెళ్ళిన ఇతర కంపెనీలు కెవెంటర్ ఫుడ్ పార్క్ ఇన్‌ఫ్రా లిమిటెడ్, ఎంకెజె ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, మదన్‌లాల్ లిమిటెడ్. ఈ మూడు సంస్థలు కూడా కోల్‌కతాలో ఒక అడ్రస్‌తో రిజిస్టర్ అయ్యాయి. మూడు కంపెనీలకు ఒక ఉమ్మడి డైరెక్టర్ కూడా వున్నారు. ఆయనే సిద్దార్థ గుప్తా. కానీ ఆ మూడు కంపెనీలు వేర్వేరు సంవత్సరాల్లో ఏర్పాటయ్యాయి. 1982లో ఎంకెజె ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటవగా, 1983లో మదన్‌లాల్, 2010లో కెవెంటర్ ఫుడ్ పార్క్ ఏర్పాటయ్యాయి. ఈ మూడు కంపెనీలు కలిసి రూ.573 కోట్లు విరాళమిచ్చాయి. కొనుగోళ్లన్నింటినీ కలిపి చూసినట్లైతే, ఇది మూడవ అతిపెద్ద మొత్తంగా వుంది. ఈ రూ.573 కోట్లలో రూ.195 కోట్ల విలువైన బాండ్లను కెవెంటర్ కొనుగోలు చేసింది. అది కూడా 2019 ఏప్రిల్ మే మాసాల మధ్య మూడు దఫాలుగా కొనుగోలు జరిపింది. మదన్‌లాల్ లిమిటెడ్ 2019 మే 8-10 తేదీల మధ్య రూ.185కోట్ల విలువైన బాండ్లను కొంది.

మెట్రో డెయిరీలో తనకున్న వాటాను రాష్ట్ర ప్రభుత్వం కెవెంటర్ ఆగ్రోకు 2017లో విక్రయించడంతో పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ శాఖ చీఫ్ ఆదిర్ రంజన్ చౌదరి పిల్ వేశారు. ఆ నేపథ్యంలో మదన్‌లాల్, ఎంకెజె ఎంటర్‌ప్రైజెస్‌లతో కలిసి ఇ మెయిల్ డొమైన్ పంచుకుంటున్న కెవెంటర్ ఆగ్రో కంపెనీ వివాదంలో చిక్కుకుంది. 2017లో రూ.85కోట్లకు మెట్రో డెయిరీలోని 47శాతం వాటాలను కెవెంటర్ ఆగ్రోకు బెంగాల్ ప్రభుత్వం విక్రయించింది. అదే ఏడాది, సింగపూర్‌కి చెందిన ప్రైవేట్ సంస్థ కెవెంటర్ ఆగ్రోలో 15శాతం వాటాలను రూ,170కోట్లకు కొనుగోలు చేసింది. ప్రస్తుతం మయాంక్ జలన్ కెవెంటర్ ఆగ్రో మేనేజింగ్ డైరెక్టర్‌గా, మెట్రో డెయిలీ డైరెక్టర్‌గా వున్నారు. మెట్రోడెయిరీలో ప్రభుత్వ వాటాలను విక్రయించడంపై ఇడి 2019లో దర్యాప్తు చేపట్టింది. మెగ్రో డెయిరీ వాటాలను విక్రయించిన 2017లో అప్పటి రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శిగా వున్న హెచ్.కె.ద్వివేదితో సహ పలువురు ప్రభుత్వ అధికారులకు సమన్లు జారీ చేసింది.

ఫిబ్రవరిలోనే చెప్పిన ఆన్‌లైన్ వెబ్‌సైట్లు న్యూస్ లాండ్రీ, ది న్యూస్ మినిట్

కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి దాడులను, చర్యలను ఎదుర్కొన్న తర్వాత 30 కంపెనీలు బిజెపికి రూ.355 కోట్లను విరాళాలుగా అందజేశాయని ఫిబ్రవరిలో ఆన్‌లైన్ వార్తా వెబ్‌సైట్లైన న్యూస్‌లాండ్రీ, ది న్యూస్ మినిట్ పేర్కొన్నాయి. కానీ మరో 11 కంపెనీలు కూడా పాలక పార్టీకి రూ.62.3కోట్లు విరాళమిచ్చి ఇదే బాటలో పయనించినట్లు మూడు రోజుల క్రితం వెల్లడైంది.

అంటే మొత్తంగా 41 కంపెనీలకు గానూ 18 కంపెనీలు గత రాత్రి ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల బాండ్ల కొనుగోలుదారుల జాబితాలో వున్నాయి. ఈ 18 కంపెనీలు ఏకంగా దాదాపు రూ.2,010.5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేశాయి. అంటే గతంలో 41 కంపెనీలు బాండ్ల రూపంలో అందజేసిన విరాళాల మొత్తం కన్నా ఐదు రెట్లు ఎక్కువ. వాటిలో కొన్ని సంస్థల వివరాలిలా ఉన్నాయి.



తదనంతర కాలంలో కూడా అంటే 2020 జూన్‌లో, 2021 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సమన్లు జారీ అయ్యాయి. ఈ దర్యాప్తుతో సంబంధమున్న కెవెంటర్ ఆగ్రో లిమిటెడ్ కార్యాలయంలో కూడా 2021 ఫిబ్రవరిలో ఇడి అధికారులు సోదాలు నిర్వహించారు. అదిర్ రంజన్ చౌదరి వేసిన పిల్‌ను 2022 జూన్‌లో కలకత్తా హైకోర్టు కొట్టివేయడంతో దర్యాప్తు వేగం తగ్గింది. కలకత్తా హైకోర్టు ఆదేశాలను 2022 సెప్టెంబరులో సుప్రీం కోర్టు సమర్థించింది.

హైదరాబాద్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి గ్రూపు పలు దఫాలుగా రూ.162 కోట్లను విరాళంగా ఇచ్చింది. 2021 అక్టోబరు నుండి 2023 అక్టోబరు మధ్య కాలంలో ఈ మొత్తాలు అందాయి. 2020 డిసెంబరులో ఆదాయపన్ను శాఖ అధికారులు ఈ గ్రూపు కార్యాలయాలపై దాడులు చేశారు.

ఢిల్లీ ప్రభుత్వం రద్దు చేసిన లిక్కర్ పాలసీలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ అరబిందో ఫార్మా డైరెక్టర్ శరత్ రెడ్డిని 2022 నవంబరు 10న ఇడి అరెస్టు చేసింది. అరెస్టయిన ఐదు రోజుల తర్వాత అంటే నవంబరు 15న కంపెనీ రూ.5 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఏడాది తర్వాత అంటే 2023 నవంబరులో రూ.25 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. మొత్తంగా 2021 ఏప్రిల్, 2023 నవంబరు మధ్య కాలంలో పలు దఫాలుగా రూ.52 కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేశారు. అందులో రూ.30 కోట్ల బాండ్లు రెడ్డిని అరెస్టు చేసిన తర్వాత కొన్నవే.

2023 డిసెంబరు 18న కడప శివార్లలోని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలో షిర్డి సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీ సముదాయంలో ఐటి దాడులు నిర్వహించారు. అదే సమయంలో హైదరాబాద్ కార్యాలయంలో, ఉన్నతాధికారుల నివాసాల్లో కూడా దాడులు జరిగాయి. 2024 జనవరి 11న కంపెనీ రూ.40కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది. రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ సంస్థ అయిన కల్పతరు ప్రాజెక్ట్స్ అంతర్జాతీయ కార్యాలయాలు, ఆ కంపెనీ కి చెందిన కొంతమంది డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లకు చెందిన నివాసాల్లో 2023 ఆగస్టులో ఐటి సోదాలు జరిగాయి. 2023 ఏప్రిల్, అక్టోబరు మధ్య రూ.25.5 కోట్ల విలువైన బాండ్ల ను కంపెనీ కొనుగోలు చేసింది.

ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్

ముంబయికి చెందిన ఈ కంపెనీ దాని అనుబంధ సంస్థలు కలిపి 2014 నుండి 2023 వరకు రూ.84 కోట్లను బిజెపికి విరాళంగా అందజేశాయి. గత రాత్రి ఎన్నికల కమిషన్ అందజేసిన డేటా ప్రకారం ఐఆర్‌బి-మోడరల్ రోడ్ మేకర్స్, ఐఆర్‌బి ఎంపి ఎక్స్‌ప్రెస్‌వే, ఐడియల్ రోడ్ బిల్డర్స్ - కలిపి ఇచ్చిన రూ.84 కోట్లలో మోడరల్ రోడ్ మేకర్స్ రూ.53 కోట్లను, ఐఆర్‌బి ఎంపి ఎక్స్‌ప్రెస్ వే రూ.25 కోట్లను, ఐడియల్ కంపెనీ రూ.6కోట్లను అందజేశాయి.

రామ్‌కో సిమెంట్స్

తమిళనాడుకు చెందిన ప్రధాన సిమెంట్ తయారీ గ్రూపు అయిన రామ్‌కో సిమెంట్స్ 2022 అక్టోబరు 10 నుండి, 2023 నవంబరు 15 మధ్య రూ.54కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది.

సోమ్ డిస్టిలరీస్

దాడి జరిగిన వెంటనే విరాళమిచ్చిన కంపెనీల్లో మధ్యప్రదేశ్‌కి చెందిన సోమ్ డిస్టిలరీస్ ఒకటి. అరెస్టయిన తన ప్రమోటర్లను విడుదలైన పది రోజుల్లో రూ.3కోట్లు విరాళంగా ఇచ్చింది.

కెజెఎస్ గ్రూపు

మధ్యప్రదేశ్‌కి చెందిన కెజెఎస్ సిమెంట్స్ 2019 ఏప్రిల్ 20, 2019 మే 9 మధ్య రూ.14కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది.

హెటెరో గ్రూపు

హైదరాబాద్‌కి చెందిన హెటెరో గ్రూపు ఒక ఫార్మస్యూటికల్ సంస్థ. బిఆర్ఎస్‌కి చెందిన రాజ్యసభ సభ్యుడు, సంపన్నుడైన ఎంపి అయిన పార్థసారథి రెడ్డి సారథ్యంలో ఇది నడుస్తోంది. మొదట వెబ్‌సైట్లు విడుదల చేసిన 30 కంపెనీల జాబితాలో ఇది వుంది. మూడు కంపెనీలతో కూడిన ఈ గ్రూపు 2022 ఏప్రిల్ 7 నుండి 2023 అక్టోబరు 12 మధ్యలో రూ.60కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది.

ఐఎల్ఎఫ్ఎస్ టెక్నాలజీ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్‌కి చెందిన ఇన్వెస్ట్‌మెంట్ ప్లాట్‌ఫారమ్ అయిన ఈ కంపెనీ 2023 ఏప్రిల్ 10న రూ.5 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. 2019 మే లో కూడా బిజెపికి రూ.5కోట్లు విరాళమిచ్చింది.

ఎస్‌పిఎంఎల్ ఓం, మెటల్ జెవి

ఓం కొఠారి గ్రూపునకు చెందిన ఈ కంపెనీకి జల విద్యుత్, రియల్ ఎస్టేట్, ఆటో డీలర్‌షిప్‌లు, హోటళ్ళు, వినోద కేంద్రాల్లో వ్యాపారాలు వున్నాయి. 2020 జులో ఐటి దాడులవగానే రూ.5కోట్లు విరాళంగా ఇచ్చింది. తిరిగి 2021లో అక్టోబరు 4న మరో రూ.5కోట్లు విలువైన బాండ్లను కొంది.

రూ.140 కోట్ల బాండ్లు కొనుగోలు చేసిన మేఘా

హైదరాబాదుకు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఇఐఎల్) గత సంవత్సరం ఏప్రిల్ 11న రూ.140 కోట్ల విలువైన ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసింది. దానికి నెల రోజుల ముందే ఆ కంపెనీకి రూ.14,400 కోట్ల విలువైన థానే-బొరివాలీ జంట టన్నెల్ ప్రాజెక్ట్ టెండర్ దక్కడం గమనార్హం. మొత్తంమీద ఈ కంపెనీ అత్యధిక విలువ కలిగిన బాండ్లను (రూ.821 కోట్లు) కొనుగోలు చేసిందని ఎన్నికల కమిషన్ వెల్లడించిన వివరాలను బట్టి తెలుస్తోంది. టన్నెల్ ప్రాజెక్టు కోసం ఎంఈఐఎల్ కంపెనీ ఒక్కటే టెండర్ దాఖలు చేసింది. టన్నెల్ నిర్మాణం కోసం ఎల్ అండ్ టీ సంస్థ దాఖలు చేసిన బిడ్లు తిరస్కరణకు గురయ్యాయి. దీనిపై ఆ సంస్థ బాంబే హైకోర్టును ఆశ్రయించినా ప్రయోజనం కలగలేదు.

రూ.55కోట్లు విరాళమిచ్చిన నవయుగ

దేశంలో పోలవరం, ఉత్తరాఖండ్‌లో సిల్క్యారా సొరంగం సహా పలు ప్రాజెక్టుల పనులు చేపట్టిన నవయుగ ఇంజనీరింగ్ కంపెనీ రూ.55కోట్ల విలువైన బాండ్లను కొనుగోలు చేసింది. ఈ కంపెనీ ఆదాయపన్ను నిబంధనలు ఉల్లంఘించిందని, మనీ లాండరింగ్‌కు పాల్పడిందని ఆరోపిస్తూ 20మంది సభ్యుల ఐటి అధికారుల బృందం దాడులు జరిపింది. 2018 అక్టోబరులో కంపెనీ మొదటిసారిగా ఐటి దాడులను ఎదుర్కొంది. ఆ తర్వాత ఆరు మాసాలకే రూ.30కోట్ల విలువైన బాండ్లను మొదటిసారిగా కొనుగోలు చేసింది.

2019లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారింది. దీంతో ఆ ఏడాది అక్టోబరు 22న కంపెనీ మూడు ఎదురుదెబ్బలు ఎదుర్కొంది.

2017లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నవయుగకు పోలవరం ప్రాజెక్టు కాంట్రాక్టు వచ్చింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నవయుగ నుండి ఆ ప్రాజెక్టు చేజారిపోయింది. ఈ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూడా 2019 అక్టోబరు 22న సమర్ధించింది. అదే సమయంలో అంటే అక్టోబరు 10న నవయుగ రూ.15కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణపట్నం పోర్టు టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నవయుగ గ్రూపునకు వెళ్లింది. దీనిపై కన్నేసిన అదానీ గ్రూపు 2021లో దాన్ని స్వాధీనం చేసుకుంది. ఆ తరువాత 2022 అక్టోబరు 10న నవయుగ మళ్లీ రూ.10కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేసింది.

ఎన్నికల బాండ్లతో భారీ దోపిడీ

- బిజెపిని శిక్షించాల్సిందే: సీతారాం ఏచూరి

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్లు అనే పేరుతో భారీ దోపిడీ జరిగిందని, ఇందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం రాజకీయ అవినీతి, దోపిడీ, మనీలాండరింగ్ కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తుందని, ఎన్నికల బాండ్ల చుట్టూ ఈ మూడు రకాల అవినీతి జరిగిందని విమర్శించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక వీడియో సందేశంలో ఏచూరి ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నికల బాండ్లు అంతా నిర్లక్ష్యపు దోపిడీ. వచ్చే ఎన్నికల్లో బిజెపికి శిక్ష పడాల్సిందే' అని ఆయన అన్నారు. 'రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసే యంత్రాంగమే ఎన్నికల బాండ్. ఈ కారణంగానే ఎన్నిక బాండ్లకు వ్యతిరేకంగా సిపిఎం గళం విప్పింది' అని ఆయన గుర్తు చేశారు. సిపిఎం నిర్ణయం సరైనదేనని సుప్రీంకోర్టు తీర్పు రుజువు చేసిందని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. ఎన్నికల బాండ్లపై పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీంకోర్టు ఆదేశించిందని, ఒక్కో బాండ్‌కు లెండెన్ నంబర్ ఇవ్వాలని స్పష్టం చేసిందని సీతారాం ఏచూరి తెలిపారు.

ఇది బిజెపి అవినీతి చిట్టా : కాంగ్రెస్


జైరాం రమేష్

న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్స్ డేటా బిజెపి "అవినీతి వ్యూహాలను" బహిర్గతం చేసిందని కాంగ్రెస్ విమర్శించింది. షెల్ కంపెనీల ద్వారా మనీలాండరింగ్ చేసే కంపెనీల రక్షణ కోసం, కిక్‌బ్యాక్‌లు చేయడం వంటి క్విడ్ ప్రోకో విధానాలను బిజెపి అమలు చేస్తుందని పేర్కొంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ శుక్రవారం మాట్లాడుతూ యూనిక్ బాండ్ ఐడి నంబర్లను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎలక్టోరల్ బాండ్స్ పొందడంలో బిజెపి నాలుగు అవినీతి వ్యూహాలను అమలు చేసిందని రమేష్ పేర్కొన్నారు. అందులో ఒకటి క్విడ్ ప్రోకో ఎలక్టోరల్ బాండ్‌లను విరాళంగా ఇచ్చిన కంపెనీలు, ఆ తర్వాత ప్రభుత్వం నుండి భారీ ప్రయోజనాలను పొందిన సందర్భాలు చాలా ఉన్నాయి. మేఘా ఇంజనీరింగ్ ఇన్‌ఫ్రా రూ.800 కోట్లకు పైగా ఎన్నికల బాండ్లు ఇచ్చింది. ఏప్రిల్ 2023లో వారు రూ. 140 కోట్లు విరాళంగా ఇచ్చారు. నెల రోజుల తరువాత వారికి రూ.14,400 కోట్ల థానే-బోరివలి ట్విన్ టన్నెల్ ప్రాజెక్ట్‌ను బిజెపి ప్రభుత్వం అప్పగించిందని ఆయన ఆరోపించారు. జిందాల్ స్టీల్ అండ్ పవర్ (2022, అక్టోబర్ 7న) రూ.25 కోట్ల బాండ్లను అందించగా, కేవలం మూడు రోజుల తర్వాత (2022, అక్టోబర్ 10న) గారే పాల్మా బొగ్గు గనిని పొందారని రమేష్ పేర్కొన్నారు.

హఫ్తా వసూలీ అనేది బిజెపి మరో అవినీతి వ్యూహమని తెలిపారు. కంపెనీలపై ఈడీ/సిబిఐ/ఐటి దాడుల చేసి, వాటి నుండి కంపెనీల రక్షణ కోసం విరాళాలు కోరడమే హఫ్తా వసూలీ అని పేర్కొన్నారు. ఇలా మొదటి 30 మంది దాతలలో కనీసం 14 మంది దాడి చేయబడ్డారని రమేష్ ఆరోపించారు.

ఫ్యూచర్ గేమింగ్, హెూటల్స్ రూ. 1200 కోట్లకు పైగా విరాళం అందించిందని, ఇది ఇప్పటివరకు ఉన్న డేటాలో అతిపెద్ద దాతగా నిలిచిందన్నారు. 2022, ఏప్రిల్ 2న ఈడీ దాడులు చేస్తే, 5 రోజుల తరువాత(ఏప్రిల్ 7న) రూ. 100 కోట్ల ఎలక్టోరల్ బాండ్లను విరాళంగా బిజెపికి ఇచ్చారని రమేష్ పేర్కొన్నారు.

2023 డిసెంబర్‌లో షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్‌పై ఐటీ శాఖ దాడులు చేసి, 2024 జనవరిలో ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ.40 కోట్లు విరాళంగా ఇచ్చిందని రమేష్ పేర్కొన్నారు. హెటెరో ఫార్మా, యశోద హాస్పిటల్ వంటి అనేక కంపెనీలు ఎలక్టోరల్ బాండ్ల ద్వారా విరాళాలు ఇచ్చాయని కాంగ్రెస్ నేత రమేష్ పేర్కొన్నారు.

దేశంలోనే అతిపెద్ద కుంభకోణం : సంజయ్ రౌత్

సంజయ్ రౌత్

ముంబై : ఎలక్టోరల్ బాండ్ల వల్ల బిజెపి కోట్లాది రూపాయల్ని వెనుకేసుకుందని, ఇది దేశంలోనే అతి పెద్ద కుంభకోణం అని శివసేన (యుబిటి) నేత సంజయ్ రౌత్ తీవ్రంగా విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంపై సంజయ్‌రౌత్ శుక్రవారం మాట్లాడుతూ.. 'గేమింగ్ అండ్ గ్యాంబ్లింగ్ కంపెనీలు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేస్తాయి. ఆ నిధులను నేరుగా బిజెపి ఖాతాల్లోకి పంపిస్తాయి. మేఘా ఇంజనీరింగ్ కంపెనీ అనేక కాంట్రాక్టులను పొందిన ఫలితంగా లక్షల ఎలక్టోరల్ బాండ్‌లను కొనుగోలు చేసింది. ఈ నిధులను నేరుగా బిజెపి బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తోంది. ఎలక్టోరల్ బాండ్లలో డబ్బును కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు బదిలీ చేసిన ఇలాంటి కంపెనీలు చాలా ఉన్నాయి. ఇది దేశంలోనే అతిపెద్ద కుంభకోణం' అని అన్నారు.

మనోజ్ ఝా

ఆర్‌జెడి ఎంపి మనోజ్ ఝా మాట్లాడుతూ 'మొదట ఇడి దాడి చేస్తుంది. కొన్ని గంటల తర్వాత ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేస్తారు. ఇడి దాడులకు, ఎలక్టోరల్ బాండ్లకు మధ్య ఉన్న లింక్‌ని గమనించాలి. ఇది ప్రజలకు ఈరోజు ఒక సాక్ష్యంగా నిలుస్తుంది. అయితే దీని గురించి అందరికీ ముందే తెలుసు.' అని మనోజ్ ఝా అన్నారు.


కపిల్ సిబాల్

రాజ్యసభ ఎంపి కపిల్ సిబాల్ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం, ఇడి, సిబిఐ దర్యాప్తు సంస్థలు నిద్రపోతున్నాయి. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఇదే జరిగితే చర్యలు తీసుకునేవారు. కానీ వారు ప్రస్తుతం నిద్రమాత్రలు ఎక్కువమోతాదులో వేసుకుని నిద్రపోతున్నారు. ఇక్కడ ఒక విషయం ప్రస్తావించాలి. గతంలో మోడీ స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తీసుకొచ్చి దేశ ప్రజల ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు జమ చేస్తానని హామీ ఇచ్చారు. ఆ డబ్బును ప్రజల ఖాతాల్లోకి కాకుండా.. వారి ఖాతాల్లోకి మార్చుకున్నారని దీన్నిబట్టి తెలుస్తోంది.' అని కపిల్ సిబాల్ అన్నారు. 'ఎలక్టోరల్ బాండ్లపై ఏ దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేయవు అని నా అభిప్రాయం. ఇప్పుడు వారేం చేస్తారు? వారు ఏ చర్య తీసుకుంటారో నిర్ణయించే బాధ్యత కోర్టుపై ఉంది.' అని సిబాల్ అన్నారు.

సముద్రగర్భ కేబుల్స్ విఫలం

- ఆఫ్రికా దేశాల్లో ఇంటర్నెట్‌కు అంతరాయం

అబుజా (నైజీరియా) : సముద్రగర్భంలోని అనేక టెలికమ్యూనికేషన్ కేబుల్స్ విఫలం కావడంతో ఆఫ్రికా దేశాల్లో ఇంటర్నెట్ సేవలకు గురు, శుక్రవారాల్లో అంతరాయం కలిగింది. ఈ విషయాన్ని నెట్‌వర్క్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ వాచ్ గ్రూపులు తెలిపాయి. ఆఫ్రికాలో ప్రముఖ నెట్‌వర్క్ ప్రొవైడర్లలో ఒకటైన ఎంటిఎన్ ఒక ప్రకటనలో 'సముద్ర గర్భ కేబుల్స్ విఫలం కావడంతో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలుగుతోంది. ప్రత్యామ్నాయ నెట్‌వర్క్ మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను రీరూట్ చేయడానికి చర్యలు చురుగ్గా కొనసాగుతున్నాయి' అని తెలిపింది. ఈ వైఫల్యానికి కారణాన్ని ఇంకా ఖచ్చితంగా గుర్తించలేదు. ఇటీవల కాలంలో ఆఫ్రికాలో సముద్ర గర్భ కేబుల్స్ విఫలం చెందడం తరుచూ జరుగుతోందని, తాజా వైఫల్యం అతి పెద్దదని నెట్‌బ్లాక్స్ తెలిపింది.

'ఒక దేశం, ఒకే ఎన్నిక' వద్దు

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కూడా కమిటీ ప్రతిపాదించింది. ప్రస్తుతం, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ప్రభుత్వాలే నిర్ణయించి, నిర్వహిస్తూ వుంటాయి. మూడు స్థాయిల్లో ఎన్నికలకు ఉమ్మడి ఓటర్ల జాబితాలు, అన్ని రాష్ట్రాల్లోని స్థానిక సంస్థలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల అధికారాలు కేంద్రీకృతమవుతాయని, అది పంచాయితీలు, స్థానిక సంస్థల ప్రాథమిక సూత్రమైన వికేంద్రీకరణ వ్యవస్థకే పూర్తి విరుద్ధమని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

అందుకే ఒక దేశం, ఒక ఎన్నిక అన్న భావనను తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని పొలిట్‌బ్యూరో మరోసారి స్పష్టం చేసింది. ఈ అప్రజాస్వామిక చర్యను సమైక్యంగా వ్యతిరేకించాలని అన్ని ప్రజాతంత్ర శక్తులకు పొలిట్‌బ్యూరో విజ్ఞప్తి చేసింది.

సిఎఎపై విచారణకు సుప్రీం అంగీకారం

- 19న పిటిషన్లపై విచారణకు నిర్ణయం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఇటీవల నోటిఫై చేసిన 'పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)' అమలుపై స్టే విధించాలంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఆ పిటిషన్‌లపై ఈ నెల 19న విచారణ జరపనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. సిఎఎ రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు ఆ చట్టం అమలును నిలిపివేయాలని కోరుతూ.. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి.

పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ తదితర పొరుగు దేశాల నుంచి భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వాన్ని కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) కేంద్ర హోంశాఖ ఇటీవల నోటిఫై చేసింది. సిఎఎపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ డివైఎఫ్ఐ, ఐయుఎంఎల్ అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ చట్టం అమలును నిలిపివేయాలని పిటిషన్‌లలో పేర్కొన్నాయి. అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట పిటిషన్ తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. దీనికి స్పందించిన ధర్మాసనం 'మంగళవారం దీనిపై వాదనలు వింటాం. మొత్తం 190కి పైగా కేసులు ఉన్నాయి. అన్నింటినీ విచారిస్తాం' అని తెలిపింది.

ఎన్నికల కమిషనర్ల నియామకంపై స్టేకు సుప్రీం నిరాకరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కొత్తగా ఎంపికైన ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకంపై స్టే విధించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో సిజెఐను తొలగిస్తూ చేసిన కొత్త చట్టాన్ని రద్దు చేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టీన్ జార్జి మషి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. కొత్త చట్టంలోని నిబంధనలపై స్టే ఇవ్వడానికి సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కొత్తగా నియమితులైన ఇద్దరు కమిషనర్ల నియామకంపై స్టే కోరుతూ కొత్తగా పిటిషన్ దాఖలు చేయాలని, మౌఖికంగా కోరితే పరిశీలించలేమని ధర్మాసనం తేల్చి చెప్పింది. కొత్త చట్టం అమలు కాకుండా నిలిపివేయడానికి తాత్కాలిక స్టే ఇవ్వలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ప్రధాని నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ మాజీ ఐఎఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్‌సింగ్ సంధూను గురువారం నూతన ఎన్నికల కమిషనర్లుగా నియమించింది.

నేవీ మాజీ చీఫ్ అడ్మిరల్ రామ్‌దాస్ కన్నుమూత

న్యూఢిల్లీ : భారత నేవీ మాజీ చీఫ్, మానవ హక్కుల కార్యకర్త ఆడ్మిరల్ లక్ష్మీనారాయణ రామ్‌దాస్ శుక్రవారం కన్నుమూశారు. ఆయన వయస్సు 90 ఏళ్లు. సుమారు 50 ఏళ్ల పాటు భారత నేవీకి ఆయన సేవలు అందించారు. 1971 బంగ్లాదేశ్ లిబరేషన్ వార్‌లో కీలక పాత్ర పోషించారు. ఆ యుద్ధ సమయంలో ఐఎన్ఎస్ బీయాస్‌కు కమాండర్‌గా ఉన్నారు. తూర్పు పాకిస్థాన్ (ప్రస్తుత పాకిస్థాన్) నుంచి వచ్చే యుద్ధ నౌకలను బీయాస్ సమర్థవంతంగా అడ్డుకుంది. బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సాధించడంలో భారత్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. 1949లో టీనేజర్‌గా ఉన్న సమయంలో భారత సైన్యంలో రామ్‌దాస్ చేరారు. 15 ఏళ్ల వయస్సులో క్యాడెట్‌గా చేరారు. 1990 నవంబర్ 30న నేవీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1993లో పదవీ విరమణ చేశారు. మానవ హక్కుల కార్యకర్తగానూ పనిచేశారు. ముఖ్యంగా అణు ఆయుధాల ముప్పును తగ్గించడానికి కృషి చేశారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పర్యటించి అణు నిరాయుధీకరణ వైపు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జపాన్‌లో భూకంపం

- ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్ మూసివేత

టోక్యో : తూర్పు జపాన్‌లో శుక్రవారం తెల్లవారుజామున 5.8 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. ఫుకుషిమా ప్రిఫెక్చర్ తీరంలో భూకంప కేంద్రం ఉందని, భూకంపం కారణంగా అక్కడ బలమైన ప్రకంపనలు నమోదయ్యాయని తెలిపింది. సునామీ హెచ్చరిక జారీ చేయలేదని వాతావరణ సంస్థ వెల్లడించింది.

భూకంపం కారణంగా ముందు జాగ్రత్త చర్యగా అదే ప్రాంతంలో ఉన్న ఫుకుషిమా న్యూక్లియర్ ప్లాంట్‌ను అధికారులు తాత్కాలికంగా మూసివేశారు. ఈ ప్లాంట్ నుంచి సముద్రంలోకి మురుగు నీటి విడుదలను కూడా నిలిపివేశారు. ఈ ప్లాంట్ నుంచి పసిఫిక్ మహాసముద్రంలోకి 540 ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన మురుగునీటిని గత ఆగస్టు నుంచి విడుదల చేయడం ప్రారంభించారు. ఈ విడుదలకు ఐరాస అణు విద్యుత్ సంస్థ కూడా ఆమోదం తెలిపింది. పర్యావరణాన్ని జపాన్ కలుషితం చేస్తోందని చైనా, రష్యా తదితర దేశాలు విమర్శిస్తున్నాయి. జపాన్ నుంచి మత్స్య దిగుమతులను కూడా నిషేధించాయి.

ఎన్నికల ప్రక్రియను పరిశీలిస్తున్న అధికారులు

రష్యా అధ్యక్ష ఎన్నికల్లో పోలింగ్ మొదలైంది

- బరిలో పుతిన్‌తో సహా నలుగురు అభ్యర్థులు

మాస్కో : రష్యా అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగే ఈ పోలింగ్‌లో మొదటి రోజు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నట్లు రష్యన్ టెలివిజన్ తెలిపింది. అధ్యక్షునిగా ఎన్నికైన వారు ఆరేళ్లపాటు ఆ పదవిలో కొనసాగుతారు. ఇప్పటికే నాలుగు పర్యాయాలు(2000, 2004, 2012, 2018) అధ్యక్షునిగా కొనసాగిన పుతిన్ (71) ఇప్పుడు అయిదోసారి అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగారు. రాజ్యాంగ సవరణ ద్వారా 2036 వరకు ఆయన అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనే అవకాశముంది. ఈ ఎన్నికల్లో పుతిన్‌తో బాటు నలుగురు అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలోరష్యన్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన నిఖోలాయ్ ఖరిత్నోవ్, లిబరల్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన లియోనిద్ స్లాట్స్కీ, రష్యా న్యూ పీపుల్స్ పార్టీకి చెందిన వ్లదిస్లావ్ దావన్‌కోల్ ఉన్నారు. ఎన్నికల తుది ఫలితాలు ఈ నెల28 నాటికి కానీ వెల్లడి కాకపోవచ్చని ఎన్నికల సంఘం ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ ఎన్నికల్లో విజేతగా నిలవాలంటే పోలైన మొత్తం ఓట్లలో 50 శాతానికిపైగా ఓట్లు లభించాలి. ఒక వేళ ఎవరికీ 50శాతానికిపైగా ఓట్లు రాని పక్షంలో ఇద్దరు టాప్ అభ్యర్థుల మధ్య రెండో రౌండ్ ఎన్నికలు తప్పనిసరి. అధికారికంగా శుక్రవారం మూడు రోజుల పోలింగ్ ప్రారంభమైనప్పటికీ, ధ్రువ ప్రాంతంలోను, ఇతర దేశాల్లోని రష్యన్ పౌరుల కోసం ఫిబ్రవరి 25 నుంచే బ్యాలెట్ వేసే ప్రక్రియ మొదలైంది. విస్తీర్ణం రీత్యా అతిపెద్ద రష్యాలో ఒక్క రోజులో ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదు. కాబట్టి అంతర్జాతీయ టైమ్ జోన్ల ప్రకారం రష్యాను 11 ప్రాంతాలుగా విభజించి ఎన్నికలను నిర్వహిస్తారు. రష్యా కాలమానం ప్రకారం శుక్రవారం ఉదయం 8 గంటలకు రష్యా తూర్పు ప్రాంతాలైన చుకోట్కా, కమ్ చట్కాలో పోలింగ్ ప్రారంభమైంది.

మీ కోసం

ఎండు కొబ్బరి సులభంగా తురమాలంటే దానిపై కొద్దిగా నీళ్లు చల్లి కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.

జీవన సౌరభం

లక్ష్యం అవకాశం కాదు.. ఎదురు చూడాల్సింది కాదు.. ఎన్నుకోవాల్సింది.

మధురమైన జీవనం

అందమైన మా పాఠశాల
అనుభూతుల కొలువు
ఎంత విన్నా చాలని జ్ఞానం
తోటి మిత్రుల అనురాగం..

గురువు చెప్పిన మొదటి పాఠం
గుర్తుకొస్తున్న వేళ
పాఠశాల చివరి సంవత్సరం
జీవితంలో మరువని జ్ఞాపకం..

సంవత్సరం అంతా చేసిన చిలిపి చేష్టలు
తరగతి గదిలో గడిపిన క్షణాలు
మైదానంలో ఆడిన దోబూచుటలు
తెల్ల కాగితంపై చెరగని అక్షరాలు

నల్లబోర్డుపై మారే తేదీలు
మైదానంలో పువ్వుల పరిమళాలు
ఉపాధ్యాయులు నేర్పే జీవిత సత్యాలు
బాలానందపు మధుర స్మృతులు..

వీనుల వింపుగా ఉండే సంగీతం
పరుగు పందెంలో వచ్చే ఉత్సాహం
అల్లరి చేయడంలో వచ్చే ఉత్సాహం
మరలా రాని మధురమైన తీపి గుర్తు
నా పాఠశాల జీవనం..

– ఎం.లిఖిత, 10వ తరగతి, అరవింద మోడల్ స్కూల్.

లెక్క చేయండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న బొమ్మల్లో ఏవి ఎన్ని వున్నాయో జాగ్రత్తగా లెక్కపెట్టి కింద ఇచ్చిన అంకెల్లో సరైన దానికి వృత్తం చుట్టండి.

5	3	4	10	4	3	5
2	1	5	6	2	7	1

నేను గీసిన బొమ్మ

వివిఎన్ హృతిక్, 3వ తరగతి, కారుణ్యవిద్యాభవన్ స్కూల్, కరుణగిరి, ఖమ్మంజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ప్రపంచంలోని కొన్ని దేశాల్లో అంతర్గత సంక్షోభాల వల్లో, పాలకుల అణచివేత వల్లనో, జీవన అవసరాల కారణంగానో ఆయా దేశాల నుంచి ప్రజలు సురక్షిత దేశాలకు తరలివెళతారు. అలాంటివారిని శరణార్థులుగా ఆదరించి, బతకటానికి అవకాశాన్నిచ్చే కనీస ధర్మాన్ని చాలా దేశాలు పాటిస్తాయి. మన దేశంలోనూ అలా కొంతమంది ఆశ్రయం పొందుతున్నారు. అలాంటి వారిని ఆదుకోవటానికి ఇంతవరకూ మానవత్వమే ప్రతిపాదిక. కానీ, కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం మతం ఆధారంగా పౌరసత్వం ఇస్తున్నది. హడావిడిగా అమలు చేయాలని చూస్తున్న ప్రభుత్వ ఉబలాటం దాని ఎన్నికల ప్రచారానికి ఉపయోగపడుతుందోమో కానీ, శరణార్థుల ఉద్ధరణకు పనికొచ్చేదిగా లేదు.

మా కుటుంబాలు చీలిపోతున్నాయి..

ఠాకూర్ కుటుంబం

మన దేశానికి వలసొచ్చిన ఓ కుటుంబం దేశంలో జరుగుతున్న తాజా పరిణామాలకు రెండుగా చీలిపోయింది. భర్తకు, భార్యను కాకుండా చేసింది. తండ్రికి కొడుకును దూరం పెట్టింది. బిడ్డకు తల్లితో, అక్కకు, తమ్ముడితో కలిసి ఉండే హక్కు లేదంది. అసలు ఏం జరిగింది? చూద్దాం..

ఠాకూర్ (40). పాకిస్తాన్ నుండి భారత్‌కి వచ్చిన శరణార్థి. యాత్రికుల వీసా మీద 2014 నవంబరులో రాజస్థాన్ జోధ్‌పూర్‌కి వచ్చాడు. తనతో పాటు 8 ఏళ్ల కూతురును కూడా వెంట తీసుకువచ్చాడు. ఠాకూర్ వచ్చిన పది నెలలకు అంటే సరిగ్గా 2015 ఆగస్టులో అతని భార్య లక్ష్మి, పదేళ్ల కొడుకు రాజ్‌కుమార్ కూడా భారత్‌కి వచ్చారు. అప్పటి నుండి వారు వారి స్వదేశం పాకిస్తాన్‌కి వెళ్లలేదు. దీర్ఘకాల వీసాను తీసుకుని ఇక్కడే ఉండిపోయారు.

'నేను ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకోవాలని పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాను. కొద్దికాలానికే మాలాంటి వాళ్ల కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తున్నారని తెలిసి తెగ సంబరపడిపోయాను. తాజాగా చట్టం అమల్లోకి వచ్చింది. కానీ అది మా కుటుంబాన్ని రెండుగా చీల్చింది. చట్టం ప్రకారం ముందుగా వచ్చిన నాకు, నా కూతురుకు ఈ దేశ పౌరసత్వం వర్తిస్తుందంట. తర్వాత వచ్చిన నా భార్యకు, కొడుకుకు వర్తించదట. ఇదెక్కడి న్యాయం? నేను ఇప్పుడు ఏం చేయాలి?' అంటూ ఠాకూర్ తల పట్టుకుంటున్నాడు.



అంగన్వా బస్తీలో తలదాచుకుంటున్న మరో కుటుంబం

'కుటుంబంలో ఒక సగం మంది భారతీయులు, రెండో సగం మంది పాకిస్తానీయులు ఎలా అవుతారు?' అని ప్రశ్నిస్తున్న ఠాకూర్ కుటుంబం జోధపూర్‌లోని అంగన్వా బస్తీలో దీర్ఘకాలంగా పాకిస్తానీ హిందూ శరణార్థి శిబిరంలో తలదాచుకుంటోంది. రైతు కూలీలుగా జీవనం సాగిస్తున్న ఆ భార్యాభర్తలు స్వదేశంలో రక్షణ లేదని భావించి ఇంత దూరం వలస వచ్చారు. అక్రమ పద్ధతిలో భారత్‌కి చేరుకున్నారు. 'మాకు అక్కడ రక్షణ లేదు. మా పూర్వీకులు ఇక్కడే ఉన్నారు. ఇక్కడికి వస్తే ఎటువంటి భయం లేకుండా జీవించవచ్చని అనుకున్నాం. కానీ ఇప్పుడు అదంత సులువు కాదని అర్థమైంది. మాలాంటి కుటుంబాలు అక్కడ వందల కొలది ఉన్నాయి. భారత పౌరసత్వం కోసం తహతహలాడుతున్నాయి. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయంతో మాకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది' అని దిగాలు పడుతున్నాడు ఠాకూర్.

సోధా.. 1971 నుండి విదేశాల్లో తలదాచుకుంటున్న మైనార్టీ హిందువులకు భారతదేశ పౌరసత్వం ఇవ్వాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారు. 'నా జీవితం మొత్తం ఈ పోరాటం పైనే దృష్టి పెట్టాను. కానీ ఇప్పుడు తీసుకున్న నిర్ణయం వల్ల నా ప్రయత్నాలన్నీ వృథా అయిపోయాయి. అది తలచుకున్నప్పుడల్లా బాధతో నా హృదయం విలవిల్లాడిపోతుంది' అంటున్నారు సోధా.

అంగన్వాబస్తీలో ఠాకూర్ లాంటి కుటుంబాలు 1500 వరకు ఉన్నాయి. ప్రస్తుతం దేశంలో ప్రవేశపెట్టిన చట్టం వల్ల కేవలం పదంటే పది కుటుంబాలు మాత్రమే లబ్ధి పొందుతారని ఆమె చెప్పారు.

2018 నుండి అంగన్వా బస్తీలో రామచంద్ర సోలంకీ తలదాచుకుంటున్నాడు. తాజా పరిస్థితులపై మాట్లాడుతూ 'సుదీర్ఘకాలం తరువాత భారతదేశ పౌరసత్వం పొందుతున్న మా సోదరులు, సోదరీమణులకు చూస్తుంటే చాలా సంతోషంగా ఉంది. కానీ అంతకు మించి బాధ కూడా పడుతున్నా. నా తల్లిని, ముగ్గురు సోదరులను, ముగ్గురు సోదరీమణులను భారత్‌కి తీసుకురావాలని ఎంతో ఆశపడ్డాను. కానీ ఇప్పుడే నా పరిస్థితే అగమ్యగోచరంగా తయారైంది' అంటున్నాడు. సోలంకి కుటుంబం భారత్‌కి వచ్చి ఐదేళ్లు దాటింది. ఒక్కసారంటే ఒక్కసారి కూడా అతను పాకిస్తాన్‌లో ఉంటున్న తన కుటుంబాన్ని కలిసింది లేదు. 2019లో పుల్వామా అటాక్ జరిగినప్పటి నుండి సరిహద్దును మూసివేయడంతో అది సాధ్యపడలేదు. 'నా కుటుంబ సభ్యుల దగ్గర వీసా, పాస్‌పోర్ట్ ఉంది. కానీ నిబంధనల వల్ల వాళ్లు ఇక్కడికి రాలేకపోతున్నారు. ఇటీవలె నా తండ్రి చనిపోయాడు. కడసారి చూపు చూసేందుకు కూడా నాకు అనుమతి దొరకలేదు. నా గుండెల నిండా సముద్రమంత దు:ఖం ఉంది. ఎప్పటికైనా మంచి రోజులు వస్తాయన్న ఆశతో ఇంతకాలం రోజులు వెల్లదీశాం. కానీ, ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదని' ఆవేదన చెందుతున్న సోలంకి లాంటి హిందూ కుటుంబాలు మన దేశంలో కోకొల్లలు.

ఇంకా సోలంకి ఇలా అంటున్నాడు : 'మేము ప్రస్తుతం భారత్‌లోనే ఉన్నాం. కానీ శరణార్థులుగా ఆశ్రయం పొందుతున్న ఈ కాలనీలో ఎన్నో దుర్భర పరిస్థితులున్నాయి. నీళ్ల సరఫరా లేదు. కరెంటు ఉండదు. రోడ్లు ఉండవు. శరణార్థులమైన కారణంగా ఆస్పత్రికి వెళితే అధిక ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఎప్పటికైనా మా పరిస్థితి బాగు పడుతుందనుకున్నాం. కానీ ఇప్పుడా ఆశ లేదు' అని అంగన్వా కాలనీ పరిస్థితి గురించి చెబుతూ సోలంకి కన్నీంటిపర్యంతమయ్యాడు.

ఠాకూర్, సోలంకీ లాంటి వలస హిందూ కుటుంబాలు మన దేశంలో కోకొల్లలు. పాలకుల స్వప్రయోజనాల కోసం ప్రవేశపెట్టిన చట్టాలు, నిబంధనలు వీరి స్థితిని మరింత ప్రశ్నార్థకం చేస్తున్నాయే గానీ ఏమాత్రం వెసులుబాటు చూపించడం లేదు.

విదేశాల నుంచి వచ్చి తలదాచుకుంటున్న, నిత్యం అభద్రతతో జీవిస్తున్న వేలాది హిందూ కుటుంబాలను ఉద్ధరిస్తున్నామన్న పాలకుల మాటలు ఆడంబరానికి తప్ప ఆచరణలో మేలు చేసేవిగా లేవని తేలిపోతోంది. ముస్లిం కుటుంబాల పట్ల అయితే, పూర్తి స్థాయి వివక్ష సాగుతోంది. శ్రీలంక, మయన్మార్ వంటి పొరుగుదేశాల నుంచి శరణార్థుల గురించి ఈ చట్టం పట్టించుకోవటం లేదు. సమగ్రమైన అధ్యయనం, విశాలమైన దృక్పథం లేకుండా తీసుకొచ్చే చట్టాలు ఇలాగే ఉంటాయని పరిశీలకులు విమర్శిస్తున్నారు.

రామ్‌చరణ్ కొత్త సినిమా 'పెద్ది'

హీరో రామ్‌చరణ్‌తో దర్శకుడు బుచ్చిబాబు నిర్మించబోయే సినిమాకు మాస్ ఎంటర్‌టైనర్‌గా 'పెద్ది' (ఆర్‌సి16) పేరు దాదాపుగా ఖరారు చేసినట్లుగా సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు బిజీగా జరుగుతున్నట్లుగా సమాచారం. ఈ ప్రాజెక్టు పూర్తి వివరాలను ఈనెల 20న ప్రకటిస్తామని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. జాన్వీకపూర్ హీరోయిన్‌గా, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌సేతుపతి విలన్‌గా నటించే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది.

'డ్యూయెట్' మదన్

ఆనంద్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'డ్యూయెట్'. స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాలో ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను చిత్రబృందం విడుదలచేసింది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ చిత్రీకరణలో ఉంది.

అమితాబ్‌కి అస్వస్థత



అమితాబ్ బచ్చన్ అస్వస్థతకు లోనయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను కుటుంబ సభ్యులు శుక్రవారం ముంబైలోని ఓ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు అతడికి ఆంజియోప్లాస్టీ చేసినట్లు సమాచారం. ఇదిలా వుండగా తాజాగా బిగ్‌బీ ఎక్స్ (ట్విటర్)లో 'ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటాను' అంటూ ఓ ట్వీట్ చేశారు. దీనికి అభిమానులు స్పందిస్తూ మీరు త్వరగా కోలుకోవాలంటూ కామెంట్లు చేస్తున్నారు. అమితాబ్‌ను గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. 2020లో కోవిడ్‌తో పోరాడాడు. 2022లో మరోసారి కరోనాతో పోరాడి విజయం సాధించారు. ఈ ఏడాది ప్రారంభంలో చేతి మణికట్టుకు సర్జరీ జరిగింది.

'గోట్' సినిమాలో త్రిషకు ఛాన్స్

కోలీవుడ్‌లో విజయ్, త్రిష జంట మరోసారి కలిసి నటించబోతున్నారు. వీరిద్దరూ ఇప్పటికే ఆది, గిల్లీ, తిరుపాచ్చి, కురువి, లియో సినిమాల్లో నటించారు. వీటిలో గిల్లీ, తిరుపాచ్చి, లియో చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. ప్రస్తుతం విజయ్ ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ (గోట్) చిత్రంలో నటిస్తున్నారు. వెంకట్‌ప్రభు దర్శకత్వంలో ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఈ సినిమాను నిర్మిస్తోంది. యువన్ శంకర్‌రాజా సంగీతాన్ని అందిస్తున్నారు. హీరోయిన్‌గా మీనాక్షిచౌదరి నటిస్తున్నారు. స్నేహ, లైలా, ప్రశాంత్, ప్రభుదేవి, అజ్మల్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తండ్రీ కొడుకులుగా విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు.

'హనుమాన్' ఓటీటీ ఆలస్యం..

ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన 'హనుమాన్' చిత్రం ఓటీటీ విడుదల ఆలస్యమవుతున్నట్లు చిత్ర దర్శకుడు వెల్లడించారు. తేజ సజ్జా కథా నాయకుడిగా నటించిన ఈ సినిమా థియేటర్‌లో విడుదలై రెండు నెలలకు పైగా అయిన ఇప్పటివరకు ఓటీటీలోకి రాలేదు. ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్ ఎప్పుడో వచ్చింది కానీ అనుకోని కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా దర్శకుడు ప్రశాంత్ వర్మ ఎక్స్ వేదికగా దీనిపై స్పందించారు. 'హనుమాన్' ఓటీటీ స్ట్రీమింగ్ ఆలస్యం కావడం ఉద్దేశపూర్వకంగా చేస్తున్నది కాదు. మేము రాత్రింబవళ్లు కష్టపడి మీకు బెస్ట్ అవుట్‌పుట్ అందించాలని చూస్తున్నాము. మా ఉద్దేశం ఎల్లప్పుడూ మీకు ఉత్తమమైనది ఇవ్వాలని చూస్తాము. దయచేసి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. అలాగే మాకు సపోర్ట్ చేయండి. ధన్యవాదాలు' అంటూ ప్రశాంత్ వర్మ ఎక్స్‌లో ఓ పోస్టు చేశారు.

'కలియుగం పట్టణంలో' పాట విడుదల

విశ్వ కార్తికేయ, ఆయూషి పటేల్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'కలియుగం పట్టణంలో'. ఈనెల 22న ఈ సినిమా విడుదల కానుంది. నాని మూవీ వర్క్స్, రామాక్రియేషన్స్ బ్యానర్స్‌పై డాక్టర్ కందుల ఓబుల్‌రెడ్డి నిర్మించారు. రమాకాంత్‌రెడ్డి దర్శకత్వం. విడుదలకు తేదీ సమీపిస్తుండటంతో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. పాటలను వరుసగా విడుదల చేస్తోంది. చంద్రబోస్ రాసిన టైటిల్‌సాంగ్‌ను శుక్రవారం నాడు చిత్ర నిర్మాతలు విడుదల చేశారు. విజయ్ ప్రకాష్ ఆలపించారు. అజయ్ అరసాద సంగీత దర్శకులుగా వ్యవహరించారు.

భళా.. బెంగళూరు

- ఏకైక సెమీస్‌లో ముంబయిపై ఐదు పరుగుల తేడాతో బెంగళూరు గెలుపు
- 17న టైటిల్‌కై ఢిల్లీతో ఢీ

ఫైనల్‌కు చేరిన బెంగళూరు ఆటగాళ్ల సంబరాలు

న్యూఢిల్లీ: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యూపిఎల్) సీజన్–2 ఫైనల్లోకి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు దూసుకెళ్లింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో జరిగిన ఏకైక సెమీస్‌లో బెంగళూరు జట్టు ఐదు పరుగుల తేడాతో ఓడించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 135 పరుగులే చేయగలిగింది. ఆ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ముంబయి జట్టును నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 130పరుగులకే కట్టడి చేసి ఐదు పరుగుల తేడాతో గెలిచి తొలిసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలుత ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎల్లీస్ పెర్రీ (66; 8 ఫోర్లు, సిక్సర్) మరోసారి జట్టును ఆదుకుంది. షబ్నిమ్ ఇస్మాయిల్ వేసిన తొలి ఓవర్లో మొదటి బంతికే స్మృతి మంధాన (10) ఒక ఫోర్ కొట్టగా డెవిన్ (10) రెండు బౌండరీలు సాధించింది. రిచా ఘోష్ (19), సోఫీ మొలినెక్స్ (11) తక్కువ స్కోర్లకే పెవీలియన్‌కు చేరారు. దీంతో బెంగళూరు 15 ఓవర్లు ముగిసేసరికి 84 పరుగులే చేసి 5 వికెట్లు కోల్పోయింది. చివర్లో వారేహామ్(18) ఆదుకోవడంతో 135పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో హేలీ మాథ్యూస్ (2/18), సీవర్ బ్రంట్ (2/18) లు ఆదిలోనే బెంగళూరును దెబ్బతీశారు. సైకా ఇషాక్ కూడా రెండు వికెట్లు తీసింది.

ఛేదనలో ముంబయి టాపార్డర్ బ్యాటర్లు యాస్టికా భాటియా(19), మాథ్యూస్(15)కి తోడు స్కీవర్ బ్రంట్(23), హర్మన్‌ప్రీత్(33), అమెలియా కెర్ర్(27నాటౌట్) ధాటిగానే ఆడారు. చివర్లో వరుసగా వికెట్లు కోల్పోయింది. చివరి 2 ఓవర్లలో 16పరుగులు కావల్సిన దశలో ముంబయి కెప్టెన్ హర్మన్ ఔటవ్వడంతో జట్టు ఫలితంపై ప్రభావం చూపింది. బెంగళూరు బ్యాటర్లు శ్రేయాంక పాటిల్‌కు రెండు, ఎలిసే పెర్రీ, మోలినెక్స్, వారేహామ్, శోభనకు ఒక్కో వికెట్ దక్కాయి. దీంతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ముంబయి జట్టు ఈసారి మూడోస్థానానికి పరిమితమైంది. ఆదివారం జరిగే ఫైనల్లో బెంగళూరు–ఢిల్లీ జట్లు టైటిల్‌కై తలపడనున్నాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ ఎలీసే పెర్రికి లభించింది.

స్కోర్‌బోర్డు...

బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)షబ్నమ్ (బి)స్కీవర్ బ్రంట్ 10, సోఫీ డివైన్ (బి)మాథ్యూస్ 10, ఎలేసె పెర్రి (సి)స్కీవర్ బ్రంట్ (బి)షికా ఇషాక్ 66, దిశా కసత్ (సి)పూజ వస్త్రాకర్ (బి)షికా ఇషాక్ 0, రీచా ఘోష్ (సి)స్కీవర్ బ్రంట్ (బి)మాథ్యూస్ 14, మోలినెక్స్ (బి)స్కీవర్ బ్రంట్ 11, వారేహామ్ (నాటౌట్) 18, శ్రేయాంక పాటిల్ (నాటౌట్) 3, అదనం 3. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 136పరుగులు. **వికెట్ల పతనం:** 1/20, 2/20, 3/23, 4/49, 5/84, 6/126 **బౌలింగ్:** ఇస్మాయిల్ 4-1-30-0, మాథ్యూస్ 4-0-18-2, బ్రంట్ 4-0-18-2, శికా ఇషాక్ 3-0-27-2, పూజా వస్త్రాకర్ 3-0-21-0, అమెలియా కెర్ర్ 2-0-18-0

ముంబయి ఇండియన్స్ మహిళల ఇన్నింగ్స్: యాస్టికా భాటియా (బి)పెర్రి 19, మాథ్యూస్ (సి)వారేహామ్ (బి)శ్రేయాంక 15, స్కీవర్ బ్రంట్ (బి)వారేహామ్ 23, హర్మన్‌ప్రీత్ (సి)సోఫీ డివైన్ (బి)శ్రేయాంక 33, అమెలియా కెర్ర్ (నాటౌట్) 27, సజన (స్టంప్)రీచా (బి)మోలినెక్స్ 1, పూజ వస్త్రాకర్ (స్టంప్) రీచా (బి)శోభన 4, అమన్‌జ్యోత్ కౌర్ (నాటౌట్) 1, అదనం 7. (20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 130పరుగులు. **వికెట్ల పతనం:** 1/27, 2/50, 3/68, 4/120, 5/123, 6/126 **బౌలింగ్:** రేణుక 1-0-6-0, శ్రేయాంక 4-0-16-2, డివైన్ 1-0-9-0, పెర్రి 4-0-29-1, మోలినెక్స్ 4-0-16-1, వారేహామ్ 4-0-37-1, శోభన 2-0-13-1.

సమయాన్ని వృధా చేస్తే ఖేల్ ఖతమ్..

'స్టాప్ క్లాక్' రూల్ టి20 ప్రపంచకప్‌నుంచి అమలు: ఐసిసి

దుబాయ్: పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మ్యాచ్‌లను సమయానికి పూర్తిచేసేందుకు గాను అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) నడుం బిగించింది. ఈ ఏడాది జూన్ నుంచి మొదలుకాబోయే ఐసిసి టి20 ప్రపంచకప్‌లో 'స్టాప్ క్లాక్' నిబంధనను పక్కాగా అమలు చేయనున్నట్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. దుబాయ్‌లో శుక్రవారం జరిగిన ఐసిసి బోర్డు సమావేశంలో ఈ ఏడాది జరిగే టి20 ప్రపంచకప్‌తోపాటు, పరిమిత ఓవర్ల అంతర్జాతీయ మ్యాచుల్లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య సమయానికి సంబంధించి ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే టి20 ప్రపంచకప్ సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వు డేలను కేటాయిస్తున్నట్లు తెలిపింది. ఈ రూల్ గతేడాది డిసెంబర్ నుంచి ఐసిసి ప్రయోగాత్మకంగా అమలుచేస్తోంది. వెస్టిండీస్–ఇంగ్లండ్ మధ్య ముగిసిన టి20 సిరీస్‌లో దీనిని అమలుచేశారు. ఏప్రిల్ నాటికి ఈ నిబంధనను పరిశీలించాల్సి ఉండగా ఇటీవలే దీనిపై రివ్యూ నిర్వహించిన ఐసిసి.. దీనిలో వస్తున్న ఫలితాలపై మాత్రం సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ ఏడాది జూన్ 1 నుంచి టి20లతోపాటు వన్డేలలో కూడా ఈ నిబంధనను పూర్తిగా వర్తింపజేయనున్నట్లు ఆ ప్రకటనలో వెల్లడించింది. స్టాప్ క్లాక్ రూల్ ప్రకారం.. బౌలింగ్ చేసే జట్టు ఒక ఓవర్ ముగిసిన తర్వాత 60 సెకన్లలోపు తిరిగి మరో ఓవర్‌ను ప్రారంభించాలి. ఇందుకు గాను థర్డ్ అంపైర్.. స్టాప్ క్లాక్‌ను ఉపయోగించి సమయాన్ని లెక్కిస్తారు. ఓవర్ తర్వాత ఫీల్డింగ్ టీమ్ కెప్టెన్ తర్వాత ఓవర్‌ను ఎవరితో వేయించాలి..? అని తీరిగ్గా ఆలోచించడం.. ఆటగాళ్లతో పిచ్చాపాటి ముచ్చట్లు పెడితే కుదరదన్నమాట. ఓవర్ పూర్తికాకముందే సదరు సారథి తర్వాత ఓవర్ ఎవరితో వేయించాలి..? అనేదానిపై పూర్తి స్పష్టతకు రావాల్సి ఉంటుంది. ఒక ఓవర్ పూర్తయి మరో ఓవర్ ప్రారంభానికి 60 సెకన్ల కంటే ఎక్కువ సమయం గనక తీసుకుంటే రెండు సార్లు హెచ్చరికలతో వదిలేస్తారు. కానీ మూడోసారి కూడా ఇదే రిపీట్ అయితే బ్యాటింగ్ టీమ్‌కు ఐదు అదనపు పరుగులు ఇస్తారు. దీనివల్ల మ్యాచ్‌లు షెడ్యూల్ చేసిన టైమ్‌లో ముగుస్తాయనేది ఐసిసి వాదన. అయితే ఓవర్‌లో చివరి బంతికి డిఆర్ఎస్ తీసుకున్నా.. ఒక బ్యాటర్ ఔట్ అయినా, మరే ఇతర అత్యవసరాలు తప్ప మిగతా వాటికి మాత్రం మినహాయింపు ఉండదు.

క్వార్టర్స్‌లో ఓడిన శరత్ కమల్

సింగపూర్: సింగపూర్ స్మాష్ టేబుల్ టెన్నిస్(టిటి) టోర్నీ పురుషుల సింగిల్స్‌లో స్టార్ ఆటగాడు ఆచంట శరత్ కమల్ పోరాటం క్వార్టర్‌ఫైనల్లో ముగిసింది. క్వార్టర్స్‌కు చేరే క్రమంలో ఇద్దరు సీడెడ్ ఆటగాళ్లను చిత్తుచేసిన శరత్.. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో 6వ ర్యాంకర్ ఫిలెక్స్ లెబ్రన్ చేతిలో ఓడాడు. హోరాహోరీగా సాగిన క్వార్టర్‌ఫైనల్లో శరత్ కమల్ 9-11, 2-11, 7-11, 11-9, 8-11(1-4)తో ఓటమిపాలయ్యాడు. తొలి మూడు గేమ్‌లను వరుసగా ఓడిన 41ఏళ్ల శరత్ కమల్.. ఆ తర్వాత గేమ్‌ను చేజిక్కించుకొన్నాడు. కానీ 5వ గేమ్‌లో మళ్లీ ఓటమిపాలవ్వడంతో శరత్‌కు నిరాశ తప్పలేదు. ఈ మ్యాచ్ సుమారు 31నిమిషాలసేపు సాగింది. మెయిన్ డ్రా లోకి ప్రవేశించే క్రమంలో 51వ ర్యాంకర్ నికోలస్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68